జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | ఆదివారం, 15 జూన్ 2025 | సంపుటి: 18 | సంచిక: 99 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , జేష్ఠ మాసము , ఉత్తరాయణము , గ్రీష్మ రుతువు , సూర్యోదయం : 05:52 AM , సూర్యాస్తమయం : 06:47 PM. దిన ఆనందాది యోగము : గదా యోగము , ఫలితము: కార్య నాశనము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## జి-7 సదస్సులో పాల్గొననున్న ప్రధాని మోడీ

**నేటినుంచి మూడ్రోజుల పాటు విదేశీ పర్యటన**

న్యూఢిల్లీ,జూన్14(ప్రజాజ్యోతి): ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదివారం నాడు మూడు దేశాల పర్యటనకు వెళ్తున్నారు. ఈనెల 15-16 తేదీల్లో సైప్రస్ లో పర్యటిస్తారు. 16-17 తేదీల్లో కెనడాలోని

మిగతా1 2లో..

## ముగ్గురు మంత్రులకు ఛాంబర్ల కేటాయింపు

**త్వరలోనే అధికారిక విధుల్లోకి మంత్రులు**

హైదరాబాద్,జూన్14(ప్రజాజ్యోతి): తెలంగాణ మంత్రివర్గంలో కొత్తగా చేరిన మంత్రులకు సచివాలయంలో చాంబర్ల ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ మేరకు సాధారణ పరిపాలన శాఖ

మిగతా 2లో..

## శుభాంశు శుక్లా అంతరిక్ష యాత్రకు రెడీ

**19న స్పేస్ స్టేషన్‌కు ముహూర్తం ఖరారు**

న్యూఢిల్లీ,జూన్14(ప్రజాజ్యోతి): ఇండియన్ ఆస్ట్రోనాట్ గ్రూపు కెప్టెన్ శుభాన్షు శుక్లా అంతరిక్ష ప్రయాణానికి ముహూర్తం ఖరారైంది. జూన్ 19వ తేదీన ఆయన అంతరిక్ష ప్రయాణం చేయనున్నారు. ఫాల్కన్ 9 రాకెట్‌లో ఇంటర్‌నేషనల్ స్పేస్ స్టేషన్‌కు వెళ్లనున్నారు. అక్కడే 14 రోజుల పాటు ఉండనున్నారు. ఈ రాకెట్ గత నెలలోనే అంతరిక్షంలోకి వెళ్లాల్సి ఉండింది. అయితే, పలు కారణాల వల్ల ఐదుసార్లు ప్రయాణం వాయిదా పడింది. అన్ని అవరోధాలను దాటుకుని మరికొన్ని రోజుల్లో ఫాల్కన్ 9 అంతరిక్షంలోకి దూసుకెళ్లనుంది. ఫాల్కన్ 9 అంతరిక్ష ప్రయాణంపై ఇస్రో ఓ ప్రకటన విడుదల చేసింది. ఆ ప్రకటనలో.. 'ఫాల్కన్ 9లో లిక్విడ్ ఆక్సిజన్ లీకేజ్ సమస్య ఉందని గుర్తించాము. దాన్ని సరిచేశాము. జూన్ 19వ తేదీన ఫాల్కన్ అంతరిక్షంలోకి వెళ్లనుంది' అని పేర్కొంది. త్వరలో ఫాల్కన్ 9 రాకెట్‌లో అంతరిక్షంలోకి వెళుతున్న శుభాన్షు శుక్లాకు నాసా మాజీ ఆస్ట్రోనాట్ 64 ఏళ్ల డాక్టర్ విట్సన్ సాకారం అందిస్తున్నారు. డాక్టర్ విట్సన్‌కు 650 రోజులు అంతరిక్షంలో ఉన్న అనుభవం ఉంది. ఆమె శుభాన్షుకు సలహాలు, సూచనలు చేస్తున్నారు. ఒక వేళ శుభాన్షు విజయవంతంగా అంతరిక్షంలోకి వెళితే.. ఆయన పేరిట రికార్డు నెలకొననుంది. భారతదేశం నుంచి అంతరిక్ష ప్రయాణం చేసిన రెండో వ్యక్తిగా చరిత్రలో నిలిచిపోతారు. 1984లో మొదటి సారి భారత్‌కు చెందిన రాకేష్ శర్మ అంతరిక్షంలోకి వెళ్లి వచ్చారు.





తెలంగాణ గద్దర్ అవార్డుల ప్రదానోత్సవం హైటెక్స్‌లో ఘనంగా మొదలైంది. దాదాపు దశాబ్దం తరవాత మళ్లీ సినిమా పండగ జరగడంతో సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తం అయ్యాయి. సీఎం రేవంత్‌రెడ్డితోపాటు- పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు హాజరయ్యారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎఫ్‌డీసీ ఛైర్మన్, నిర్మాత దిల్‌రాజు, ఎఫ్‌డీసీ ఎండీ హరీశ్ జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకను ప్రారంభించారు. సినీ ప్రముఖులు బాలకృష్ణ, అల్లు అర్జున్, విజయ్ దేవరకొండ, నాగ్ అశ్విన్, సుకుమార్, మణితర్నం, సుహాసిని తదితరులు సందడి చేశారు.



పలువురు విజేతలకు భట్టి విక్రమార్క, కోమటిరెడ్డి అవార్డులు అందజేశారు. ఉత్తమ హీరో అవార్డును పుష్పకు గాను హీరో అల్లు అర్జున్‌కు సిఎం రేవంత్ రెడ్డి అందించారు. మెమెంటోతో పాటు నగదు పరుస్కారం అందచేశారు. అలాగే బాలకృష్ణకు ఎన్టీఆర్ మెమోరియల్ అవార్డును అందచేశారు.

# హైటెక్స్‌లో సినీ సందడి

## అట్టహాసంగా గద్దర్ అవార్డుల వేడుక

**తరలివచ్చిన తెలుగు తారా లోకం**

- అల్లు అర్జున్, బాలకృష్ణలకు రేవంత్ అవార్డుల అందచేత
- గద్దర్ సినీ అవార్డుల వేడుకలో ఆసక్తికర ఘటన
- సిఎం రేవంత్‌ను ఆలింగనం చేసుకున్న అల్లు అర్జున్
- తగ్గేదేలే అంటూ పుష్ప డైలాగ్..

హైదరాబాద్,జూన్14(ప్రజాజ్యోతి): అవార్డును అందించినందుకు అల్లు అర్జున, బాలకృష్ణలు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ పరంపర కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి సినీ ,రాజకీయ ప్రముఖులు భారీగా తరలి వచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి చీఫ్ గెస్ట్ గా హాజరయ్యారు. నేషనల్ అవార్డ్ విన్నార్ , 2024 పుష్ప 2కి బెస్ట్ యాక్టర్ గద్దర్ అవార్డ్ విన్నర్ అల్లు అర్జున్ కూడా అటెండ్ అయ్యారు. ఫంక్షన్ లోకి వస్తుండగా మీడియాతో అల్లు అర్జున్ పుష్ప స్టైల్ లో తగ్గేదేలే అంటూ సింబాలిక్ గా చూపించాడు. హీరోలు అల్లు అర్జున్, బాలకృష్ణ, విజయ్ దేవరకొండ, నిర్మాతలు దిల్ రాజ్, అల్లు అరవింద్, సీనియర్ హీరోయిన్స్ సుహాసినీ, జయసుధ, జయప్రద, సింగర్ సునీత,

మిగతా 2 లో..

## బనకచర్లపై మేము అప్రమత్తంగానే ఉన్నాం

**బీఆర్ఎస్ పాలకులు**

- హరీష్ వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రి ఉత్తమ్

- జగన్‌తో మిలాఖత్ అయి కృష్ణా జలాల దోపిడీ
- కృష్ణాజలాల వాటాను కేవలం 299 టీఎంసీలకే పరిమితం
- పదేళ్లలో దోచిపెట్టిన ఘనులు

హైదరాబాద్,జూన్14(ప్రజాజ్యోతి): నదీ జలాల హక్కులపై తెలంగాణకు నష్టం చేసింది బీఆర్ఎస్ పార్టీనే అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. కృష్ణానది వాటాను కేవలం 299 టిఎంసిలకే పరిమితం చేశారని.. బిఆర్ఎస్ హయాంలోనే ముచ్చుమర్రి, మాల్యాల నుంచి నీటిని

మిగతా 2 లో..



# విమాన ప్రమాద ఘటనపై ఐదుగురితో కమిటీ

వివిధ రంగాల నిపుణులతో ఉన్నతస్థాయి దర్యాప్తు

బ్లాక్‌బాక్స్ విశ్లేషించాక అసలు విషయాలు గుర్తింపు

భవిష్యత్‌లో ప్రమాదాలు జరక్కుండా లోతుగా అధ్యయనం

కేంద్ర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు



న్యూఢిల్లీ,జూన్14(ప్రజాజ్యోతి): అహ్మదాబాద్‌లో జరిగిన ఘోర విమాన దుర్ఘటనను పౌర విమానయాన శాఖ అత్యంత తీవ్రంగా పరిగణిస్తోందని కేంద్ర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. విమానయాన భద్రతపై శనివారం ఆయన ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. ప్రమాదం జరిగిన వెంటనే ఘటనాస్థలిలో సహాయచర్యలు చేపట్టినట్లు తెలిపారు. గుజరాత్ ప్రభుత్వం, పౌరవిమానయాన శాఖ సంయుక్తంగా స్పందించినట్లు పేర్కొన్నారు. ఘటన జరిగిన వెంటనే మంటలార్పి.. మృతదేహాలను అక్కడి నుంచి తరలించాం. దుర్ఘటనపై విచారణకు తక్షణమే ఐదుగురు సభ్యుల కమిటీని ఏర్పాటు చేశాం. అవసరమైతే మరికొంత మంది సభ్యులనూ బృందంలో చేరుస్తాం. శుక్రవారం సాయంత్రం ఘటనాస్థలిలో బ్లాక్స్‌బాక్స్ దొరికింది. దానిని విశ్లేషించిన తర్వాత ఏం జరిగిందనేది పూర్తిగా తెలుస్తుందని అన్నారు. అందులో ఏముందో తెలుసుకునేందుకు మేమూ ఆతృతగా ఎదురుచూస్తున్నాం. దుర్ఘటనలో మరణించిన వారి కుటుంబాల బాధను అర్థం చేసుకోగలను. నా తండ్రి కూడా ప్రమాదంలోనే మరణించారు. ఆ బాధ నాక్కూడా తెలుసు. హోంశాఖ సెక్రెటరీ

మిగతా 2 లో..

## విమాన ప్రమాదాలు జరక్కుండే అప్రమత్తం

- అంతర్గత ఆడిటింగ్‌లు.. ప్రత్యేక తనిఖీలు
- ఎయిరిండియా బోర్డు నిర్ణయం
- ప్రమాద బాధితులకు 25లక్షల తక్షణ సాయం

న్యూఢిల్లీ,జూన్14(ప్రజాజ్యోతి): గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిరిండియా విమాన ప్రమాదం ఎన్నో కుటుంబాల్లో తీరని విషాదాన్ని నింపింది. ఈ ఘటనపై యావత్ ప్రపంచం దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తోంది. ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా ఉండేందుకు ఎయిరిండియా బోర్డు అప్రమత్తమైనట్లు తెలుస్తోంది. తమ అన్ని విమానాల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు- సంబంధిత వర్గాలు వెల్లడించాయి.
విమాన ప్రమాదంలో 274 మంది ప్రాణాలు కోల్పోయిన నేపథ్యంలో అంతర్గత

మిగతా 2 లో..

## 42శాతం బీసీ రిజర్వేషన్లతోనే స్థానిక ఎన్నికలు

**సామాజిక తెలంగాణకోసం విద్యార్థులు పోరాడాలి**

**తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత**

హైదరాబాద్,జూన్14(ప్రజాజ్యోతి): బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పించకుండా స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్తే ఊరుకోబోమని రేవంత్ సర్కారును ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత హెచ్చరించారు.

మిగతా 12 లో..

## కాళేశ్వరం ఓ పనికిరాని ప్రాజెక్ట్

**దానికోసం డబ్బులు వృథా చేయరాదు**

**అన్నీ తానే అన్న కేసీఆర్ ఇప్పుడు కేబినేట్ అంటున్నారు**

**విమర్శలు గుప్పించిన సిపిఐ ఎమ్మెల్యే కూనంనేని**

హన్మకొండ,జూన్14(ప్రజాజ్యోతి): ప్రజాధనాన్ని ఇకపై కాళేశ్వరం కోసం ఖర్చు చేయొద్దని సిపిఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తెలిపారు.

మిగతా 12 లో..

# ఇంత నిర్లక్ష్యమా!!

**బనకచర్ల దోపిడీని అడ్డుకోవడంలో విఫలం**

ముఖ్యమంత్రి, నీటిపారుదల మంత్రుల నిర్లక్ష్యం

కేంద్రం చేయూతనిస్తుంటే ఎంపిలు ఏం చేస్తున్నారు?

నిలదీసిన మాజీమంత్రి హరీష్ రావు



హైదరాబాద్,జూన్14(ప్రజాజ్యోతి): గోదావరి జలదోపిడీ జరుగుతుంటే ప్రభుత్వం నిమ్మకునీరెత్తినట్లుగా ఉందని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరోపించారు. దీనిని తక్షణమే అడ్డుకోవాలని డిమాండ్ చేశారు. కృష్ణా జలాలను అక్రమంగా తరలించడానికి పోతిరెడ్డిపాడు ఎలా మారిందో.. గోదావరి జలాలను తరలించుకుపోవడానికి బనకచర్ల అలా ఉపయోగపడుతుందని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. గోదావరి-బనకచర్ల లింక్ ప్రాజెక్ట్‌పై హరీశ్‌రావు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. బనకచర్ల ప్రాజెక్టు విషయంలో ఏపీ ప్రభుత్వం ముందుకెళ్తుంటే తెలంగాణ సీఎం, నీటిపారుదలశాఖ మంత్రి ఏం

మిగతా 2 లో..

# సంపాదకీయం

## విమానయాన రంగం పురోగమించాలి !

అహ్మదాబాద్ విమాన దుర్ఘటన నుంచి మనం ఎన్నో పాఠాలు నేర్చుకోవాల్సి ఉంది. ప్రధానంగా సాంకేతికంగా మరింత నైపుణ్య సాధించాలి. విమానయాన రంగంలో నైపుణ్యాలకు పెద్దపీట వేయాలి. విమనాలు బయలుదేరే ముందు కనీసం దాని సామర్థ్యం, లోపాలను పరిశీలించి ఓకే చేసిన తరవాతనే ప్రయాణానికి అనుమతి ఇవ్వాలి. ఇప్పటి వరకు అలాగే జరుగుతున్నా తాజా ఘటనతో లోపాలను వెలికి తీయాలి. అలాగే ఎయిరిండియా విమానం కూలడానికి రెండు ఇంజిన్లు ఫెయిల్ అయ్యాయని అంటున్నారు. అది ఢిల్లీ నుంచి బయలుదేరి వచ్చిందని అంటున్నారు. అలాంటప్పుడు ఈ ప్రమాదం ఎలా జరిగిందన్న దానిపై లోతుగా విశ్లేషణ చేయాలి. ఇకపోతే విమానయానరంగ నిపుణులను తయారు చేసుకునే అవసరం ఇప్పుడు వచ్చింది. ఈ రంగంలో ఇంజనీర్లయిన నిపుణుల కొరత ఉన్నట్లు తెలుస్తోంది. 146 కోట్లు ఉన్న దేశ జనాభాకు తగ్గట్లుగా ఇప్పటికీ విమానాలు లేవు. ఉన్నకొద్ది విమానాలు సామాన్యుల అవసరానికి అనుగుణంగా లేవు. ఇంకా విమానాశ్రయాలు నిర్మించాల్సి ఉంది. స్పీడ్ యుగంలో ప్రజలకు విమానయాన ప్రయాణం అందుబాటులోకి రావాలి. నాణ్యమైన సేవలు అందించేలా ఈ రంగాన్ని తీర్చిదిద్దాలి. ఇవన్నీ తర్కిస్తూ...తాజా ప్రమాద ఘటనపై విశ్లేషణ చేయాలి. ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై నిపుణులతో చర్చించాలి. ఈ ఘటన ఎందుకిలా జరిగిందో లోతుగా అధ్యయనం చేయాలి. నిజానికి అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటన ఒళ్ళు జలదరింపచేస్తోంది. ఆ పెనువిషాదం గుండెలను పిండేస్తున్నది. వందల కుటుంబాల్లో తీవ్ర విషాదం నింపింది. ఎందరో కలలను చిదిమేసింది. ఎయిరిండియా తప్పిదానికి వందలాది ప్రాణాలు గాల్లో కలిసి పోయాయి. అలవోకగా సముద్రాలను అధిగమించి, సునాయాసంగా వేలాదికిలోమీటర్లు దూసుకుపోవాల్సిన ఈ విమానం నేలకూలడంతో బతుకలు ఛిద్రం అయ్యాయి. నిత్యం వదదలాది విమానాలు క్షేమంగా గమ్యం చేరుస్తున్నాయి. వేలాది మంది తమ గమ్యాన్ని చేరుకుంటున్నారు. ఇలా ఎన్నో కలలతో తమ గమ్యానికి చేరుకుంటామన్న వారి జీవితాలు బుగ్గిగా మారాయి. ఎన్నో ఆశలు, ఆశయాలతో బయలుదేరిన వారంతా అర్థంతరంగా జీవితం చాలించారు. ఇందులో మరో విషాదమేమంటే ఏమీ తెలియని వైద్యవిద్యార్థులు భోజనానికి కూర్చున్న సమయంలో అనుకోని ప్రమాదం పిడుగులా దూసుకువచ్చిపడింది. దీంతో దాదాపు 33మంది మృతి చెందారని అంటున్నారు. నిజంగా వీరికోసం ఎందరో తల్లదండ్రులు కలలుకన్నారు. ఈ ప్రమాంతో ఇప్పటి వరకు 274మంది మృత్యువాత పడ్డారు. మరికొందరు ఇంకా ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. వీరంతా అతివిషాదంగా తమ జీవితాన్ని ముగించాల్సివచ్చింది. మహాశక్తిమంతమైన ఇంజన్లు కలిగిన , అత్యాధునిక సాంకేతిక వ్యవస్థలు ఉన్న టాటాలు నడుపుతున్న విమానం లండన్‌లో నిక్షేపంగా దిగడానికి బదులు వందల అడుగులు లేవకుండానే కూలిన ఘటన మనకు గుణపాఠం కావాలి. మొత్తం విమానయాన రంగాన్ని ఆత్మపరిశీలనచేసుకోవాలి. విమనాల ఉత్పత్తి మొదలు సాంకేతకిత వరకు అన్నీ సమగ్ర అధ్యయనం చేయాలి. మాటలకు అందని మహావిషాదం ఇది. పట్టుమని తొమ్మిదివందల అడుగులు కూడా లేవలేక విమానం కుప్పకూలింది. విమాన ప్రమాదాల్లో సగానికి పైగా టేకాఫ్, లాండింగ్ సందర్భాల్లోనే జరుగుతాయి. తొలుత పక్షి ఢీకొన్నదేమోనన్న అనుమానాలూ ఉన్నాయి. టేకాఫ్ సక్రమంగా జరగలేదని, అందుకు తగినంత శక్తి సమకూరలేదని అర్థమవుతూనే ఉంది. ట్యాంక్ నిండా ఇంధనం ఉన్నా, సరఫరా వ్యవస్థల్లో లోపం ఉంటే, ఇంధనం సరిగా చేరక ఇంజన్ విఫలమవుతుంది. ఇంజన్ మీద అత్యంత భారం పడే టేకాఫ్ సందర్భం పైలట్ల నైపుణ్యానికీ, అనుభవానికీ కూడా ఓ విషమపరీక్ష. నిండుగా ఉన్న ఇంధనం నిక్షేపంగా గమ్యానికి చేర్చాల్సింది పోయి విమానం మొత్తం క్షణాల్లో భగ్గున మండేలా తోడ్పడింది. ఆ విమానం వైద్యవిద్యార్థుల హాస్టల్ మీద పడి, అనేక మంది ప్రాణాలు తీసింది. సమగ్ర పరీక్షలు చేయనిదే, ప్రయాణానికి నూరుశాతం అర్హమైనదని నిర్ధారణ కానిదే ఏ విమానమూ గాలిలోకి ఎగరదు. అత్యంత అనుభవజ్ఞులైన పైలట్, కోపైలట్‌కు ఏ మాత్రం అనుమానం కలిగినా ఈ ప్రయాణానికి అంగీకరించేవారే కాదు. ఇంతటి ఘోర ప్రమాదం జరిగిన తరువాత, మొత్తంగా బోయింగ్‌మీద, ప్రత్యేకించి ఈ తరహా విమానాలమీద అనుమానాలు ప్రచారంలోకి రావడం సహజం. ప్రపంచవ్యాప్తంగా చాలా దేశాల్లో ఈ విమానాలు నిక్షేపంగా తిరుగుతున్నాయి. ఎయిర్ ఇండియాను కొనుగోలు చేసిన సందర్భంలో టాటా సంస్థకు సంక్రమించిన విమానాల్లో కొన్నింటికి కాలం చెల్లడంతో వాటి ఆధునికీకరణ కూడా సాగుతోందని అంటారు. గత నెలలోనే నాలుగు వందల మిలియన్ డాలర్ల వ్యయంతో అది మలిదశ కార్యక్రమానికి నడుంబిగించింది. ఈ ప్రమాదం నేపథ్యంలో ఎయిర్ ఇండియా తన విమానాల సంపూర్ణ ప్రక్షాళనకు సిద్ధపడక తప్పదు. విమానాల ఆధునికీకరణకు సంబంధించి దేశీయ విమానయాన సంస్థలు ఎదుర్కొం టున్న సమస్యలను ప్రభుత్వం పట్టించుకొని వాటి తరఫున విదేశాలతో వ్యవహరించడం అవసరం. సాంకేతిక వైఫల్యాల నుంచి మానవ నిర్లక్ష్యం వరకూ ఈ ప్రమాదానికి దోహదం చేసిన అంశాలన్నింటినీ నిక్కచ్చిగా గుర్తించి, కఠినమైన చర్యలను చేపట్టడంతో పాటు, సరైన పరిష్కారాలను సాధించడం అవసరం. దేశీయంగా విమాన సాంకేతికతను బలోపేతం చేసుకోవాల్సిన అసవరం కూడా ఏర్పడింది. మనదశంలో ఐఐటిలు మొదలు అనేక ఇంజనీరింగ్ కాలజీల్లో చదువుతున్న లక్షల మంది యువ విద్యార్థుల్లో విమానరంగ విద్యపై శిక్షణ ఇవ్వాల్సి ఉంది. అలాంటి కోర్సులకు ప్రాధాన్యం ఇవ్వాలి. ఈ రకంగా విద్యకు, ఉపాధికి లంకె వేసి దేశీయంగా విమానయాన రంగాన్ని బలోపేతం చేయాలి. మరిన్ని విమానాశ్రయాలను నిర్మించాలి. ప్రమాదాలపై తక్షణం అధ్యయనం చేయాలి. వాటిని ఆచరించి ముమ్ముందు అలాంటివి జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. అప్పుడే మనం సమర్థంగా ముందుకు సాగగలం.

# ఇంత నిర్లక్ష్యమా!!

మొదటిపేజీ తరువాయి..

చేస్తున్నారని ప్రశ్నించారు. బనకచర్ల ప్రాజెక్టు ఏపీ ప్రభుత్వం నిర్మిస్తుంటే.. మన ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు ఉంది. ఇప్పటికైనా కళ్లు తెరవండి. ఇంకా ఎక్కువ నష్టం జరగక




ముందే గోదావరి-బనకచర్లను అడ్డుకోండి. కాంగ్రెస్ ప్రభుత్వం చేసే ఏ పోరాటానికైనా మేం మద్దతిస్తాం. మీరు ముందుకు రాకపోతే భారాస పెద్ద ఎత్తున పోరాటం చేస్తుందని హరీశ్‌రావు తెలిపారు. ఏపీ ప్రభుత్వం ఈ నెలాఖరుకు టెండర్లు పిలిచేందుకు సన్నద్ధమవుతుంటే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నిద్రపోతోంది. ఇరిగేషన్ శాఖామంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఉత్తుత్తి మాటలు మాట్లాడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం పెట్టడానికి రావట్లేదు. కేటీఆర్, ప్రతిపక్ష నేతలపై ఎలా కేసులు పెట్టాలనే దానిపైనే ప్రభుత్వానికి ధ్యాస తప్ప మరోటి లేదన్నారు. రాష్ట్ర ప్రయోజనాలు కాపాడాలనే ఆలోచన ఈ ప్రభుత్వానికి లేదు. గత రెండు కేంద్ర బడ్జెట్లు చూస్తే ఆంధ్రప్రదేశ్‌కు నిధుల వరద.. తెలంగాణకు గుండు సున్నా. నిధులు ఆంధ్రాకే, నదులు ఆంధ్రాకే.. తెలంగాణకు సున్నా.. ఇదీ దిల్లీ పాలకుల వైఖరి అని విమర్శలు చేశారు. నిధుల్లో, నదుల్లో తెలంగాణకు అన్యాయం జరిగినా ఈ రాష్ట్రంలో ఉన్న 8మంది కాంగ్రెస్ ఎంపీలు, 8 మంది భాజపా ఎంపీలు నోరు విప్పడం లేదు. రాష్ట్రానికి చెందిన ఇద్దరు కేంద్ర మంత్రుల నుంచి ఎలాంటి స్పందన లేదు. గోదావరి- బనకచర్లకు కేంద్రంలోని భాజపా ప్రభుత్వం నిధులు ఇచ్చి సహకరిస్తోంది. తెలంగాణ భవిష్యత్తును ప్రశ్నార్థకం చేసే హక్కు మీకు ఎవరు ఇచ్చారు. 2 టీ-ఎంసీల బాబ్లీ నీటి కోసం చంద్రబాబు 2008లో పెద్ద పోరాటం చేశారు. 200 టీఎంసీలతో అక్రమ ప్రాజెక్టు కడుతుంటే తెలంగాణ ప్రభుత్వం ఎంత పోరాటం చేయాలి. రాజకీయాల కంటే రాష్ట్ర భవిష్యత్తే భారాసకు ముఖ్యం అన్నారు.

# హైటెక్స్‌లో సినీ సందడి

మొదటిపేజీ తరువాయి..

మంగ్లీ.,దర్శకులు రాజమౌళి, సుకుమార్, మురళీ మోహన్, కీరవాణి, సింగర్ రేవంత్ తదితరులు హాజరయ్యారు. ఈ వేడుక ప్రారంభమైన కొద్ది సేపటికి సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యారు. సీఎం రేవంత్ రెడ్డి, హీరో అల్లు అర్జున్ హాగ్ చేసుకోవడం ఈ కార్యక్రమంలో స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచింది. తమన్ మ్యూజిక్ షో, స్పెషల్ డాన్స్‌లు ఆకట్టుకున్నాయి. దేశ వ్యాప్తంగా తగ్గేదేలే డైలాగ్ ఎంత ఫేమస్ ప్రత్యేక



చెప్పాల్సిన పనిలేదు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలిసారి తెలుగు చలనచిత్ర పరిశ్రమకు తెలంగాణ ప్రభుత్వం అవార్డులు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నంది అవార్డులు ఇవ్వగా 2014 నుంచి ఆ పక్రియ ఆగిపోయింది. మళ్లీ 10 ఏండ్ల తర్వాత ఇప్పుడు గద్దర్ అవార్డ్స్ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పురస్కారాలను అందిస్తోంది.2014 నుంచి 2024 వరకు అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన సినిమాలకు, నటు-లు, దర్శకులు, టెక్నిషియన్లకు ప్రభుత్వం అవార్డులను ప్రకటించిన సంగతి తెలిసిందే.. సీఎం రేవంత్ రెడ్డి ఉత్తమ నటీనటులకు అవార్డులు ప్రదానం చేసారు. వేడుకలో ఆసక్తికర ఘటన చోటు చేసుకుంది. ఈ వేడుకలో సీఎం రేవంత్ రెడ్డి, స్టార్ హీరో అల్లు అర్జున్ ఒకరినొకరు హగ్ చేసుకున్నారు. ఈ సీన్ గద్దర్ అవార్డుల ప్రదానోత్సవ వేడుకలో స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచింది. తరవాత బాలకృష్ణ కూడా అవార్డును అందుకున్నారు. ఇద్దరూ సిఎం రేవంత్‌ను ఆలింగనం చేసుకున్నారు. కాగా, హైదరాబాద్‌లోని హైటె-క్స్ వేదికగా జరుగుతోన్న గద్దర్ సినీ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, రాష్ట్ర సినిమాటోగ్రఫీ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజ్, ఎఫ్‌డీసీ ఎండీ హరీశ్ జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ వేడుకకు సినీ, రాజకీయ ప్రముఖులు భారీగా తరలివచ్చారు. హీరోలు అల్లు అర్జున్, బాలకృష్ణ, విజయ్ దేవరకొండ, నిర్మాతలు దిల్ రాజ్, అల్లు అరవింద్, సీనియర్ హీరోయిన్స్ సుహాసినీ, జయసుధ, హేమా మాలిని, సింగర్ సునీత, దర్శకులు రాజమౌళి, సుకుమార్, మురళీ మోహన్, కీరవాణి, సింగర్ రేవంత్, ఎస్‌జే సూర్య తదితరులు హాజరయ్యారు. ఈ వేడుక ప్రారంభమైన కాసేపటికి సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యారు.

అనంతరం అందరికి కరచాలనం చేసుకుంటూ వెళ్లారు. ఈ సందర్భంగానే హీరో బాలకృష్ణ, అల్లు అర్జున్ సీఎం రేవంత్ రెడ్డిని ఆలింగనం చేసుకున్నారు. హీరో అల్లు అర్జున్ నటించిన పుష్ప 2 సినిమా విడుదల సందర్భంగా తొక్కిసలాట జరిగిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో అల్లు అర్జున్ పై చిక్కడపల్లి పోలీసులు కేసు నమోదు చేయగా.. బన్నీ జైలుకు కూడా వెళ్లారు. దీంతో అల్లు అర్జున్‌ను సీఎం రేవంత్ రెడ్డి కావాలనే టార్గెట్ చేశారని ఆరోపణలు వినిపించాయి. కానీ, ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన గద్దర్ అవార్డుల్లో పుష్ప సినిమాకు గానూ అల్లు అర్జున్ బెస్ట్ యాక్టర్ అవార్డుకు ఎంపికయ్యాడు. దీంతో సీఎం రేవంత్ రెడ్డి బన్నీని టార్గెట్ చేయలేదని.. తొక్కిసలాట ఘటనలో చట్టం తన పని తాను చేసుకోపోయిందని అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఒకవేళ సీఎం రేవంత్ రెడ్డి అల్లు అర్జున్‌ని టార్గెట్ చేసి ఉంటే గద్దర్ అవార్డుకు ఎలా ఎంపిక చేస్తారు..? ఎందుకు అల్లు అర్జున్‌తో ఇంత అప్యాయంగా ఉంటారు..? అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. గద్దర్ అవార్డుల ప్రదానోత్సవ వేడుకలో సీఎం రేవంత్ రెడ్డి, అల్లు అర్జున్ అప్యాయంగా హగ్ చేసుకోవడంతో ఇద్దరి మధ్య విభేదాలు ఉన్నాయన్న పుకార్లకు తెరపడింది.

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలిసారి తెలుగు చలనచిత్ర పరిశ్రమకు తెలంగాణ ప్రభుత్వం అవార్డులు ప్రకటించిన సంగతి తెలిసిందే.

2014 నుంచి 2024 వరకు మొత్తం 30 సినిమాలకు ప్రభుత్వం గద్దర్ అవార్డులు ప్రకటించింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నంది అవార్డులు ఇవ్వగా 2014 నుంచి ఆ పక్రియ ఆగిపోయింది. మళ్లీ 10 ఏండ్ల తర్వాత ఇప్పుడు గద్దర్ అవార్డ్స్ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పురస్కారాలను అందిస్తోంది. 2014 నుంచి 2024 వరకు అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన సినిమాలకు, నటు-లు, దర్శకులు, టెక్నిషియన్లకు ప్రభుత్వం అవార్డులను ప్రదానం చేసింది.

## జి-7 సదస్సులో పాల్గొననున్న ప్రధాని మోడీ

మొదటిపేజీ తరువాయి..

జీ-7 సదస్సులో పాల్గొంటారు. 18న క్రొయేషియా లో పర్యటిస్తారు. కేంద్ర విదేశాంగ శాఖ శనివారంనాడు ఈ వివరాలను వెల్లడించింది. ఎంఈఏ వివరాల ప్రకారం, సైప్రస్ అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడౌలిడెస్ ఆహ్వానం మేరకు ప్రధానమంత్రి మోదీ ఈనెల 15-16 తేదీల్లో ఆ దేశంలో అధికారిక పర్యటన జరుపుతారు. రెండు దశాబ్దాలుగా ఆ దేశంలో భారత ప్రధాని పర్యటించడం ఇదే ప్రథమం. అధ్యక్షుడు క్రిస్టోడౌలిడెస్‌తో చర్చల అనంతరం లిమాసోల్‌లో వ్యాపార దిగ్గజాలను ఉద్దేశించి మోదీ ప్రసంగిస్తారు. రెండు దేశాల మధ్య దౌపాక్షిక సంబంధాల పటిష్టతకు మోదీ పర్యటన దోహదం కానుంది. అనంతరం కెనడాకు మోదీ బయలుదేరి వెళ్తారు. కెనడా ప్రధాని మార్క్ కార్నే ఆహ్వానం మేరకు జూన్ 16-17 తేదీల్లో జరిగే జీ-7 సదస్సులో మోదీ పాల్గొంటారు. జీ-7 సదస్సులో మోదీ పాల్గొనడం వరుసగా ఇది ఆరోసారి. సదస్సు సందర్భంగా పలు దైపాక్షిక సమావేశాల్లోనూ ప్రధాని పాల్గొంటారు. ప్రధాని తన పర్యటన చివర్లో క్రొయేషియాలో పర్యటిస్తారు. క్రొయేషియా ప్రధాని ఆండ్రెజ్ ప్లెంకోవిక్ ఆహ్వానం మేరకు జూన్ 18న ఆ దేశంలో అధికారిక పర్యటన జరుపుతారు. క్రొయేషియాలో భారతదేశ ప్రధానమంత్రి ఒకరు పర్యటించనుండటం ఇదే మొదటిసారి. ద్వైపాక్షిక సంబంధాల్లో ప్రధాని పర్యటన ఒక మైలురాయి కానుంది. ప్రధాని ప్లెంకోవిక్, అధ్యక్షుడు జోరన్ మిలనోవిక్‌తో మోదీ సమావేశమవుతారు. యూరోపియన్ యూనియన్ భాగస్వాములతో మరింత పటిష్ట బంధాల గురించి చర్చిస్తారు.

## ముగ్గురు మంత్రులకు ఛాంబర్ల కేటాయింపు

మొదటిపేజీ తరువాయి..

జీఏడీ చాంబర్ల కేటాయింపుపై ఉత్తర్వులు జారీ చేసింది. ఇటీవల మంత్రివర్గంలోకి తీసుకున్న అడ్లూరి లక్ష్మణ్‌కు సచివాలయ మొదటి అంతస్తులో 13, 14, 15, 16 నంబర్ గదులు కేటాయించగా, మంత్రి వివేక్ వెంకటస్వామికి రెండో అంతస్తులో 20, 21, 22 నంబర్ గదులు లభించాయి. వాకిటి శ్రీహరికి రెండో అంతస్తులోనే 26, 27, 28 నంబర్ గదులు కేటాయించారు. ఇప్పుడు చాంబర్లు కేటాయింపుతో వీరు త్వరలోనే తమ శాఖల అధికారిక బాధ్యతలను స్వీకరించనున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే వారికి శాఖల కేటాయింపులు కూడా పూర్తయ్యాయి. అడ్లూరి లక్ష్మణ్‌కు ఎస్సీ అభివృద్ధి, గిరిజన, మైనారిటీ- సంక్షేమం, దివ్యాంగులు, వృద్ధులు, ట్రాన్స్‌జెండర్ల సాధికారత వంటి సామాజిక రంగాలకు సంబంధించిన కీలక శాఖలు అప్పగించగా, వివేక్ వెంకటస్వామికి కార్మిక, ఉపాధి, శిక్షణ, ఫ్యాక్టరీలు, మైనింగ్, జియాలజీ వంటి పారిశ్రామిక రంగాల శాఖలు లభించాయి. వాకిటి శ్రీహరికి పశుసంవర్ధక, పాడి అభివృద్ధి, క్రీడలు, యువజన సేవల శాఖలు కేటాయించారు. ఈ నేపథ్యంలో సచివాలయంలో వీరికి కేటాయించిన కొత్త కార్యాలయాలు త్వరలో బిజీగా మారే సూచనలు కనిపిస్తున్నాయి. కొత్త మంత్రులతో కార్యాలయాల్లో కార్యకలాపాలు ఊపందుకునే అవకాశం ఉంది.

## బనకచర్లపై మేము అప్రమత్తంగానే ఉన్నాం

మొదటిపేజీ తరువాయి..


తరలించారని అన్నారు. రాయలసీమ ఎత్తిపోతలపై అపెక్స్ కౌన్సిల్‌ను మీరెందుకు సంప్రదించలేదని ప్రశ్నించారు. ఎపి రోజూ 3 టిఎంసిలు మళ్లిస్తుంటే కెసిఆర్ చోద్యం చూశారని.. జగన్, కెసిఆర్ మధ్య అవగాహనతోనే తెలంగాణ నీటిని ఎపికి



దోచిపెట్టారని పేర్కొన్నారు. ఏపీ ప్రభుత్వం నిర్మించతలపెట్టిన గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు విషయంలో తెలంగాణ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీశ్‌రావు చేసిన ఆరోపణలను మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తోసిపుచ్చారు. గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుపై నిర్ణయాత్మకంగా వ్యవహరిస్తున్నాం. జనవరి 22న కేంద్ర జలశక్తి, ఆర్థికశాఖ మంత్రులకు లేఖ రాశాను. ఆ ప్రాజెక్టుపై అభ్యంతరాలు తెలిపాను. బనకచర్ల ప్రాజెక్టుపై కాంగ్రెస్ పార్టీ మౌనం వహించలేదు. చట్టపరంగా ముందుకెళ్తున్నాం. హరీశ్‌రావు వాదనలు నిరాధారం, తప్పుదారి పట్టించేలా ఉన్నాయని మండిపడ్డారు. నదీ జలాల హక్కులపై తెలంగాణకు నష్టం చేసింది బీఆర్ఎస్సేనని ఆరోపించారు. పదేళ్ల పాలనా కాలంలో కృష్ణానది వాటాను కేవలం 299 టీఎంసీలకే పరిమితం చేశారు. బీఆర్ఎస్ హయాంలోనే ముచ్చుమర్రి, మాల్యాల నుంచి నీటిని తరలించారు. రాయలసీమ ఎత్తిపోతలపై అపెక్స్ కౌన్సిల్‌ను మీరెందుకు సంప్రదించలేదు. ఏపీ..రోజూ 3 టీఎంసీలు మళ్లిస్తోంటే కేసీఆర్ చోద్యం చూశారు. జగన్, కేసీఆర్ మధ్య అవగాహనతోనే తెలంగాణ నీటిని ఏపీకి దోచిపెట్టారని ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఆరోపించారు. ఇవన్నీ కప్పిపుచ్చి బనకచర్ల ప్రాజెక్టు గురించి బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు చేసిన ఆరోపణలను చేయడాన్ని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తోసిపుచ్చారు. గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుపై నిర్ణయాత్మకంగా వ్యవహరిస్తున్నామని ఆయన అన్నారు. జనవరి 22న కేంద్ర జలశక్తి, ఆర్థికశాఖ మంత్రులకు లేఖ రాశానని.. బనకచర్ల ప్రాజెక్టుపై అభ్యంతరాలు తెలిపినట్లు- పేర్కొన్నారు. బనకచర్ల ప్రాజెక్టుపై కాంగ్రెస్ పార్టీ మౌనం వహించలేదని.. ప్రాజెక్టుపై చట్టపరంగా ముందుకెళ్తున్నామని తెలిపారు. ఈ విషయంలో హరీశ్‌రావు వాదనలు నిరాధారం, తప్పుదారి పట్టించేలా ఉన్నాయని ఉత్తమ్ మండిపడ్డారు.

## విమాన ప్రమాదాలు జరక్కుండే అప్రమత్తం

మొదటిపేజీ తరువాయి..



ఆడిట్ నిర్వహించాలని ఎయిరిండియా నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. విమానాల కండీషన్, వాటి నిర్వహణ పద్ధతులు, ఇలా వివిధ శాఖలపై సమీక్ష కూడా చేయించడంపై ఎయిరిండియా ఛైర్మన్, సీఈవో సిద్ధమయ్యారు. భద్రతా ఆడిట్ నిర్వహణకు ఎయిరిండియా బోర్డును ఆదేశించారని తెలుస్తోంది. అంతేకాకుండా ఈ ఘటనపై మరో విచారణ చేపట్టనుంది. ఉద్యోగుల నైపుణ్యాలను మెరుగుపరచడం, వారిని సమగ్ర శిక్షణ ఇచ్చేందుకు ప్రణాళికలు రూపొందించడంపై దృష్టి పెట్టింది. విమాన ప్రమాదంపై అన్ని దర్యాప్తు సంస్థలకు సహకరిస్తామని ఎయిరిండియా పేర్కొంది. కాగా.. అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు నుంచి లండన్ బయల్దేరిన ఎయిరిండియా ఫ్లయిట్ నెంబర్ ఏఐ-171 విమానం ఇటీ-వల కూలిపోయిన సంగతి తెలిసిందే. రన్‌వే నుంచి టేకాఫ్ అయిన కొద్దిసేపటికే ప్రమాదానికి గురైంది. మేఘాని నగర్ ఘోడాసర్ క్యాంప్ ప్రాంతంలో విమానం ఒక్కసారిగా కూలిపోయింది. ఈ ప్రమాదంలో 274 మంది మృతి చెందారు. అయితే.. ఈ ప్రమాదంపై స్వయంగా దర్యాప్తు చేపట్టేందుకు ఎయిరిండియా సిద్ధమైంది. ఇలాంటి ప్రమాదాలను నివారించేందుకు సమగ్ర తనిఖీలు చేపడుతోంది. విమాన ప్రమాద బాధితులకు ఎయిర్ ఇండియా సంస్థ తక్షణ ఆర్థిక సాయం ప్రకటించింది. మధ్యంతర సాయం కింద బాధితులకు రూ.25 లక్షలు ఇవ్వనున్నట్టు ప్రకటించింది. బాధితులకు గతంలో టాటా సన్స్ ప్రకటించిన రూ. కోటి ఆర్థిక సాయానికి ఇది అదనమని పేర్కొంది. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఎయిర్ ఇండియా పోస్టు పెట్టింది. ఈ కష్ట సమయంలో బాధిత కుటుంబాలకు తాము అన్ని రకాలుగా అండగా ఉంటామని ఎయిర్ ఇండియా పేర్కొంది. బాధిత కుటుంబాలకు సాయం కోసం క్షేత్రస్థాయిలో తమ బృందాలు కృషి చేస్తున్నాయని తెలిపింది. ఇందులో భాగంగానే మధ్యంతర ఆర్థిక సాయం ప్రకటించినట్టు- వెల్లడించింది. ప్రమాద ఘటన తమను ఎంతో కలచివేసిందని పేర్కొంది.

# విమాన ప్రమాద ఘటనపై ఐదుగురితో కమిటీ

మొదటిపేజీ తరువాయి..

ఆధ్వర్యంలో మరో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేశాం. ప్రత్యేక అధికారులతో, వివిధ రంగాలకు చెందిన నిపుణులతో ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటు చేశాం. సంపూర్ణ దర్యాప్తు జరిపేందుకు ఈ కమిటీ సభ్యులు దోహదపడతారు. నిపుణుల విచారణ పూర్తయ్యాక తగిన సమయంలో మీడియాకు సమాచారమిస్తాం. రెండు నెలల్లోగా విచారణ పూర్తవుతుందని భావిస్తున్నాం. అంతేకాకుండా బోయింగ్ 787 సిరీస్‌ను తరచూ తనిఖీలు చేయాలని ఆదేశించాం అని రామ్మోహన్ నాయుడు మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ.. విమాన ప్రమాదంలో చనిపోయిన కుటుంబాలకు సంతాపం వ్యక్తం చేశారు. గడిచిన రెండు రోజులు భారంగా గడిచిందని.. ప్రమాదంలో ఎవరైనా చనిపోతే ఆ కుటుంబం అనుభవించే బాధ తనకు ప్రత్యేకంగా తెలుసన్నారు. విమాన ప్రమాదం జరిగిన వెంటనే నేను సంఘటనా స్థలానికి చేరుకుని చర్యలు చేపట్టాం. ప్రమాదం స్థలాన్ని పరిశీలించాను. గుజరాత్ ప్రభుత్వం సహాయక చర్యలు చేపట్టింది. పౌర విమానయాన శాఖ ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకుందన్నారు. ఈ ఘటనపై ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మెడికల్, ఫోరెన్సిక్, టీమ్‌లతో పాటు ఐదుగురితో ఏఐబీ బృందాలను ఏర్పాటు చేశామన్నారు. బ్లాక్ బాక్స్‌ను ఇప్పటికే స్వాధీనం చేసుకున్నామని... అందులో ఉన్న



సమాచారం కీలకంగా మారనుందని తెలిపారు. బ్లాక్ బాక్స్‌లో ఉన్న సమాచారం రానున్న రోజుల్లో కీలకమని చెప్పుకొచ్చారు. కేంద్ర హోంశాఖ కార్యదర్శి చైర్మన్ నేతృత్వంలో కమిటీ- వేసినట్లు- తెలిపారు. హోంశాఖ కార్యదర్శి, సివిల్ ఏవియేషన్ సెక్రటరీ, గుజరాత్ అధికారులు, పోలీసు కమిషనర్ అహ్మదాబాద్, స్పెషల్ డైరెక్టర్ ఐబీని ఈ కమిటీలో నియమించినట్లు చెప్పారు. విమానాశ్రయం నుంచి 2 కి.మీ దూరం వెళ్లిన తర్వాత.. 650 అడుగుల ఎత్తులో ఉన్నప్పుడే విమానం కూలిపోయినట్లు- పౌరవిమానయాన శాఖ కార్యదర్శి తెలిపారు. అహ్మదాబాద్ ఏటీసీకి పైలట్ మేడే కాల్ ఇచ్చారు. విమాన సిబ్బందిని ఏటీసీ సంప్రదించినా స్పందన రాలేదు. ప్రమాదం జరిగిన వెంటనే సహాయబృందాలు ఘటనాస్థలికి చేరాయి. రెండు గంటల్లో ఉన్నతాధికారుల బృందమంతా ఘటనాస్థలికి చేరుకుంది. గుజరాత్ ప్రభుత్వం తక్షణమే స్పందించి క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించింది.సాయంత్రం 6 గంటలయ్యేసరికి అగ్నిమాపక శాఖ మంటలార్పేసింది. ఎస్‌వోపీ ప్రకారం.. తక్షణమే విచారణకు ఆదేశాలు ఇచ్చాం అని ఆయన వివరించారు. అహ్మదాబాద్‌లో ఈనెల 12న జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాద ఘటన యవత్ దేశాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ ప్రమాదంలో మొత్తం 241 మంది ప్రాణాలు కోల్పోగా.. ఒక్కరు మాత్రం మృత్యుంజయుడిగా నిలిచాడు.

# ఖానాపూర్ నియోజకవర్గంలో స్థానిక పోరుకు సిద్ధం

- పట్టు కోసం కాంగ్రెస్, బిజెపి
- బిఆర్ఎస్, పార్టీల వ్యూహం



**ఖానాపూర్ జూన్ 14 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ అలియాస్ సీతక్క వచ్చే నెలలో పక్కా స్థానిక ఎన్నికల సమరం అన్న ప్రకటనతో నిర్మల్ జిల్లా ఖానాపూర్ గిరిజన నియోజకవర్గంలో పట్టు సాధించేందుకు అధికార కాంగ్రెస్ పార్టీతో పాటు బిజెపి బిఆర్ఎస్ పార్టీలు వ్యూహాన్ని తలపెడుతున్నారు నియోజకవర్గంలో అధికార పార్టీ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ ప్రాతినిత్యం వహిస్తున్న దాంట్లో ఎలాగైనా స్థానిక పోరులో తమ పార్టీ జెండా ఎగరవేయాలని గత అసెంబ్లీలో స్వల్ప ఓట్లతో ఓటమి పాలైన బిజెపి పార్టీ ఈసారి గట్టిగా పోటీనిచ్చి అధిక స్థానికప్రజా ఎన్నికల్లో స్థానాలను కైవసం చేసుకునేందుకు స్వర్గీయ మాజీ ఎంపీ రాథోడ్ రమేష్ కుమారుడు నిర్మల్ జిల్లా పార్టీ అధ్యక్షులు రితీష్ రాథోడ్ ఇదే నియోజకవర్గానికి చెందిన వ్యక్తిగా ఎక్కువ శాతం ఈ ప్రాంతం వైపే గెలుపు కోసం పార్టీ వర్గాలు కార్యకర్తల ద్వారా కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది తామే తప్పక గెలుస్తామన్న ధీమాలో బి ఆర్ఎస్ పార్టీ తరపున పోటీ చేసిన బిఆర్ఎస్ ప్రముఖ నాయకులు మాజీ మంత్రి వర్కింగ్ పార్టీ అధ్యక్షులు కేటీ రామారావు ప్రియ మిత్రునిగా పేరు ఉన్న జాన్సన్ నాయక్ ఓటమిపాలు కావడంతో ఈ నియోజకవర్గానికి ఇన్చార్జిగా అంటిపెట్టుకొని ఎలాగైనా స్థానికఎన్నికల్లో గెలవాలన్న ధీమాలో ఎదుటి పార్టీలకు దీటుగా అభ్యర్థులు నిలపాలన్న కాంక్షతో ఉన్నారు ఇక అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యే బొజ్జపటేల్ పోరు బిడ్డగా ఇప్పటివరకు నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని ప్రజల్లోకి ప్రచారం చేసి ధీటైన అభ్యర్థుల కోసం కసరత్తు ప్రారంభించారు ఈ దరిమిల సంస్థ గత పార్టీ కార్యవర్గాన్ని సైతం త్వరలో పూర్తిచేసి ప్రజల్లో మెలిగే తత్వంతో పాటు సేవకు అంకితమైన వ్యక్తులను స్థానిక పోరులో నిలిపి గెలుపే ధ్యేయంగా పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఎమ్మెల్యేతో పాటు పార్టీ వర్గాలు బహటంగా వ్యాఖ్యానిస్తున్నారు. రానున్న స్థానిక సర్పంచ్ ఎంపీటీసీ జెడ్పిటిసి మున్సిపల్ కౌన్సిలర్ల ప్రజాపోరులో ముఖ్యంగా ఖానాపూర్ నియోజకవర్గంలోని ఖానాపూర్ కడెం జన్నారం పెంబి దస్తురాబాద్ ఉట్నూర్ ఇంద్రవెల్లి సిరికొండ మండలాల్లో గడచిన అసెంబ్లీ ఎన్నికల్లో వచ్చిన ఓట్ల తీరును సమీక్షించుకొని గెలుపును సాధించే వ్యక్తులను నిలిపేందుకు కాంగ్రెస్ బిజెపి టిఆర్ఎస్ పార్టీలు వ్యూహం పన్నుతున్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీల రాజ్యాధికారం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

- ఆధిపత్య కుల మూడుముక్కలాటను ఓడిద్దాం... బీసీలను గెలిపించుకుందాం!!
- జూన్ నుండి జూలై వరకు సంచార నిరాహార దీక్ష యాత్ర... కామారెడ్డి నుండి కొడంగల్ వరకు
- సంచార నిరాహార దీక్ష యాత్రను విజయవంతం చేయాలి
- హిందూ బీసీ మహసభ రాష్ట్ర అధ్యక్షుడు పర్వత సతీష్ కుమార్



**కూకట్ పల్లి, జూన్ 14 (ప్రజాజ్యోతి) :** పల్లెల్లో స్థానిక సంస్థల సమరం మొదలైంది. ఉద్యమాల సమయంలో ఒకటిగా నిలబడిన బీసీ సమాజాన్ని ఎన్నికల సమయంలో ఒకటిగా నిలపడమే అగ్నిపరీక్ష అవుతుంది. ఆధిపత్య కుల పార్టీల వారు బీసీ సమాజాన్ని చీల్చి మూడు ముక్కలు చేయడానికి రకరకాల పథకాలతో ఊహల పల్లకిలో ఊరేగించే వాగ్దానాలతో అరచేతిలో వైకుంఠం చూపిస్తూ బీసీ సమాజాన్ని ముక్కలు చేసి, మూడు ముక్కలాట ఆడుకుంటారు. తల్లికి పిల్లకు ఎడబాపుతుంటారు. అన్నా చెల్లెలకు, అక్కా తమ్ముళ్లకు చివరికి భార్య భర్తలకు కూడా కొట్లాట పెడుతారు. డబ్బు, మద్యం ఏరులై పారుతుంటది. బీసీలను ఉద్ధరించింది తామేనంటూ ఉపన్యాసాలు దంచుతుంటారు. 42% రిజర్వేషన్లు చట్ట బద్ధం కాకపోవడానికి కారణం మీరంటే మీరు అని ఒకరి మీద దుమ్మెత్తి పోసుకుంటారు. చట్టబద్ధంగా కాకున్నా పార్టీ తరపున ఇస్తున్నమంటూ తమ గొప్పదనాన్ని కీర్తించాలంటారు. ఒక పార్టీ ఒక ఊర్లో బీసీకి ఇస్తే, ఇంకో పార్టీ మరో ఊర్లో బీసీకి ఇస్తుంది. లేదా రెండు పార్టీల తరఫున బీసీలకు ఇచ్చినా లో లోపల అన్ని పార్టీలు కలిసి బీసీని ఓడించే కుట్రలకు తెర లేస్తుంది. బీసీ ఓట్లు చీలిపోయి ఆధిపత్య కుల వ్యక్తి గెలిచే వ్యూహాలకు పదును పెడుతుంటారు. అంతటా బీసీలు ఓడిపోతుంటారు. అందరూ శాకాహారులే రొయ్యల మూట మాయం అన్నట్టు అన్ని పార్టీలు 42 % ఇవ్వచ్చు అందరిని వోడించొచ్చు. మండల్ ఉద్యమ సందర్భంలో ఆధిపత్య కులాలు పార్టీల కతీతంగా వ్యవహరించింది మనం మరిచి పోవద్దు. మేమైతే బీసీలను నిలబెట్టినం, వాళ్ళు గెలవలేదు, మేమేం చేయాలని, బీసీలకు చైతన్యం లేదని తిరిగి బీసీ సమాజాన్నే నిందిస్థారు. కనుక ఎన్నికల సమయంలో బీసీ ఐక్యత చెదర కుండా వుండడం కోసం కృషి చేయాల్సిన బాధ్యత బీసీ ఉద్యమ సంస్థలపై మరింత ఎక్కువగా వుంది. ఇప్పటివరకు సభలు, సమావేశాలు, సదస్సులు, పాదయాత్రలు, ఆమరణ దీక్షలు ఎన్ని చేసినా ఈ ఎన్నికల సమయంలోనే అసలైన యుద్ధం ఉంటుంది. అధికారంలో ఉన్న పార్టీ ఇచ్చిన హామీ కామారెడ్డి డిక్లరేషన్ 42% కోసం ఎన్నో కోల్పోతూ వచ్చినం. గెలుపు గుర్రాల లేవని చెప్పి ఉదయపూర్ డిక్లరేషన్ అమలు చేయలేదు. దీనివల్ల అసెంబ్లీ ఎన్నికల్లో బీసీలకు రావాల్సిన టికెట్లు రానేలేదు. ముస్లిమేతరులు ఎవరైనా...ఎంత పెద్ద హేమా, హేమీలు నిలబడ్డా గెలవని పాత బస్తీలో బీసీలకు సీట్లు ఇస్తే పోటీ చేసి బలి కాబడ్డం. మంత్రి పదవులలో, అధికార నామినేటెడ్ పదవులలో అన్యాయం జరిగినా పోనీలే అనుకున్నం. కేంద్రం తెచ్చిన ఈడబ్ల్యూఎస్, రాష్ట్రంలోకి తెచ్చిన గత ప్రభుత్వం, యధాతధంగా అమలు చేసిన నేటి ప్రభుత్వం మన నిరుద్యోగ బిడ్డలకు అన్యాయం చేస్తుంటే మౌనంగా రోదించినం. కుల గణన జరుపాలని ఆమరణ దీక్ష జరిపితే చేసిన కుల గణన లో వున్న బీసీ ల లెక్క గల్లంతు అయ్యింది. గీ పల్లెల్లో నయినా న్యాయం దక్కుతుందని ఆశ పడ్డం. కాని చివరికి మిగిలింది మోసమే. చట్టబద్ధంగా 42 % ఇస్తామని చెప్పి పార్టీ తరపున 42 % ఇవ్వడం వల్ల బీసీ లకు మేలు చేయక పోగా కీడు చేసినట్టే అవుతుంది. బీసీలను బలిపీఠం మీద ఎక్కించడమే అవుతుంది. 78 సం,, స్వతంత్ర భారతంలో బీసీ లకు దక్కింది మోసమే. దేశంలోనూ, రాష్ట్రంలోనూ మూల వాసుల మై వుండి కూడా రెండవ తరగతి పౌరులుగా దౌర్భాగ్య కర పరిస్థితిలో జీవిస్తున్నం. ఆధిపత్య కులాల మాటలు నమ్మి ఎన్నో కోల్పోయినం. ఇక ప్రస్తుత ఈ పోరాటంలో ఎట్టి పరిస్థితిలో పల్లెను గెలిచే అవకాశాన్ని జారవిడుచుకోవద్దు. పల్లెలే ఈ దేశానికి పట్టుగొమ్మలు. ఈన గాచి నక్కల పాలు చేసినట్టు కావద్దు. ఆదిపత్య కులాల పార్టీల మంచి చెడలతో మనకు పని లేదు. ఆ పార్టీలు బీసీలకు మంచి చేసే ప్రసక్తే లేదు. పులి పిల్లెప్పుడు ఎప్పుడు మేక పిల్లకు న్యాయం చేయదు.

నేడు తెలంగాణ పల్లె ను గెలిస్తేనే రేపు ఢిల్లీని గెలుస్తాం. మన దేశంలో అత్యున్నత చట్ట సభ పార్లమెంటులో జనాభా దామాషా బీసీ ప్రాతినిధ్యం సాధన కోసం జరిగే పవిత్ర యుద్ధం. నిజమయిన ప్రజాస్వామ్య యుద్ధం. కొన్ని రాష్ట్రాలలో బీసీలు అధికారంలో ఉన్నా తెలంగాణ బీసీ ఉద్యమంపైనే దేశ వ్యాప్త బీసీ ఉద్యమం ఆధారపడి వుంది. అప్పుడే ఈ దేశం నిజమైన ప్రజాస్వామ్య దేశంగా ఈ దేశం మన గలుగుతుంది. ప్రస్తుతం పార్లమెంటులో కేవలం 132 మంది బీసీ ఎంపీలు మాత్రమే ఉన్నారు. బీసీ జనాభా దామాషా ప్రకారం తక్కువలో తక్కువ 300 మంది బీసీ ఎంపీలు పార్లమెంటులో ఉండాలి. 300 బీసీ ఎంపీ లుంటే పార్లమెంటులో బీసీ, ఎస్సీ, ఎస్టీ లకు అనుకూలంగా చట్టాలు రూపొందుతాయి. తక్కువ జనాభా ఉన్న ఎస్సీ, ఎస్టీలకు జనాభా దామాషా ప్రాతినిధ్యాన్ని అంగీకరించిన బ్రాహ్మణ, బనియాలు దేశంలో 56% వున్న బీసీలకు జనాభా దామాషా 300 పైగా బీసీ ఎంపీలుంటే తమ ఆధిపత్యం కూలిపోతుందనే భయంతో బీసీ జనాభా దామాషా ప్రాతినిధ్యానికి అంగీకరించడం లేదు. మహనీయులు మహాత్మ జ్యోతిబాపూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచన ఆయుధంగా మాన్య కాన్షిరాం, బీసీ సమస్యనే ఈ దేశ సమస్యగా గుర్తించి 1990లో "మండల్ కమిషన్ అమలు కరో నహీ యే తో కుర్సీ కాలి కరో" అంటూ ఢిల్లీలో 48 రోజులపాటు ధర్నా చేశాడు. ఆ మహనీయుల స్ఫూర్తితో శాంతియుత పంథాలో హిందూ బీసీ మహాసభ, ఎలాంటి రాజకీయ, అధికార పదవులు ఆశించనని ప్రకటించిన బత్తుల సిద్దేశ్వర పటేల్ సారథ్యంలో బీసీ ల ఐక్యత కోసం, కామారెడ్డి డిక్లరేషన్ కోసం, దేశవ్యాప్త కుల గణన కోసం, దేశ అత్యున్నత చట్టసభ అయిన పార్లమెంటులో బీసీ దామాషా ప్రాతినిధ్యం కోసం, సభలు సమావేశాలు, పాదయాత్రలు, సైకిల్ యాత్రలు నిర్వహించింది. హిందూ బీసీ మహాసభ జాతీయ అధ్యక్షుడు హైదరాబాదులో 12 రోజులు ఆమరణ దీక్ష, ఢిల్లీలో 22 రోజుల ఆమరణ దీక్ష చేయడం జరిగింది. స్థానిక ఎన్నికల సమరంలో పల్లెల్లో బీసీ లను ముక్కలు కాకుండా కాపాడుకోవడం బీసీ ఆ యుద్ధంలో మొదటి అడుగుగా స్థానిక ఎన్నికలలో గెలుపుతో ముడివడి వుంది. కనుక "అది పత్య కుల మూడు ముక్కలాటను ఓడిద్దాం, స్థానిక ఎన్నికల్లో బీసీ ని గెలిపించుకుంధాం" అనే నినాదం తో హిందూ బీసీ మహాసభ జాతీయ అధ్యక్షులు బత్తుల సిద్దేశ్వర పటేల్, 42% హామీ ఇచ్చిన కామారెడ్డి నుండి పల్లె పల్లె తిరుగుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియోజక వర్గం కొడంగల్ వరకు 22 రోజులపాటు చరిత్రలో ఎన్నడూ లేని సరి కొత్త పోరాట రూపం సంచార నిరాహార దీక్ష యాత్ర చేయనున్నారు. ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతున్నాం.

# ఇన్చార్జి మంత్రిగా ఇముడని సీతక్క



**ఖానాపూర్ జూన్ 14(ప్రజాజ్యోతి) :** ఆదివాసి బిడ్డ అడవుల ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రిగా మంత్రి ధనసరి అనసూయ అలియాస్ సీతక్క ఇన్చార్జిగా ఇమడలేక పోయిందని పరిశీలకులు భావిస్తున్నారు నిర్మల్ జిల్లాలోని మూడు నియోజకవర్గాల్లో నిర్మల్ ముధోల్ బిజెపి ఎమ్మెల్యేలుగా ఖానాపూర్ గిరిజన నియోజక వర్గంలో ఒకే సామాజిక వర్గానికి చెందిన అధికార పార్టీ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జపటేల్ అక్క తమ్ముళ్లుగా కలిగి మెలిగి ఉన్న కలిసి రాలేకపోయింది అదిలాబాద్ జిల్లాలో రెండు నియోజకవర్గాల్లో ఆదిలాబాద్ బిజెపి కాగా బోత్ బిఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకోగా బోథ్ లో గిరిజన సామాజిక వర్గంలో లంబాడకు చెందిన ఎమ్మెల్యే ఉన్న కలసి రాకపోగా ఆశిఫాబాద్ జిల్లాలో రెండు నియోజకవర్గాల్లో ఒకే సామాజిక గోండు వర్గానికి చెందినఒక మహిళ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ కావడం అక్కడ కలిసి రాలేదు మంచిర్యాల జిల్లాలో గల మూడు నియోజకవర్గాల్లో అధికార పార్టీకి చెందిన ఒకరు మంచిర్యాల్ మూడు నియోజకవర్గాల్లో అధికార పార్టీ ఎమ్మెల్యే జనరల్ కాగా రెండు నియోజకవర్గాల్లో ఎస్సీ దళిత వర్గానికి చెందిన ఎమ్మెల్యేలు ఉన్న సీతక్క అచ్చిరాకపోవడం దురదృష్టకరం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 10 నియోజకవర్గాల్లో నలుగురు అధికార పార్టీ ఎమ్మెల్యేలు నలుగురు బిజెపి ఎమ్మెల్యేలు ఇద్దరు బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు ఉన్న అధికార పార్టీకి చెందిన నలుగురు ఎమ్మెల్యేలలో ఖానాపూర్ ఎస్టీ నియోజకవర్గ ఎమ్మెల్యే కొత్త కాగా మంచిర్యాల బెల్లంపల్లి చెన్నూర్ ఎమ్మెల్యేలు అత్యంత అనుభవం అరితేరిన వ్యక్తులైన సీతక్క ఇన్చార్జి పదవిని ఆపడంలో విఫలమయ్యారని పలువురు వ్యాఖ్యానించారు అయితే గడచిన పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి పట్టుబట్టి అభ్యర్థిని నిలిపి గెలిపించుకోలేదన్న అపోహ కూడా సీతక్క పై లేకపోలేదు ఏది ఏమైనా అడవుల జిల్లాలో ఆదివాసికి ఇన్చార్జి మంత్రి పదవి కలిసి రాక ప్రస్తుతం ఓసీ సామాజిక వర్గానికి చెందిన అనుభవశాలి జూపల్లి కృష్ణారావు నియమించడం కొత్త మంత్రివర్గంలో చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామికి మంత్రి పదవి రావడం భవిష్యత్తులో జిల్లా ఉమ్మడి జిల్లా అభివృద్ధికి ఎలాంటి మార్పులు తేనున్నాయో వేచి చూడాల్సిందేనని ప్రజలు అంటున్నారు.

## 16న ఖానాపూర్ క్యాంప్ ఆఫీసులో ఎమ్మెల్యే బొజ్జు పటేల్ జన్మదినం సందర్భంగా మెగా రక్తదాన శిబిరం

కాంగ్రెస్ పార్టీ శ్రేణుల వెల్లడి

**ఖానాపూర్ జూన్ 14 (ప్రజాజ్యోతి) :** ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మా బొజ్జు పటేల్ జన్మదిన దినోత్సవం సందర్భంగా ఈనెల 16సోమవారం ఉదయం 10 గంటలకు ఖానాపూర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్టు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు వెల్లడించారు. ఖానాపూర్ నియోజకవర్గంలోని నాయకులు అభిమానులు శ్రేయోభిలాషులు రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని కోరారు ఆసక్తి కలవారు రక్తదాతలు ఖానాపూర్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గాల్లోని మండలల అధ్యక్షులకు పేర్లు నమోదు చేసుకో కోవాలన్నారు.

## కేసుల సత్వర పరిష్కారానికి లోకాదలత్

కలెక్టరు అభిలాష అభినవ్



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, జూన్ 14, (ప్రజాజ్యోతి) :** జాతీయ లోక్ అదాలత్ సేవలను వినియోగించుకుని ప్రజలు తమ కోర్టు కేసులను త్వరగా పరిష్కరించుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సూచించారు. శనివారం పట్టణంలోని జిల్లా కోర్టు ప్రాంగణంలో నిర్వహించిన లోక్ అదాలత్ ప్రారంభ కార్యక్రమంలో జిల్లా జడ్జి ఎస్. శ్రీవాణతో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కేసులు సంవత్సరాలుగా కోర్టుల్లో పెండింగ్‌లో ఉండటం వల్ల ప్రజలు మానసికంగా, ఆర్థికంగా నష్టపోతున్నారని, లోక్ అదాలత్ ద్వారా ఇరు వర్గాలు రాజీకి వచ్చి త్వరితంగా న్యాయం పొందవచ్చని తెలిపారు. కోర్టు చుట్టూ తిరిగే అవసరం లేకుండా ప్రశాంతంగా జీవించవచ్చన్నారు. ఇటీవల జిల్లాలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు, బాల్య వివాహాలు, మాదకద్రవ్యాలు, నైతిక విలువలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు సమాచార శాఖ కళాజాత బృందాల ద్వారా గ్రామాలలో విస్తృత ప్రచారం చేస్తున్నామని కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ, పలు క్రిమినల్, సివిల్, కుటుంబ తగాదాలు, భూ వివాదాలు, ఆస్తి గొడవలు వంటి కేసులను లోక్ అదాలత్ ద్వారా రాజీ పద్ధతిలో పరిష్కరించుకోవచ్చని తెలిపారు. న్యాయవాదులు ప్రజలను లోక్ అదాలత్‌కు ప్రోత్సహించాలన్నారు. అనంతరం, లోక్ అదాలత్ ద్వారా తమ విడాకుల కేసును పరిష్కరించుకున్న భార్యాభర్తలను కలెక్టర్, న్యాయమూర్తి అభినందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి శ్రీనివాస్, డిఎల్ఎస్ఎ సెక్రటరీ రాధిక, అడిషనల్ ఎస్పీ ఉపేంద్ర రెడ్డి, బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ నరేందర్, కోర్టు అధికారులు, న్యాయవాదులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## వివాహిత ఆత్మహత్య 6 గురిపై కేసు నమోదు

- ఖానాపూర్ ఎస్సై రాహుల్ గైక్వాడ్




**ఖానాపూర్ జూన్ 14( ప్రజాజ్యోతి) :** పెళ్లి జరిగిన మూడు నెలల నుండే అదనపు కట్నం కోసం అత్తింటి వారి వేధింపులు తట్టుకోలేక ఖానాపూర్ మండలంలోని పాత ఎల్లాపూర్ గ్రామానికి చెందిన దండగుల శైలజ ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై రాహుల్ గైక్వాడ్ తెలిపారు శనివారం మధ్యాహ్నం పాతఎల్లా పూర్‌లో గల ఒక రేకుల షెడ్డులో మృతురాలు చీరతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుందని తల్లి ఫిర్యాదు మేరకు 6గురి పైకేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాహుల్ గైక్వాడ్ తెలిపారు.

## మహిళా దక్షత సమితి విద్యాసంస్థల్లో బిబిఎ కోర్సు

- ప్రారంభించిన తెలంగాణ ప్రథమ మహిళ సుధాదేవ్ జీ వర్మ



**హైదరాబాద్, జూన్ 14 (ప్రజాజ్యోతి) :** కెరీర్ ఆధారిత విద్యతో యువతులను సాధికార పరచడంలో గణనీయమైన ముందడుగులో, సుమన్ జూనియర్ కాలేజ్ ఫర్ గర్ల్స్, విడి.బజాజ్ డిగ్రీ కాలేజ్ ఫర్ ఉమెన్, మహిళా దక్షత సమితి, బన్సీలాల్ మలానీ కాలేజ్ ఆఫ్ నర్సింగ్‌లతో కూడిన మహిళా దక్షత సమితి విద్యా సంస్థలు శనివారం గంగారంలో తమ బ్యాచిలర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్(బిబిఎ) కోర్సును ప్రారంభించాయి. గౌరవ అతిథులుగా తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ సొసైటీ(టిఎస్ డబ్ల్యూఆర్ఈఐఎస్) కార్యదర్శి డాక్టర్ విఎస్.అళగు వర్షిణి ఐఎఎస్, ఇన్ఫోసిస్ వైస్ ప్రెసిడెంట్, ఇన్ఫోసిస్ ఫౌండేషన్ హెడ్ మనీషా సబూ, టెక్ మహీంద్రా చీఫ్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ పల్లవి కటియార్ హాజరయ్యారు. మహిళా దక్షత సమితి అధ్యక్షురాలు డాక్టర్ సరోజ్ బజాజ్ మాట్లాడుతూ మహిళా దక్షత సమితి బ్యానర్ కింద ఉన్న జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల, నర్సింగ్ కళాశాల, వృత్తి శిక్షణా కేంద్రం వంటి వివిధ కళాశాలల గురించి వివరించారు.

# డిగ్రీ చివరి విడత అడ్మిషన్లు ప్రారంభం

- ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్




**బెల్లంపల్లి, జూన్ 14(ప్రజాజ్యోతి) :** బెల్లంపల్లి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఉన్న ఏకైక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో దోస్త్ నోటిఫికేషన్ ప్రకారం మూడవ మరియు చివరి విడత డిగ్రీ అడ్మిషన్లు ప్రారంభమయ్యా యని ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ తెలిపారు. ఇప్పటికే రెండు విడతల్లో డిగ్రీ సీట్ల కేటాయింపు జరగగా ప్రస్తుతం డిగ్రీ ప్రవేశానికి చివరి అవకాశం అందుబాటులో ఉందని వివరించారు. అన్ని హంగులతో కొనసాగుతున్న బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రస్తుత 2025-26 విద్యా సంవత్సరంలో నూతన కోర్సులు ప్రారంభమయ్యాయని, వాటిని సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందాలని కోరారు. దోస్త్ వెబ్సైట్ ద్వారా బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లను అందజేస్తున్నామని తెలిపారు.

**ఈనెల 19 వరకు అవకాశం :** కాగ్, మూడవ మరియు చివరి విడత అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమైందని... ఈనెల 19వ తేదీ వరకు కొనసాగుతుందని.. ఇంటర్ పూర్తి చేసిన విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. కళాశాలలో బిఏ, బీకాం, బీఎస్సీ ఎంపీసీ, బి జెడ్ సి కోర్సులతో పాటు ఈ ఏడాది కొత్తగా బీకాం "బ్యాంకింగ్ ఫైనాన్స్ సర్వీసెస్ ఇన్సూరెన్స్", బీకాం టాక్సేషన్ అందుబాటులో ఉన్నాయని ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్, వైస్ ప్రిన్సిపాల్, దోస్త్ కోఆర్డినేటర్ మేడ తిరుపతి తెలిపారు. డిగ్రీ అడ్మిషన్ దోస్తు సందేహాలకు 9959269975 ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్ గారిని సంప్రదించాలని తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీతో సామాజిక న్యాయం...

- మంత్రివర్గ విస్తరణ, టీపీసీసీ కమిటీలలో అన్ని వర్గాలకు పెద్దపీట..
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలంగాణ సమాజమంతా రుణపడి ఉంటుంది..
- బీసీలలో అత్యధికంగా ఉన్న ముదిరాజ్ సమాజానికి మంత్రి పదవి ఇవ్వడం ఇందుకు నిదర్శనం..
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని కలిసి ధన్యవాదాలు తెలిపిన నీలం మధు ముదిరాజ్..



**కుత్బుల్లాపూర్ జూన్ 14(ప్రజా జ్యోతి) :** సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని మరోసారి రుజువైందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ కాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. మంత్రివర్గ విస్తరణతో పాటు టీపీసీసీ కమిటీల్లో అన్ని వర్గాలకు ప్రాధాన్యత ఇచ్చిన సందర్భాన్ని పురస్కరించుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ జుబ్లీహిల్స్ లోని వారి నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల ముందు ప్రజా ప్రభుత్వంలో అన్ని వర్గాలకు ప్రాధాన్యత కల్పిస్తామని రాహుల్ గాంధీ ఇచ్చిన మాటను నిలబెడుతు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రివర్గ విస్తరణతో పాటు టీపీసీసీ కమిటీలో అందరికీ సమ ప్రాధాన్యత కల్పించారని కొనియాడారు. రెండో విడతలో ఇచ్చిన మూడు మంత్రి పదవులు ఒకటి బీసీలలో అత్యదికులైన ముదిరాజ్ సామాజిక వర్గంతో పాటు రెండు దళితులకు కేటాయించడాన్ని ఆయన స్వాగతించారు. బహుజనులతో పాటు యావత్ తెలంగాణ సమాజమంతా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రుణపడి ఉంటామని తెలిపారు. యావత్ తెలంగాణ ప్రజల తరఫున ముఖ్యమంత్రి రేవంత్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమం అభివృద్ధితోపాటు సమన్యాయాన్ని విరివిగా ప్రజల్లోకి తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీ విజయ దుందుభి మోగించేలా కృషి చేస్తానని స్పష్టం చేశారు.

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

- చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం
- ఏక్ పెడ్ మా కే నామ్ అభియాన్‌లో భాగంగా మొక్కలు నాటిన మాజీ ఎమ్మెల్యే





**చేవెళ్ల జూన్ 14(ప్రజా జ్యోతి) :** పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం అన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ పర్యావరణ పరిరక్షణ కోసం చేపట్టిన ఏక్ పెడ్ మా కే నామ్ అభియాన్ లో చేవెళ్ల మండల పరిధిలోని ఎన్కేపల్లి చౌరస్తా వద్ద బిజెపి మండల అధ్యక్షుడు మున్నూరు శ్రీకాంత్ ఆధ్వర్యంలో మొక్కలు నాటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంజర్ల ప్రకాష్, దిశా కమిటీ మెంబర్ ప్రభాకర్ రెడ్డి పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కేఎస్ రత్నం మాట్లాడుతూ... మొక్కలు నాటి వాటిని సంరక్షించుకోవాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణ కొరకు ప్రతి ఒక్కరు పాటుపడాలని సూచించారు.ఏక్ పెడ్ మా కే నామ్ అభియాన్ లో భాగంగా ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ గౌడ్, జిల్లా కార్యదర్శి వెంకట్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు బొబ్బిలి కుమార్ గౌడ్, డాక్టర్ వైభవ్ రెడ్డి, చందిప శ్రీనివాస్, బార్ల కృష్ణ, ఉమా శంకర్ రెడ్డి ధనుష్ రెడ్డి తాటికొండ కరుణాకర్ రెడ్డి, సందీప్ గౌడ్ విష్ణువర్ధన్ రెడ్డి మహేందర్ రెడ్డి, మణికంఠ, కుమార్ యాదవ్, నాగరాజు సారా శివ కుమార్, సంపత్, దాసరి కుమార్, మన్మోహన్ నవీన్ ప్రవీణ్ కుమార్ శ్రీనివాస్ బేగరి రాజు ఆంజనేయులు ప్రవీణ్ బేగరి వెంకటేష్ గణేష్ జితేందర్ నరేష్ మహేందర్ గౌడ్ ప్రకాష్ శివకుమార్ ప్రశాంత్ నరేందర్ రెడ్డి మనీష్ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా పల్లకీ సేవ

- భక్తులకు అన్నదానం చేసిన రియల్ ఎస్టేట్ మిత్ర బృందం సభ్యులు



**నందిగామ, జూన్ 14(ప్రజాజ్యోతి) :** షాద్ నగర్ మున్సిపాలిటి పరిధిలోని సోలిపూర్ చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తెల్లవారుజాము నుంచి భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. భజన భక్త బృందం సభ్యుల ఆధ్వర్యంలో స్వామివారి పల్లకి సేవ వైభవంగా నిర్వహించారు. శ్రీ ఆంజనేయస్వామి విగ్రహాన్ని పల్లకిలో మోస్తూ శ్రీరామ జయరామ, జయ జయ రామ నినాదాలతో ఆట పాటలతో, భజనలతో భక్తులు పెద్ద ఎత్తున ఊరేగింపు నిర్వహించారు. భక్తి పాటలు భజనలతో ఆలయంలో శ్రీ రామ నామస్మరణతో మార్మోగింది. ఆలయ ప్రధాన అర్చకులు రఘుపతిరావు, రాఘవేంద్ర చార్య, అర్చకులు కృష్ణ, ప్రమోద్, సునీల్ పంతులు ఆధ్వర్యంలో భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం రియల్ ఎస్టేట్ మిత్ర బృందం సభ్యులు డి శంకర్, అన్నారం రవి కుమార్ గౌడ్ ,చందు గౌడ్, లక్ష్మణ్ నాయక్ చౌహాన్, సిటీ కేబుల్ రవి, ఏ హనుమంత్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, శ్రీశైలం తదితరులు దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదానం చేసిన రియల్ ఎస్టేట్ మిత్రబృందం సభ్యులను దేవాలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుమార్ గౌడ్, జి.వసంతరావు, అన్నారం రఘు గౌడ్, గడ్డమీద రమేష్ ముదిరాజ్, శంకర్ గౌడ్, కిషన్ నాయక్, రాఘవేందర్, నారాయణ, వీర్లపల్లి కృష్ణయ్య, లక్ష్మీకాంత్ రెడ్డి, కృష్ణ చారి, శంకరయ్య, వీఆర్వో బచ్చన్న, సుప్ప కృష్ణయ్య, యాదగిరి, పి.ప్రవీణ్ గౌడ్, పద్మా వెంకటేష్, గోరియా నాయక్, కొత్త సత్తయ్య గౌడ్, శ్రీనివాస్, రమేష్, రవి, సుధాకర్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, రవీందర్, మాజీ వార్డు సభ్యులు సింగపాగ లక్ష్మయ్య, భజన భక్త బృందం, మహిళలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## విద్య హక్కు చట్టం పకడ్బందీగా అమలు చేయాలి

– బీసీ నాయకుడు పోగుల సైదులు గౌడ్

మిర్యాలగూడ, జూన్ 14,(ప్రజాజ్యోతి): గతంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విద్య హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు పోగుల సైదులు గౌడ్ డిమాండ్ చేశారు. శనివారం స్థానికంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 2025-26 విద్యా సంవత్సరం నకు గాను విద్యాసంస్థలు పునః ప్రారంభం అయ్యాయని, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు,



సాంఘిక సంక్షేమ హాస్టల్ లలో ముఖ్యంగా బాలికల వసతి గృహాలలో పూర్తి సౌకర్యాలు లేకపోగా, అరకొర వసతులు ఉన్నాయన్నారు.జిల్లా విద్యాశాఖ అధికారులు దృష్టి సారించి అన్ని వసతులు కల్పించాలన్నారు. జిల్లాలలో కార్పొరేట్ విద్యాసంస్థలు నిబంధనలకు విరుద్ధంగా విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. అటువంటి విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. గత ప్రభుత్వంలో పెండింగ్లో ఉన్నటువంటి ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి సరికొండ రామకృష్ణంరాజు , రాష్ట్ర కార్యదర్శి కర్నాటి శివరామకృష్ణ, యువజన సంక్షేమ సంఘం మిర్యాలగూడ నియోజకవర్గం అధ్యక్షుడు రామరాజు యాదవ్ మండల అధ్యక్షుడు నరేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న మిత్రుడికి 1,45,000 ఆర్థిక సహాయం అందజేత

కోదాడ టౌన్, జూన్ 14 ( ప్రజా జ్యోతి): కోదాడ మండల పరిధిలోని కాపుగల్లు గ్రామానికి చెందిన ఎల్ఐసి ఏజెంట్ మాధవరపు బ్రహ్మం గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతూ వైద్యం



చేయించుకునేందుకు ఆర్థిక స్థోమత లేకపోవడంతో తోటి ఎల్ఐసి ఏజెంట్లు, సంస్థ ఉద్యోగులు, సిబ్బంది అంతా కలిసి 1,45,000 రూపాయల ఆర్థిక సహాయం అందజేసి అండగా నిలిచారు. శనివారం కాపుగల్లు గ్రామంలోని బ్రహ్మం నివాసానికి లియాఫీ సంఘం అధ్యక్షులు కంజుల మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో సేకరించిన సొమ్మును అతనికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి వట్టికూటి మల్లేష్, కోశాధికారి సొందుమియా, బ్రాంచ్ మేనేజర్ రమేష్ రెడ్డి, ఏబీఎమ్ రాము, కన్నయ్య, సైదా, ఏడుకొండలు, సుబ్రహ్మణ్యం, రామారావు, వీరారెడ్డి, రాఘవయ్య తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ నాన్న ఫౌండేషన్ సేవలు అభినందనీయం

నిడమనూరు, జూన్ 14(ప్రజాజ్యోతి): అమ్మ నాన్న ఫౌండేషన్ సేవలు అభినందనీయమని జిల్లా మిల్లర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు చిట్టిప్రోలు యాదగిరి అన్నారు.నిడమనూరు మండలం బంకాపురం గ్రామంలో 74 రోజులుగా మజ్జిగ పంపిణీ చేసిన దాతలకు శనివారం సన్మానం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచి లక్ష్యంతో ఫౌండేషన్ చైర్మన్ పేలపూడి బాలకృష్ణ ఫౌండేషన్ ద్వారా మజ్జిగ పంపిణీ ,నిరుపేదలకు వైద్య ఖర్చులు ,చదువుల నిమిత్తం సహాయం ,ఆడపిల్లల పెళ్లిళ్లకు ఆర్థిక సహాయం చేస్తూ





పలువురికి ఆదర్శంగా ఈ ఫౌండేషన్ సేవలు నిలుపుటం అభినందనీయమన్నారు. అదేవిధంగా బంకాపురం గ్రామానికి చెందిన బాలికలు నిడమనూరు మోడల్ స్కూల్లో పది ఫలితాలలో ఫస్ట్ ర్యాంక్ సాధించిన బండారు పూజిత, హైస్కూల్లో ఫస్ట్ ర్యాంక్ సాధించిన బూడిద కీర్తన, గురుకుల కళాశాలలో చదివి సెకండ్ ఇయర్ లో 980 మార్కులు సాధించిన బుషి పావనీ లకు ఒక్కొక్కరికి రూ.10వేల చొప్పున భవిష్యత్తు చదువుల నిమిత్తం నగదు ప్రోత్సహం అందజేయడం జరిగింది. మజ్జిగ పంపిణీ చేసిన వికలాంగునికి ఉపాధి చూపి అతనికి పారితోషికం అందజేశారు. అనంతరం మజ్జిగ పంపిణీ దాతలను ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ పేలపూడి బాలకృష్ణ ,మాజీ సింగిల్ విండో చైర్మన్ రాయపాటి పేరయ్య, మాజీ మార్కెట్ డైరెక్టర్ చిరుమామిళ్ల శ్రీనివాసరావు, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేష్, ఫౌండేషన్ కార్యదర్శి గుండం రాజు వెంకటేశ్వరరావు , గుండా లింగయ్య, బండారు రామయ్య, సత్యనారాయణ ,తదితరులు, పాల్గొన్నారు.

## ఎస్సీ బాలుర గురుకులంలో స్టాఫ్ నర్స్ పోస్ట్ కు దరఖాస్తు చేసుకోండి

– ప్రిన్సిపాల్ కృష్ణా నాయక్



మిర్యాలగూడ, జూన్ 14,( ప్రజాజ్యోతి ): పట్టణంలోని సాంఘిక సంక్షేమ బాలుర ( జూనియర్ కాలేజ్ ) గురుకులంలో ఖాళీగా ఉన్న స్టాఫ్ నర్స్ పోస్ట్ కు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ కృష్ణ నాయక్ తెలిపారు. శనివారం స్థానికంగా మాట్లాడుతూ బీఎస్సీ నర్సింగ్ చేసిన వాళ్ళు ఈ పోస్ట్ కు అర్హులని అన్నారు. అర్హత, ఆసక్తి కలిగిన అభ్యర్థులు నేరుగా పట్టణంలోని ఖలీల్ దాబా వద్ద ఉన్న గురుకుల కాలేజీలో సంప్రదించాలని కోరారు.

# దాబాలు, హొటల్స్ వద్ద అసాంఘిక కార్యక్రమాలు చేపడితే చర్యలు తప్పవు

**జిల్లాలో హైవేల పైన ఉన్న హొటల్స్, దాబాలు, రెస్టారెంట్ల యజమానులు పోలీసు వారి సూచనలు, నిబంధనలు పాటించాలి**

**జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్.. నేర నియంత్రణకు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి**

**హైవే పై హొటల్స్, దాబాలు వద్ద ప్రమాదాలు జరగకుండా తగు నివారణ చర్యలు తీసుకోవాలి**

నల్గొండ, జూన్ 14(ప్రజా జ్యోతి): జిల్లాలో హైవేల పైన ఉన్నటువంటి



హొటల్స్, దాబాలు, రెస్టారెంట్లలో అసాంఘిక కార్యక్రమాలు, ప్రమాదాల నివారణ, నేర నియంత్రణకు పోలీసు వారి సూచనలు, నిబంధనలు పాటించాలని జిల్లా ఎస్పీ అన్నారు. రెస్టారెంట్ల నిర్వహకుల యజమానులతో నిర్వహించిన సమావేశంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. హైవే పైన ఉన్నటువంటి అన్ని దాబాలు, హొటల్స్లో వారికి ఎదురయ్యే సమస్యల గురించి అడిగి తెలుసుకొని ప్రతి హొటల్, దాబాలో కచ్చితంగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని, ఏదైనా దొంగతనాలు, నేరాలు జరిగినప్పుడు నిందితులను గుర్తించడంలో సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయని సీసీ కెమెరాల ప్రాముఖ్యతను వివరించారు. అలాగే హొటల్స్, దాబాలు వద్ద వాహనదారులు ఆగే సమయంలో అధిక ప్రమాదాలు జరుగుతున్నాయని, వాటి నియంత్రణకు హైవే పైన వాహనాలు నిలపకుండా, హొటల్స్ వద్ద సరైన పార్కింగ్ ఉండే విధంగా ఏర్పాటు చేసుకోవాలని, రాంగ్ రూట్ ప్రయాణ నియంత్రణకు సంబంధిత హొటల్స్ వద్ద సెక్యూరిటీ ఏర్పాటు చేసుకోని, వాహనదారులకు తగు సూచనలు తెలియజేయాలని సూచించారు. దాబాలు వద్దకు ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి పోయే వాహనదారుల వివరాలు తీసుకుని సంబంధిత పోలీస్ స్టేషన్ ప్రతి రోజు తెలియజేయాలని అన్నారు. దాబాలు, హొటల్స్లో మద్యం, గంజా విక్రయించడం, సేవించడం వంటి



అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తే చర్యలు తప్పవని అన్నారు. ప్రతి హొటల్, దాబాలో మద్యం సేవించరాదని హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ఎవరైనా ఇతర ప్రాంతాల నుంచి మద్యం గంజా ఇతర మత్తు పదార్థాలు తీసుకొని వచ్చి సేవిస్తే సంబంధిత పోలీస్ స్టేషన్ కి గాని డయల్ 100 కి సమాచారం అందిస్తే తక్షణ చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రమేష్,నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి, టూ టౌన్ సిఐ రాఘవరావు, యస్పి సీఐ రాము,యస్.ఐ సైదులు, హొటల్స్ యజమానులు తదితరులు పాల్గొన్నారు.

## "రైతు నేస్తం" కార్యక్రమాన్ని రైతులందరూ వీక్షించి సద్వినియోగం చేసుకునే విధంగా రైతు వేదికలలో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలి: జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ జూన్ 14(ప్రజాజ్యోతి ప్రతినిధి): ఆధునిక పంటల సాగు, పంటల యాజమాన్య పద్ధతులు, నూతన సాంకేతికత ద్వారా వ్యవసాయ సాగు, తదితర అంశాలపై వ్యవసాయ శాస్త్రవేత్తలు రైతులకు ఎప్పటికప్పుడు అందించే సూచనలు, సలహాలు, రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అమలు చేస్తున్న రైతు సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై రైతులకు తెలియజేసేందుకు గాను ఈనెల 16 న రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం నుండి "రైతు నేస్తం" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి హాజరుకానున్న "రైతు నేస్తం" కార్యక్రమాన్ని జిల్లాలోని రైతులందరూ వీక్షించి సద్వినియోగం చేసుకునే విధంగా రైతు వేదికలలో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. శనివారం ఆమె రైతు నేస్తం కార్యక్రమం ఏర్పాట్ల విషయమై వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. నల్గొండ జిల్లాలో 140 రైతు వేదికలు ఉండగా, ప్రస్తుతం 32 రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ విధానం అందుబాటులో ఉందని, ఈనెల 16 న మరో 62 రైతు వేదికలలో వీడియో కాన్ఫరెన్స్ విధానం ప్రారంభం కానుందని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి "రైతు నేస్తం" ద్వారా అందించే సూచనలు, సలహాలను



రైతులందరూ విని సద్వినియోగం చేసుకునే విధంగా రైతు వేదికలలో వీడియో కాన్ఫరెన్స్ సిస్టం తోపాటు, అవసరమైన పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ ను ఏర్పాటు చేయాలని, మధ్యాహ్నం 3 గంటల వరకు ఆయా రైతు వేదికల పరిధిలోని రైతులు కనీసం 250 మంది సిద్ధంగా ఉండేలా జిల్లా వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి రైతు వేదికను పండగ వాతావరణంలో మామిడి తోరణాలు , కొబ్బరి ఆకులు, పూలతో అలంకరించాలని చెప్పారు .రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని ఏ రైతు వేదిక లో ఉన్న రైతులతోనైనా ముఖాముఖి మాట్లాడే అవకాశం ఉన్నందున ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూసుకోవాలని చెప్పారు. ప్రతి రైతు వేదికలో తప్పనిసరిగా మండల స్థాయి అధికారి హాజరుకావాలని, జిల్లా వ్యవసాయ అధికారి, సంబంధిత మండల ప్రత్యేక అధికారులతో కలిసి ముందే ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు. తహసిల్దార్, ఎంపీడీవో, మండల వ్యవసాయ, మండల విద్యాధికారులు అందుబాటులో ఉండాలని చెప్పారు. అదనపు కలెక్టర్ లు, ఆర్డీవోలు, వారికి అందుబాటులో ఉన్న రైతు వేదిక లో "రైతు నేస్తం" కార్యక్రమానికి హాజరు కావాలని, తను ఒక రైతు వేదికలో హాజరవుతానని కలెక్టర్ తెలిపారు. "రైతు నేస్తం" కార్యక్రమానికి స్థానిక ప్రజా ప్రతినిధులు ఆహ్వానించాలని చెప్పారు. రైతులు 16 న నిర్వహించే "రైతు నేస్తం" కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.

## పద్మ పురస్కారాలకు అర్హులైన వారి నుండి ఆన్లైన్లో దరఖాస్తులు ఆహ్వానం

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ జూన్ 14(ప్రజాజ్యోతి ప్రతినిధి): కేంద్ర ప్రభుత్వం ఇచ్చే అత్యున్నత పురస్కారాలైన పద్మ పురస్కారాలకు అర్హులైన వారి నుండి ఆన్లైన్లో దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఒక ప్రకటనలో తెలిపారు. పద్మశ్రీ, పద్మ భూషణ్, పద్మ విభూషణ్ అవార్డులు భారతదేశంలో అత్యున్నత పౌర పురస్కారాలలో ఒకటని, ఈ అవార్డులను 1954



సంవత్సరంలో ప్రారంభించడం జరిగిందని, ఈ పురస్కారాలను ప్రతి సంవత్సరం గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రకటిస్తారని కలెక్టర్ తెలిపారు. కళలు, సాహిత్యం ,విద్య, క్రీడలు, వైద్యం, సామాజిక సేవ, సైన్స్, ఇంజనీరింగ్, పబ్లిక్ అఫైర్స్, సివిల్ సర్వీస్, వాణిజ్యం మరియు పరిశ్రమలు మొదలైన రంగాలలో విశిష్ట సేవలు అందించి విజయాలు సాధించిన వారికి ఈ అవార్డులు ఇస్తారని ఆమె తెలిపారు. జాతి, వృత్తి, లింగ బేధం లేకుండా అందరూ ఈ అవార్డులకు అర్హులని, 2026 సంవత్సరానికి ఇచ్చే ఈ పద్మ అవార్డుల కోసం నామినేషన్లు/సిఫార్సులను రాష్ట్రపతి పురస్కార్ పోర్టల్ https://awards.gov.in ద్వారా స్వీకరించబడతాయని వెల్లడించారు. నామినేషన్లను జూలై 31, 2025 లోగా పైన పేర్కొన్న పోర్టల్లో అందుబాటులో ఉన్న ఫార్మాట్లో, గరిష్టంగా 800 పదాలకు మించకుండా వివరణాత్మక కథనం రూపంలో పంపించాలని తెలిపారు. అవార్డ్ కు ప్రతిపాదిస్తున్న వ్యక్తి యొక్క విశిష్టమైన మరియు అత్యుత్తమ సేవ/కృషిని స్పష్టంగా తెలియజేయాలని, ఆన్లైన్లో నామినేషన్లు పంపడానికి అవసరమైన సూచనలు https://awards.gov.in పోర్టల్లో అందుబాటులో ఉన్నాయని, అలాగే నియమ నిబంధనలు పద్మ అవార్డుల వెబ్సైట్:https://padmaawards.gov.in లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. నామినేషన్ల ఖరారు సమయంలో ప్రతిపాదిత వ్యక్తులు జీవితకాలం పాటు చేసిన కృషికి అత్యంత ప్రశంసనీయులని నిర్ధారించే అంశాలు, సమాజానికి వారి సేవ మరియు సాధనలలోని గొప్పతనం పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

పద్మ అవార్డు దేశంలో రెండవ అత్యున్నత పౌర పురస్కారం అయినందున రాష్ట్ర లేదా జాతీయ స్థాయిలో లేదా వారి సంబంధిత రంగంలో ఇప్పటికే ఏదైనా అవార్డు పొందిన వ్యక్తిని కూడా పరిగణనలోకి తీసుకోవడంజరుగుతుందని, సమాజంలోని బలహీన వర్గాలైన మహిళలు, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, దివ్యాంగులు మొదలైన వారిలో ప్రతిభావంతులను గుర్తించడానికి ఇది ఒక మంచి అవకాశం అని పేర్కొన్నారు. డాక్టర్లు శాస్త్రవేత్తలు మినహా ప్రభుత్వ ఉద్యోగులు, ప్రభుత్వ రంగ సంస్థలలో పనిచేసే వారు పద్మ అవార్డులకు అర్హులు కారని తెలిపారు. జిల్లాలో పైన పేర్కొన్న రంగాలలో అత్యున్నత, విశిష్ట సేవలు అందించిన వారు జూలై 31 ,2025 లోగా రాష్ట్రపతి పురస్కార్ పోర్టల్ https://awards.gov.in ద్వారా పద్మ పురస్కారాలకు దరఖాస్తు చేసుకోవాలని, ముఖ్యంగా మహిళలు, షెడ్యూల్డ్ కులాలు, తెగలు, దివ్యాంగుల లో ప్రతిభావంతులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

## రాంబాబు మరణం కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటు

బత్తినేని హనుమంతరావు

కోదాడ టౌన్, జూన్ 14 (ప్రజా జ్యోతి): కోదాడ మున్సిపల్ పరిధిలోని తమ్మర బండపాలెం గ్రామానికి చెందిన కమ్యూనిస్టు పార్టీ నాయకులు రాయపూడి రాంబాబు మరణం గ్రామ శాఖ పార్టీకి తీరని లోటనిఈ సిపిఐ కోదాడ మండల కార్యదర్శి బత్తినేని హనుమంతరావు, గ్రామ శాఖ కార్యదర్శి మాతంగి ప్రసాదు, ఎఐటియుసి ప్రాంతీయ నాయకులు పోతురాజు సత్యనారాయణలు అన్నారు రాంబాబు శుక్రవారం అకాల మరణం చెందటంతో శనివారం కమ్యూనిస్టు పార్టీ నాయకులు మృతుని నివాస గృహానికి వెళ్లి మృతుని పార్థివదేహంపై ఎర్రజెండా కప్పి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాంబాబు కుటుంబం అంతా కమ్యూనిస్టు పార్టీలో పని చేస్తూ పార్టీ నియమ నిబంధనలు కట్టుబడి గ్రామంలో పార్టీ బలోపేతానికి కృషి చేసారని తెలిపారు మృతుడు రాంబాబు తల్లి రాయపూడి జానమ్మ గతంలో గ్రామపంచాయతీ ఎన్నికల్లో కమ్యూనిస్టు పార్టీ తరపున వార్డు నెంబర్ గా గెలిచారని గుర్తు చేశారు రాంబాబు



కుటుంబానికి కమ్యూనిస్టు పార్టీ అన్నివేళలా అండదండలుగా ఉండి ఆదుకుంటామని తెలిపారు అనంతరం కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు ఈ కార్యక్రమంలో కమ్యూనిస్టు పార్టీ నాయకులు గొటేముక్కల కోటి నారాయణ ,పసుపులేటి గోవిందరావు, అల్వాల్ పురం గ్రామ శాఖ కార్యదర్శి నగేష్ కొండా కోటేశ్వరరావు, నిడిగొండ రామకృష్ణ ,మాతంగి రమేష్ ,బంక వెంకటరత్నం మాతంగి సురేష్ , ఫాస్తం సుందరయ్య, నిడిగొండ రాంబాబు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నా రూటు.. సపరేటు... అంటున్న ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

పారిశుద్ధ్య కార్మికుడి అవతారమెత్తి... ఆటోలో చెత్త సేకరణ

మురికి కాలువలు శుభ్రం చేస్తూ... సమస్యలపై ఆరా

మిర్యాలగూడ, జూన్ 14,( ప్రజాజ్యోతి ): గిదేందిరయ్యా ఈ ఎమ్మెల్యే... ఎప్పుడు అభివృద్ధి అంటాడు... ఎమ్మెల్యే అంటే ఎట్లుండాలే... ఇస్త్రీ నలగని ఖద్దర్ బట్టలు వేసి... పెద్దపెద్ద



వాహనాలలో... మంది మార్బలంతో హల్ చల్ చేయాలా...! అధికారులనుబెదిరించాలా... అందిన కాడికి నిధులు కాజేయాలా... కానీ గీ ఎమ్మెల్యే ఏంది నియోజకవర్గం అభివృద్ధి అంటాడు... పేదల సంక్షేమం అంటాడు... బడులుబాగుండాలంటాడు..పేదలకు వైద్యం అందాలంటాడు... ఏదేమైనా ఇలాంటి ఎమ్మెల్యే ఉండాలా... పది కాలాలు సల్లంగా..! అంటున్నారు నియోజకవర్గం ప్రజలు... నా రూటు.. సపరేటు అంటున్న ఎమ్మెల్యే మరెవరో కాదు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్). శనివారం తెల్లవారుజామున మున్సిపాలిటీకి చేరుకొని పారిశుద్ధ్య కార్మికులను కలుసుకున్నారు. వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తానూ కాఖీ బట్టలు ధరించి, కార్మికులతో కలిసి వాడవాడల తిరిగి పరిశీలించారు. స్వయంగా చెత్త వాహనం నడుపుతూ గాంధీనగర్ ఇల్లుల్లిళ్ళు తిరిగి చెత్త సేకరించారు. అనంతరం పట్టణంలోని గణేష్ మార్కెట్ తో పాటు పలువాడల్లో కాలినడకన వెళ్లి పరిశీలించారు. మురికి కాలువలు శుభ్రం చేశారు. కార్మికులతో పాటు టీ స్టాల్ వద్ద టీ తాగుతూ తాను ఎమ్మెల్యే అన్న సంగతే మరిచిపోయి వారితోమమేకమైపోయారు. ఎమ్మెల్యే తీరుకు ముగ్దులైపోయారు. అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ పారిశుద్ధ్య కార్మికులతో మాట్లాడుతూ రాష్ట్రంలోనే అత్యంత పరిశుభ్ర పట్టణంగా మిర్యాలగూడను తీర్చేదిద్దేందుకు తనతో పాటు అందరూ కృషి చేయాలన్నారు. పారిశుద్ధ్య విషయంలో బాధ్యతగా పని చేయలేము అనుకున్న వారు విధులనుండి తప్పుకోవాలన్నారు. బాధ్యతగా పనిచేసే కార్మికులకు ఎప్పుడు తాను అండగా ఉంటానని, కావలసిన సదుపాయాలు ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. మిర్యాలగూడ ను స్వచ్ఛ పట్టణంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. సామాజిక కార్యకర్తగా ప్రస్తావన మొదలుపెట్టి ప్రజల ఆదరణతో అత్యంత మెజారిటీతో గెలుపొందిన ఎమ్మెల్యే బిఎల్ఆర్ మొదటినుండి తన నిరాడంబరతను కొనసాగిస్తున్నాడు. మొన్నటి శాసనసభ ఎన్నికల్లో పోటీ చేసిగెలుపొందారు.అందరిలా కాకుండా..అందరికీ భిన్నంగా సదాసీదాగా ఉంటూ తన ప్రత్యేకతను చాటుకుంటున్నారు. గతంలోనూ పలు సందర్భా లలో ప్రజలు,కార్యకర్తలు, పారిశుద్ధ్య కార్మికులతో కలిసి నేల మీద కూర్చొని భోజనం చేస్తూ పట్టణ పరిశుభ్రత,వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు.కాలినడకన ఆర్టీసీ బస్టాండ్,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను పరిశీలించారు.అలాగే తాను ఎమ్మెల్యేగా గెలవగానే ప్రభుత్వ ఆసుపత్రులు,ప్రభుత్వ పాఠశాలలు హాస్టల్స్ ను తనిఖీలు చేసి నాణ్యమైనవైద్యం,ఆహారం అందేలా చర్యలు తీసుకున్నారు.ఇలా అందరికీ భిన్నంగా సాదాసీదాగా వ్యవహరిస్తున్న ఈ ఎమ్మెల్యేను చూసిన వారు ఆయన రూటే సపరేటు అంటున్నారు..హర్షిస్తున్నారు.

## రక్తదానం ప్రాణదానంతో సమానం

**రక్తదానంతో ప్రాణాలు కాపాడుదాం**

**స్వర్ణ భారతి ట్రస్ట్ అధ్యక్షులు నీలా సత్యనారాయణ**

కోదాడ టౌన్, జూన్ 14 ( ప్రజా జ్యోతి): ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని ఆదుకునేందుకు రక్త దాతలు



ముందుకు వచ్చి ప్రాణదాతలుగా నిలవాలని స్వర్ణ భారతి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు నీల సత్యనారాయణ అన్నారు. శనివారం ప్రపంచ రక్త దాతల దినోత్సవం సందర్భంగా కోదాడ పట్టణంలోని స్థానిక తిరుమల హాస్పిటల్ బ్లడ్ బ్యాంకులో రక్తదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్యంగా ఉన్నవారు రక్తదానం చేయడంతో ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని కాపాడిన వారము అవుతామని యువతీ యువకులు రక్తదానం చేసేందుకు తప్పక ముందుకు రావాలన్నారు. అనంతరం ఆపదలో ఉన్నవారికి అత్యధిక సార్లు రక్తం అందించి ప్రాణదాతలుగా నిలిచిన షేక్ నజీర్, ఓరుగంటి కిట్టులను శాలువా, మెమెంటో, ప్రశంసా పత్రాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్వర్ణ భారతి ట్రస్ట్ అధ్యక్షులు నీల సత్యనారాయణ, పైడిమర్రి వెంకటనారాయణ, ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చారు గండ్ల రాజశేఖర్, ఉపాధ్యక్షులు కాటేపల్లి నరసింహారావు, పత్తి నరేందర్, వెంపటి వెంకటరమణ, రామ్మూర్తి, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 14.** ఇటీవల టీపీసీసీ ప్రధాన కార్యదర్శిగా నియామకం ఆయిన గడ్డం చంద్రశేఖర్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి కి పుష్పగుచ్చం అందించారు. తనకు టీపీసీసీ ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు సీఎం రేవంత్ రెడ్డి కి ధన్యవాదములు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్ళాలని సీఎం కోరినట్లు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. కామారెడ్డిలో పార్టీ పరిస్థితిని సీఎం అడిగి తెల్సుకున్నారని తెలిపారు. కామారెడ్డి అభివృద్ధికి ప్రత్యేక నిధులు ఇవ్వాలని కోరగా, సీఎం సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.



## పద్మశాలి సంఘం శిక్షణ సమితి ఆధ్వర్యంలో నోటుబుక్స్ పంపిణీ

- సంఘం అధ్యక్షుడు దోమల శ్రీధర్



**రామారెడ్డి జూన్ 14 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలో గల పద్మశాలి సంఘం కుల బంధువుల విద్యార్థిని విద్యార్థులకు ఎల్కేజీ నుండి 12వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు శిక్షణ సమితి ఆధ్వర్యంలో సంఘం అధ్యక్షుడు దోమల శ్రీధర్, శిక్షణ సమితి అధ్యక్షులు ఎల్లగొండ సంతు నోటుబుక్కులు పంపిణీ చేయడం జరిగింది. సంఘ అధ్యక్షులు దోమల శ్రీధర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం పద్మశాలి విద్యార్థిని విద్యార్థులకు శిక్షణ సమితి ఆధ్వర్యంలో నోటుబుక్కులు పంపిణీ చేయడం జరుగుతుంది. అదేవిధంగా పదవ తరగతిలో మొదటి, రెండవ ర్యాంకు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు శిక్షణ సమితి ఆధ్వర్యంలో వెండి మెడల్స్ ను కూడా అందించడం జరుగుతుంది. కాబట్టి పద్మశాలి విద్యార్థిని విద్యార్థులు మంచి ప్రతిభ చూపి రామారెడ్డి పద్మశాలి సంఘం కు మంచి పేరు తీసుకురావాలని తెలుపడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి సంఘ అధ్యక్షుడు దోమల శ్రీధర్, సెక్రటరీ సుప్పని రవి, శిక్షణ సమితి అధ్యక్షుడు ఎల్లగొండ సంతు, కార్యదర్శి మాదాసి శ్రీనివాస్, సంఘ ఉపాధ్యక్షులు కాముని కృష్ణ,కోశాధికారి భూపతి శ్రీనివాస్, ఆడిటర్ దుర్గాప్రసాద్ సభ్యులు అల్లం మధు,చుక్క పురం గణేష్, మరియు సంఘసభ్యులు బత్తినీ గంగరాజు, సిరిపురం రాజేందర్, యూత్ అధ్యక్షుడు భూపతి నాగరాజ్ ,దొడ్ల స్వామి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

### 11 సంవత్సరాలుగా ఒక్క రోజు కూడా

## సెలవు తీసుకోని నాయకుడు మోదీ

- అన్నదాతలకు అండగా నరేంద్ర మోదీ ప్రభుత్వం
- ట్రిపుల్ తలాక్ రద్దు, వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు, ఆర్టికల్ 370 రద్దు వంటి అంశాలు బీజేపీ విజయాలు
- రక్షణ వ్యవస్థ కట్టుదిట్టం చేయడంలో మోదీ ప్రభుత్వం సఫలం అయ్యింది
- కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి





**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 14.** కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రధాని పదవి చేపట్టి 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా భారతీయ జనతా పార్టీ కామారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో బీజేపీ జిల్లా కార్యాలయంలో గత 11 సంవత్సరాలుగా మోదీ ప్రభుత్వం సాధించిన విజయాలపై ఫోటో ప్రదర్శన(ఎగ్జిబిషన్) ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి ఈ ప్రదర్శన నని రిబ్బన్ కత్తిరించి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా మోదీ ప్రభుత్వం 11 సంవత్సరాలు సాధించిన విజయాలపై ముద్రించిన కరపత్రాన్ని విడుదల చేయటం జరిగింది. అనంతరం వికసిత భారత్ - 2047 లక్ష్యంపై బిజెపి కార్యకర్తలు ప్రతిజ్ఞ చేయటం జరిగింది. ఈ సందర్భంగా కాటిపల్లి వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ 11 సంవత్సరాలుగా ఒక్క రోజు కూడా సెలవు తీసుకొని నాయకుడు మోదీ అని నిరంతరం దేశ అభివృద్ధికి పాటు పడుతున్న వ్యక్తి అని అన్నారు. అన్నదాతలకు అండగా నరేంద్ర మోదీ ప్రభుత్వం ఎప్పుడూ ఉంటుందని అన్నారు. ట్రిపుల్ తలాక్ రద్దు, వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు, ఆర్టికల్ 370 రద్దు వంటి సాహసోపేత నిర్ణయాలు నరేంద్ర మోదీ సొంతం అని అన్నారు. రక్షణ వ్యవస్థ కట్టుదిట్టం చేయడంలో మోదీ ప్రభుత్వం సఫలం అయ్యిందనీ అన్నారు.

## దొంగతనానికి పాల్పడిన నిందితుడి అరెస్టు




**ఎల్లారెడ్డి జూన్- 14(ప్రజా జ్యోతి)** దొంగతనానికి పాల్పడిన వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్ కు పంపించినట్లు ఎల్లారెడ్డి ఎస్ఐ బొజ్జ మహేష్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 11వ తేదీన ఎల్లారెడ్డిలోని ముద్రకోల సత్యంకు చెందిన కిరాణా షాప్ పైన గోదాములోని షట్టర్ తాళాలు పగలగొట్టి లోపల ఉన్న కిరాణా వస్తువులను దొంగతనం చేసిన సంఘటనపై ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్లో బాధితుడు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తులో భాగంగా, శనివారం ఉదయం 10 గంటల సమయంలో ఎస్ఐ ఎల్లారెడ్డి బొజ్జ మహేష్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా ఆ సమయంలో, ఒక వ్యక్తి అనుమానాస్పదంగా పారిపోవడానికి ప్రయత్నించగా అతన్ని అదుపులోకి తీసుకొని విచారించగా, తన పేరు కోడెనోళ్ల రాజు, తండ్రి పేరు లక్ష్మయ్య, నివాసం భిక్కనూర్ గ్రామం అని చెప్పాడన్నారు. అతను చేసిన పనిని ఒప్పుకున్నాడు 11వ తేదీ రాత్రి 11:30 గంటలకు ఎల్లారెడ్డి బస్టాండ్ పక్కన ఉన్న సత్యం కిరాణా షాప్ పైన గల గోదాములోకి రాయితో తాళాలు పగలగొట్టి ప్రవేశించి కిరాణా వస్తువులను దొంగలించినట్లు నిందితుడు రాజు ఒప్పుకున్నట్లు తెలిపారు.నిందితుడి వద్ద నుండి దొంగతనానికి సంబంధించిన వస్తువులు స్వాధీనం చేసుకుని అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించబడినట్లు ఎస్ఐ ఎల్లారెడ్డి బొజ్జ మహేష్ తెలిపారు.

# కామారెడ్డి జిల్లా రక్తదాతల సేవలు అభినందనీయం

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి డా సిహెచ్ విఆర్ఆర్ వరప్రసాద్




**కామారెడ్డి ప్రజాజ్యోతి టౌన్ జూన్ 14.** ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జూనియర్ మరియు యూత్ విభాగం ఆధ్వర్యంలో ఆర్కే డిగ్రీ మరియు పీజీ కళాశాలలో నిర్వహించిన ఉత్తమ రక్తదాతల పురస్కారాల అభినందన,సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన జిల్లా ప్రధాన న్యాయమూర్తికి ఆర్కే ఎన్ సిసి విద్యార్థులు గౌరవ వందనంతో స్వాగతం పలకడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సిహెచ్ వి ఆర్ ఆర్ వరప్రసాద్,జిల్లా న్యాయ సేవాధికారిత సంస్థ కార్యదర్శి నాగరాణిలు మాట్లాడుతూ కామారెడ్డి రక్తదాతలు చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని,17 సంవత్సరాల నుండి రక్తదాన కార్యక్రమాలు నిర్వహిస్తూ,తక్కువ సమయంలోనే తలసేమియా చిన్నారుల కోసం మూడు వేల యూనిట్ల రక్తాన్ని సేకరించడం సామాన్యమైన విషయం కాదని ఆపదలో ఉన్న వారికి సకాలంలో రక్తాన్ని అందజేస్తూ చిన్నారుల కోసం మెగా రక్తదాన శిబిరాలను నిర్వహిస్తున్న డాక్టర్ బాలు ను ప్రత్యేకంగా అభినందించడం జరిగింది.రక్తదానం చేయడానికి యువత ముందుకు రావాలని,రక్తదానం పట్ల ఉన్న అపోహలను విడనాడాలని అన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రముఖ సామాజిక సేవకులు సర్వ్ నీడి స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు గౌతమ్ మాట్లాడుతూ రక్తదానం చేయాలంటే మంచి మనసు ఉ ఒడాలని,మానవత్వం ఉన్న వ్యక్తులు మాత్రమే రక్తదానానికి ముందుకు వస్తారని అలాంటి రక్తదాతలకు కామారెడ్డి జిల్లాలో కొదవలేదని అన్నారు.రక్తదాన శిబిరాలను నిర్వహిస్తున్నందుకు కామారెడ్డి రక్తదాతల సమూహ సభ్యులందరికీ అభినందనలు తెలియజేశారు.సంవత్సర కాలంలో మూడు నుండి నాలుగు సార్లు రక్తదానం చేసిన 24 మందికి పురస్కారాలను అందజేయడం జరిగింది. కార్యక్రమంలో ఆర్కే విద్యాసంస్థల సీఈవో జైపాల్ రెడ్డి, కామారెడ్డి బార్ అసోసియేషన్ అధ్యక్షులు నంద రమేష్,కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్,ఉ పాధ్యక్షులు వెంకటరమణ,డీన్ నవీన్, ప్రిన్సిపాల్ లు గోవర్ధన్ రెడ్డి,శంకర్,మోతే రాజిరెడ్డి,శివకృష్ణ,అంజల్ రెడ్డి అవార్డు గ్రహీతలు పాల్గొనడం జరిగింది.

## బస్సుల వివరాలు ఫోన్ తెలుసుకోండి ఇలా!



**నిజామాబాద్:** టీజీఎస్ఆర్టీసీ బస్సుల బయలుదేరు సమయాలు, చార్జీల వివరాలు తెలుసుకోవడానికి ఇకపై బస్సు స్టాండ్ కు వెళ్లాల్సిన అవసరం లేదు. నిజామాబాద్ రీజియన్‌లోని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్, బాన్సువాడ, కామారెడ్డి డిపోల నుంచి బయలుదేరు బస్సుల సమయాలు, ఛార్జీల సమాచారం కోసం ప్రయాణికులు ఫోన్ ద్వార నే సంబంధిత డిపోలను సంప్రదించవచ్చు. ఈ సౌకర్యాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకుని సురక్షితంగా ప్రయాణించాలనీ టీజీఎస్ఆర్టీసీ నిజామాబాద్ రీజినల్ మేనేజర్ శ్రీమతి టి. జోస్నా సూచించారు.

- నిజామాబాద్ - 9959226022 - ఆర్మూర్ - 7382843133
- బోధన్ - 9849500725 - బాన్సువాడ - 9491105706
- కామారెడ్డి - 7382843747

### వీర శైవ లింగాయత్ లింగ బలిజ

## సంఘం జిల్లా అధ్యక్షుడు జన్మదిన వేడుకలు!

**బీర్కూర్ జూన్ 14 (ప్రజా జ్యోతి )ఆర్ సి బాన్సువాడ** కామారెడ్డి జిల్లా బీర్కూరు మండల కేంద్రంలో వీరశైవ లింగాయత్ లింగాబలిజ సంఘం జిల్లా అధ్యక్షుడు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, బసవరాజ్ పటేల్ జన్మదిన వేడుకలు అభిమానుల మధ్య ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అభిమానుల మధ్యన జన్మదిన వేడుకలు జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు అనంతరం అభిమానులు పేదవారికి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సందీప్ పటేల్, కాంగ్రెస్ నాయకులు, రాచప్ప, రమేష్ సింగ్, కోర్మే రఘు సాయి, ప్రవీణ్, రవి, నరేష్, గంగరాజు గౌడ్, మారుతి తదితరులు పాల్గొన్నారు.

## చెరువు కుంటలో పడి యువకుడు దుర్మరణం



**బిబిపేట మండల్ ప్రజా జ్యోతి జూన్ 14** బీబీపేట మండల కేంద్రంలో పెద్ద చెరువు లో గల ఒక కుంటలో గుర్రం లక్ష్మణ్ (40) శవమై తేలాడు. వివరాల్లోకి వెళ్ళగా లక్ష్మణ్ శుక్రవారం ఉదయం 11 గంటలకు చేపలు పట్టడానికి వెళుతున్నాను చెప్పి వెళ్ళాడు.రాత్రి 10 గంటల వరకు రాకపోయేసరికి రాత్రి నుండి కుటుంబ సభ్యులు వెతుక సాగారు. ఉదయం బీబీపేట చెరువు లో గల ఒక కుంట దగ్గర చెప్పులు సైకిల్ ఉన్న దని సమాచారం తెలుసుకున్న కుటుంబీకులు అక్కడి కుంటలో వలవేసి చూడగా వలకు చిక్కిన లక్ష్మణ్ శవాన్ని బయటకు తీశారు. సమాచారం అందుకున్న బీబీపేట పోలీసులు సంఘటన స్థలానికి చేరి పంచనామా చేసి శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం కామారెడ్డి ప్రభుత్వ హాస్పిటల్ కు పంపించడం జరిగింది. మృతుడికి భార్య మంజుల, కూతురు శిరీష కుమారుడు నిఖిల్ ఉన్నారు.

### అక్రమంగా టిప్పర్‌లో ఇసుకను

## తరలిస్తున్న వాహానాన్ని పట్టివేత

**పాల్వంచ ప్రజాజ్యోతి జూన్ 14.** శనివారం ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న టిప్పర్ వాహనాన్ని వాడి గ్రామం వద్ద పోలీసులు పట్టుకొని పిఎస్ కి తరలించి కేసు నమోదు చేయనైనది. ఇట్టి సందర్భంగా మాచారెడ్డి పాల్వంచ మండల ప్రజలకు ఏమనగా ఎవరైనా అక్రమంగా ఇసుక ను తరలిస్తే కఠిన చర్య తీసుకోబడుతుందని ఎస్సై అనిల్ కుమార్ తెలిపారు.



## ఏజెన్సీ ఎర్రజెండా ఈసం బాటన్న

- జూన్ 16 ఈసం బాటన్న వర్ధంతి
- గుమ్మడి లక్ష్మీనారాయణ, సామాజిక రచయిత





**రామారెడ్డి జూన్ 14 (ప్రజా జ్యోతి)** భూమికోసం, భుక్తికోసం, ఈ దేశ విముక్తి కోసం నూతన ప్రజాస్వామిక విప్లవం కోసం పోరాట పంథాను ఎంచుకున్నవాడు కామ్రేడ్ బాటన్న. గోదావరి నదిలోయ ప్రతిఘటనా పోరాట యోధుడిగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఆదర్శ విప్లవ కమ్యూనిస్టు నాయకుడుగా ఎదిగాడు బాటన్న. ఖమ్మం జిల్లా గుండాల మండలంలోని కొడవటంచ గ్రామంలో 1926, డిసెంబర్ 5న జన్మించిన బాటన్నది నిరుపేద గిరిజన కుటుంబం.

**ఆదివాసీలలో చైతన్యం పెంపొందించి...!**

కోయ తెగకు చెందిన బాటన్న అసలు పేరు ఈసం రామయ్య. నక్సల్బరీ పోరాట నేపథ్యం (1968-70) లో ఆంధ్రప్రదేశ్ విప్లవ కమ్యూనిస్టు కమిటీ సాయుధ పోరాటంలో చేరాడు. అప్పటి నుండి ఈసం బాటన్న 'పోరుబాటన్న' గా మారాడు. ప్రజాస్వామిక విప్లవంలో నూతన ఒరవడిని ఆకళింపు చేసుకోవాలనే పట్టుదలతో సిపిఐ (ఎంఎల్) పార్టీ లో చేరాకే చదవడం, రాయడం నేర్చుకున్నాడు. పార్టీకి సంబంధించిన పత్రికలైన ప్రజాయుద్ధ పంథా, విమోచన, ప్రజాపంథా మొదలైనవి రెగ్యులర్ గా చదువుతూ విప్లవ స్ఫూర్తిని పొందాడు బాటన్న. అనేక ప్రజా సమస్యలు, అటవీ భూములపై ఆదివాసీలకున్న హక్కుల కోసం పోరాటానికి పూనుకున్నాడు. 1970లో 'సాయుధ దళ కమాండర్' స్థాయికి ఎదిగారు. గిరిజన ప్రాంతాలలో వారసత్వ పోడుభూముల ఆక్రమణను అడ్డుకున్న ఫారెస్టు అధికారులపై, ఏజెన్సీ ప్రాంతంలో నిర్బంధం పెంచే పోలీసుల పైన ప్రత్యక్షంగా, పరోక్షంగా పోరాడి చైతన్యం కలిగించడంలో ప్రజలకు సహకరించారు. గుండాల మండలంలోని చెట్టుపల్లి, చెంబుగూడెం, కొమురారం గ్రామాల మధ్యగల పెద్దగుట్ట మీదుగా రోడ్డు వేయడానికి గ్రామ ప్రజలను కదిలించి రోడ్డు నిర్మించాడు. స్వ ప్రయోజనాలను వదిలి పార్టీకి, ప్రజాసేవకు అంకితమైన త్యాగశీలి. పార్టీ సీనియర్ నేతగా, ఐదు పర్యాయాలు ఎంఎల్ఏగా సేవలందించిన గుమ్మడి నర్సయ్యకు సమకాలీకుడు.

**వడ్డీ వ్యాపారస్థులకు వ్యతిరేకంగా..!**

ఫారెస్టు అధికారుల బెదిరింపులకు, పోలీసుల బెదిరింపులకు, పటేల్, పట్వారీల దోపిడీకి వ్యతిరేకంగా కామ్రేడ్ బాటన్న ప్రజలను చైతన్యపరిచేవాడు. తునికాకు రేట్ల పెంపు, రైతు కూలీల దినసరి రేట్ల పెంపుపై అలుపెరగని కృషి చేసిన అజ్ఞాత నాయకుడు బాటన్న. దేశంలో ఏర్పడిన 'ఎమర్జెన్సీ' కాలంలో (1976-79) పోలీసులు బాటన్నపై నిఘా పెంచి, మరోప్రక్క ఆయన కుటుంబాన్ని చాలా ఇబ్బందులకు గురి చేశారు. స్వప్రయోజనాల కంటే పార్టీ ప్రయోజనాలకే అంకితమైన బాటన్న మానసికంగా కృంగిపోయాడు.

**ప్రజలకు అందుబాటులో ఉంటూ...!**

1980 తర్వాత తప్పని పరిస్థితిలో అజ్ఞాత జీవితం వీడిన బాటన్న జనారణ్యంలోకి అడుగు పెట్టాడు. పదవీకాంక్షకు తాను దూరమైనా ప్రజల ప్రమేయంతోనే నిబద్ధత గల ప్రజానాయకుడుగా 'న్యూడెమోక్రసీ' గుర్తించింది. 1981లో గుండాల మండలంలో జిల్లా ప్రాదేశిక సభ్యుడు (జెడ్పీటీసీ)గా ఎన్నికైన బాటన్న ఖమ్మం జిల్లా ఏజెన్సీలో ఏకైక గిరిజన నేతగా ప్రజాసేవ చేశాడు. పలు ఏజెన్సీ గ్రామాల్లో రోడ్లను, చెరువుల మరమ్మతులను దగ్గరుండి చేయించాడు. ప్రభుత్వ నిధులను, పార్టీ విరాళాలను ప్రజా సంక్షేమానికి వినియోగించిన ఆదర్శ నాయకుడు బాటన్. ఆదివాసీ ప్రాంతాలలో తారురోడ్లు, కుంటలు, చెరువులు, బ్రిడ్జిలు.. మంజూరీలో, విద్యుత్ సౌకర్యం కల్పించడంలో బాటన్న పాత్ర చాలా ఉ ంది. ఇంకా గ్రామాల్లో పాఠశాలలు, హాస్టళ్లు, ఆసుపత్రుల మంజూరుకు కృషిచేశాడు. గుండాల మండలంలో ఎలాంటి సమస్యనైనా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించేవాడు. నిరంతరం ఆయన నిస్వార్ధంగా, నిజాయితీగా పనిచేస్తూ ప్రజలకు అందుబాటులో ఉండేవాడు. అనారోగ్యంతో బాధపడుతున్న బాటన్న 2013, జూన్ 16న అమరత్వం పొందాడు. బాటన్న విప్లవ, రాజకీయ జీవితం నేటి ప్రజాస్వామ్య వాదులకు, ఆదివాసీ ప్రజలకు స్ఫూర్తి.

### రాజ్ భవన్‌లో జిల్లా కలెక్టర్‌కు

## ప్రతిష్టాత్మకమైన బెస్ట్ బ్రేడ్ డోనర్ అవార్డు



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 14.** శనివారం హైదరాబాదులోని రాజ్ భవన్ లో రాష్ట్ర గవర్నర్ అండ్ ప్రెసిడెంట్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తెలంగాణ స్టేట్ చేతుల మీదుగా కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఎంతో ప్రతిష్టాత్మకమైన బెస్ట్ బ్లడ్ డోనర్ అవార్డు అందుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఒక కామారెడ్డి జిల్లా కలెక్టర్ కు మాత్రమే ఈ అవార్డు రావడం గమనార్హం. గత సంవత్సరంనుండి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షులుగా చేసిన సేవలకు గాను ముఖ్యంగా జిల్లాలో ఎక్కువ సంఖ్యలో రక్తదాన శిబిరాలు ప్రభుత్వపరంగా నిర్వహించడం వలన ఈ ప్రత్యేక అవార్డు పొందడం జరిగింది. ప్రతి సోమవారం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రజావాణిలో జిల్లా రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ ఎం రాజన్నతో కలిసి జిల్లా అధికారులు అందరితో రక్తదాన విషయంలో సమీక్ష జరిపేవారు. ప్రతి జిల్లా అధికారులు వారి సిబ్బంది తప్పక రక్తదానం చేసి ప్రాణాలను కాపాడాలని మోటివేట్ చేయడం మూలంగా ప్రతి నెల రెండు ప్రభుత్వ శాఖల అధికారులు సిబ్బంది విరివిగా రక్తదానం చేసేవారు. ఇలా సేకరించిన రక్త యూనిట్లను జిల్లాలోని పేద ప్రజల ఆరోగ్య అవసరాల కొరకు వినియోగించేవారు. అవార్డును స్వీకరించిన అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ప్రజల ఆరోగ్య అవసరాల దృష్ట్యా విరివిగా రక్తదాన శిబిరాలు నిర్వహించి రక్తాన్ని సేకరించి ప్రజల ఆరోగ్య అవసరాల నిమిత్తం అందించినందుకు చేసిన కృషికిగాను గవర్నర్ అవార్డు రావడం గర్వకారణమని, జిల్లా కలెక్టర్ గా మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షులుగా ఈ అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందని, రక్తాన్ని స్వీకరించడంలో తనతో పాటు కృషిచేసిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ రాజన్న, వైస్ చైర్మన్ నాగరాజు గౌడ్, స్టేట్ ఎంసీ మెంబర్ సంజీవరెడ్డి, ఐఆర్సిఎస్ జిల్లా కార్యవర్గ సభ్యులు, ప్రజా ప్రతినిధులకు, జిల్లా అధికారులు, జిల్లా ప్రజలు అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఇకముందు కూడా ఈ సేవలను కొనసాగిస్తామని జిల్లా కలెక్టర్ తెలియజేశారు.

# రైతు భరోసా ఏదీ
## – బీఆర్ఎస్ సీనియర్ నేత యాదవరెడ్డి



**జగదేవపూర్: జూన్ 14(ప్రజాజ్యోతి)** వర్షాకాలం ప్రారంభమైన కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా వేయడంలో విఫలం చెందిందని బిఆర్ఎస్ సీనియర్ నేత తాజా మాజీ సర్పంచ్ యాదవ రెడ్డి అన్నారు. శనివారం ఆయన జగదేవపూర్ లో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి నేడు హామీలు అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తుందని ఆరోపించారు. యాసంగి పంటకు పెట్టుబడి సాయం రైతు భరోసా వేయలేదని ప్రస్తుతం వానకాలం సాగు పంటలు ప్రారంభమయ్యాయని చెప్పారు. నేటికీ రైతు భరోసా చేయడం వేయకుండా మాది రైతు రాజ్యం అని చెప్పుకోవడం కాంగ్రెస్ ప్రభుత్వానికి సిగ్గుచేటు అన్నారు. కల్లిబెల్లి మాటలతో కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి కాలయాపన చేస్తున్నారని ప్రజాసంక్షేమని మరిచి రైతులను ప్రజలను పట్టించుకోవడంలేదని విమర్శించారు. రైతులకు సకాలంలో విత్తనాలు ఎరువులు కూడా అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ హాయంలో పంట పెట్టుబడి వెంటనే రైతు ఖాతాలో జమ చేయడం జరిగేదని, ప్రస్తుతం రైతులకు ఏ భరోసా లేదని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామాల్లో రైతులకు రైతు భరోసా రాక అప్పులు కూడా పుట్టక చిన్నకారు రైతులు పంట సాగుకు నానా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

### లంచగొండి రెవెన్యూ అధికారుల వైఖరిపై స్పందించిన
# బీజేపీ సీనియర్ నాయకులను జ్యోతి పండాల్



**జహీరాబాద్, జూన్ 14( ప్రజా జ్యోతి న్యూస్ )** నేను ఒక సంవత్సరం క్రితం న్యాల్కల్ మండల్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ లంచం మంచం అన్న కాన్సెప్ట్ తో పని చేస్తున్నాడు అని చెప్పి నప్పుడు ఎవ్వరు కూడా నన్ను నమ్మలేదు కానీ ఏసీబీ వాళ్ళు అతన్ని పట్టుకున్నప్పుడు అందరూ నమ్మారు. ఆ సంఘటన చూసిన తర్వాత రెవెన్యూ అధికారుల్లో మార్పు వస్తుందని నేను భావించాను కానీ దానికంటే చాలా దరిద్రమైన పరిస్థితి ఉన్నదని ఈ క్రింది వీడియోని చూస్తే నాకు చాలా బాధను కలిగించింది. ఝరాసంఘం ఎమ్మార్వో వృద్ధ మహిళలు నుండి 20 లక్షల లంచం అడుగు తున్నాడు అని విన్నప్పుడు నన్ను కోపానికి గురిచేస్తుంది. మన జహీరాబాద్ నియోజక వర్గంలో వాళ్లకి ఎవ్వరు కూడా హెల్ప్ చేయడం లేదని తీన్మార్ మల్లన్న దగ్గరికి వెళ్లడం ఇక్కడున్న లీడర్స్ కి సిగ్గుచేటు అని జ్యోతి పండాల్ మండిపడ్డారు. కలెక్టర్, ఆర్డిఓ, చోద్యం చూసుకుంటూ ఎందుకు స్పందించడం లేదో నాకు అర్థం కావడం లేదు. అలాగే అధికారంలో ఉన్న కాంగ్రెస్ నాయకులు ఏం చేస్తున్నారో నాకు అర్థం కావడం లేదు గురుకుల పాఠశా లలు, రెవెన్యూ డిపార్ట్మెంట్, మున్సిపాలిటీ ఇలా వివిధ శాఖలని తనిఖీ చేయడం మానేసి 24 గంటలు పెళ్లిళ్లు పేరంటాలకి ముగ్గు చూపిస్తున్న లీడర్స్ ని ఏమనాలో నాకు అర్థం కావడం లేదు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ లీడర్స్ ఎమ్మార్వో తో మరియు ఆర్డిఓ తో మాట్లాడి వృద్ధ మహిళలకు న్యాయం చేయాలి లేని పక్షంలో నేను రంగంలోకి దిగితే పరిస్థితి చాలా ఘోరంగా ఉంటుందని జ్యోతి పండాల్ అన్నారు.

# పేదింటి అడబిడ్డలకు కళ్యాణలక్ష్మీ
## షాదీముభారక్ పథకాలు ఒక వరం లాంటివి: ఎమ్మెల్యే మాణిక్ రావు




**జహీరాబాద్, జూన్ 14( ప్రజా జ్యోతి న్యూస్ )** పట్టణంలోని గౌరి ప్యాలెస్ లో కళ్యాణలక్ష్మి/షాదీముభారక్ సంబంధిత నియోజకవర్గ లోని 925 మంది లబ్దిదారులకు గాను .92,607,300 /- విలువ గల చెక్కులను పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ శెట్కార్ తో కలిసి పంపిణీ చేసిన శాసనసభ్యులు కొన్నింటి మాణిక్ రావు ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పథకాలు పేదింటి అడబిడ్డలకు వరప్రదాయినిలని. దేశంలో ఏ రాష్ట్రంలో కూడా కళ్యాణలక్ష్మి, షాదీముభారక్ లాంటి పథకాలు లేవని, పేదింటి అడబిడ్డలను కన్న తల్లిదండ్రులు పడే బాధలు తెలిసి సీఎం కేసీఆర్ ఈ పథకాలు ప్రవేశపెట్టారని, వారికి ఎప్పటికి రుణపడి ఉంటామని తెలిపారు. అలాగే ఇటీవలే ముఖ్యమంత్రి జహీరాబాద్ పర్యటనలో భాగంగా నియోజకవర్గ అభివృద్ధి పనుల కొరకు నిధులను కేటాయిస్తారేమో అని ఆశాభావం వ్యక్తం చేశాం అని, కానీ ముఖ్య మంత్రి ఎలాంటి నిధులను వరాలను ఇవ్వలేదు అని పువ్వు ఇవ్వక పోయినా కనీసం పత్రి అయినా ఇవ్వలేదు అని అన్నారు. మోస పూరిత హామీలతో గద్దెను ఎక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలను మోసం చేస్తూ లికళ్యాణ లక్ష్మి, షాది ముబారక పథకంలో 1,00,116 తో పాటుగా తులం బంగారం ఇస్తాం హామీ ఇచ్చారని ఇచ్చిన హామీని నిలబెట్టుకో వాలని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండలల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, సంజీవ్ రెడ్డి, వెంకటేశం, పాక్స్ చైర్మన్ మాచెందర్, సీనియర్ నాయకులు నామ రవికిరణ్, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు బండి మోహన్, మాజి పట్టణ అధ్యక్షులు యాకూబ్, మొహియుద్దీన్, మాజి సర్పంచ్ లు, ఎంపీటీసీలు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మోడీ ప్రభుత్వ 11 ఏళ్ల పాలన బీజేపీ విజయోత్సవాలు




**టేక్మాల్ (ప్రజాజ్యోతి ప్రతినిధి):** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలోని భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ప్రభుత్వం 11 సంవత్సరాల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా టేక్మాల్ మండల కేంద్రంలో బీజేపీ శ్రేణులు సమావేశ%శీ% నిర్వహి%శీ%చారు. ఈ సమావేశ%శీ% లో ప్రధానంగా మోడీ ప్రభుత్వ విజయాలు, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంపై దృష్టి సారించాలని చెప్పారు .మోడీ ప్రభుత్వం 11 సంవత్సరాల పాలనను ఒక “అమృతకాలం”గా, “సేవా ప్రయాణం”గా ప్రజలకు తెలియజేస్తూ, దేశ అభివృద్ధిలో తమ పాత్రను ప్రత్యేకత చాటిచెప్పడానికి బీజేపీ మండల వ్యాప్తంగా ప్రచారం చేయాలని కోరారు. ఆర్థికాభివృద్ధి, సంక్షేమ పథకాలు, దేశభద్రత, మౌలిక సదుపాయాలు, విదేశాంగ విధానం పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. అలాగే, గత 11 సంవత్సరాలలో సాధించిన విజయాలను ప్రజలకు తెలియజేయాలని కోరారు. ప్రతి బూత్ లో 11 మొక్కలు నాటాలని కూడా కొన్ని సమావేశ%శీ%లో సూచించారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ విజయానికి కార్యకర్తలు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నాయికోటి శామయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్లుపెట రాజు, జిల్లా కౌన్సిల్ మెంబర్ కుమ్మరి సిద్దిరాములు, జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షులు రెడ్యా నాయక్ ,జిల్లా గిరిజన మోర్చా ఉపాధ్యాక్షులు మోహన్, ఉపాధ్యాక్షులు వడ్డె రాములు, మండల అధ్యక్షులు శంకర్, ఉపాధ్యాక్షులు వినోద్ కుమార్, కార్యదర్శి శేఖర్, మాజీ ఉపాధ్యాక్షులు వడ్డె రాములు, పట్లోల్ల అశోక్, శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రవేట్ బడులు వద్దురా.. ప్రభుత్వ బడులు ముద్దురా..

- టిపిటిఎఫ్ ఆద్వర్యంలో బడిబాట
- కళాకారులుగా ఉపాధ్యాయులు
- గొల్లసుద్దులతో కళ ప్రదర్శనలు
- ప్రభుత్వ బడులపై అవగాహన




**జగదేవపూర్: జూన్ 14(ప్రజాజ్యోతి)** గతంలో గ్రామాల్లో అక్షరాస్యత పెంచాలన్న లక్ష్యంతో ప్రభుత్వాలు కళాకారులతో గొల్ల సుద్దులు ప్రదర్శన చేయించేవారు. తెలంగాణ ఉద్యమ సమయంలో కూడా కళాకారులు గొల్ల సుద్దులతో ప్రజలకు అర్థమయ్యేలా కళా ప్రదర్శనలు చేశారు. ప్రస్తుతం ప్రభుత్వ బడుల బలోపేతానికి టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో గజ్వేల్ నియోజకవర్గంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. మన ఊరి పిల్లలను సర్కారర బడికే పంపిద్దాం. ఉన్నదంతా అమ్ముడేంది వేలవేల ఫీజులేంది..బట్టి బట్టి చదువులు వద్దు.. బంగారు భవిష్యత్తు ముద్దు.. సన్నబియ్యం బువ్వ... చక్కనైన చదువురా.. అంటూ పాటలతో గొల్లసుద్దులు కళాకారులు ప్రదర్శనలు చేస్తూ ప్రజలను చైతన్యవంతం చేశారు.

**ఉపాధ్యాయులు కెరాఫ్ కళాకారులు**

జగదేవపూర్ మండలంలోని తిగుల్ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు సత్తయ్య, ఇటిక్యాల ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు శంకర్, మార్కుక్ మండలంలోని చేబర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు రాజయ్య, గజ్వేల్ మండలం ఉపాధ్యాయుడు నరసింహులు గౌడ్, మరియు ఉపాధ్యాయులు కలిసి సొంతగా పాటలు రాస్తూ పాడుతూ ఉంటారు. ఎల్లన్న పాత్రలో శంకర్, మల్లన్న పాత్రలో సత్తయ్య, కొమురన్న పాత్రలో నర్సింలు గౌడ్ నాటిక ప్రదర్శనలు ఇచ్చారు. బడులలో విద్యార్థులకు పాఠాలు చెబుతూ ప్రజల్లో పాటలు పడుతూ అందరిని ఆలోచింప చేస్తున్నారు.

**ప్రభుత్వ బడుల బలోపేతం**

ప్రభుత్వ బడులను బలోపేతం చేయడం, పిల్లల సంఖ్య పెంచడం, వసతుల గురించి వివరించడం కోసం ముగ్గురు ఉపాధ్యాయులు గొల్లసుద్దుల కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఎల్లన్న, మల్లన్న, కొమరన్న పాత్రలతో వేషాలు వేసి పాటలు పాడుతూ ప్రజలను చైతన్యం చేశారు. ప్రభుత్వ బడుల గురించి పాటల రూపంలో నాటిక రూపంలో పదర్శనలు ఇచ్చారు. జగదేవపూర్ మండలంలోని అనంతసాగర్, వర్గల్ మండలం నెంటూర్, గజ్వేల్ మండలంలోని మక్తమాసాన్ పల్లి, బంగ్లా వెంకటాపూర్, అహ్మదీపూర్, కొల్గూరు, కోనాపూర్, ముత్రాజ్ పల్లి, బేగంపేట గ్రామాల్లో ప్రదర్శనలు ఇచ్చారు.

**ప్రభుత్వ బడులను కాపాడుకోవాలి**

ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవడం కోసమే గొల్ల సుద్దుల కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని టీపిటిఎఫ్ జిల్లా సభ్యులు, ఉపాద్యాయుడు నేతి శంకర్ పేర్కొన్నారు. రాత్రివేళలో గ్రామాలకు వెళ్లి పిల్లలను ప్రభుత్వ బడికి పంపించాలని పాటల రూపంలో చైతన్యం చేశామని చెప్పారు. పాఠశాలలో వసతుల గురించి వివరిస్తున్నామని, ప్రైవేట్ కంటే ప్రభుత్వబడే మేలు అంటూ ఆటపాట నిర్వహించినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ బడుల కాపాడుకునే బాధ్యత విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులపై ఎంతైనా ఉందన్నారు.

# దైవ దర్శనం కొరకు ప్రత్యేక టూర్ ప్యాకేజ్‌లు



**జహీరాబాద్, జూన్ 14( ప్రజా జ్యోతి న్యూస్ )** ఝరాసంగం : ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ భక్తుల కొరకు జహీరాబాద్ డిపో నుండి 02 ప్రత్యేక టూర్ ప్యాకేజ్ లను అందు బాటులోనికి తెచ్చింది అని జహీరాబాద్ ఆర్టీసీ విలేజ్ బస్సు ఆఫీసర్స్ ఎం శివప్రసాద్, ప్రసాద్ లు తెలిపారు శనివారం ఝరాసంగం మండలంలోని బోపంపల్లి. బోరేగావ్,. జీర్లపల్లి చిలమామిడి. ఎడాకులపల్లి, గ్రామాలలో ప్రత్యేక దర్శన%శీ% కొరకు ప్రత్యేక టూర్ బస్సుల కోసం గ్రామాల ప్రజలకు వివరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జహీరాబాద్ డిపో బస్ స్టేషన్ నుండి ఉదయం 06:00 గం.లకు బయలుదేరి యాదగిరిగుట్ట శ్రీ.లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం కు 10:00 గం.లకు చేరుకొని, అక్కడి నుండి దర్శనానంతరం 15:00 గం.లకు బయలుదేరి స్వర్ణగిరి దేవాలయంకు చేరుకుంటుందన్నారు.. దర్శనానంతరం తదుపరి రాత్రి 19:00 గం.లకు తిరుగు ప్రయాణమై జహీరాబాద్ బస్ స్టేషన్ కు 23:00 గం.లకు డిపో కు రావడం జరుగుతుంది అన్నారు. భక్తుల సౌకర్యార్థం ఎక్స్ప్రెస్, డీలక్స్ బస్సులు అందుబాటులో తీసుకోరావడం జరిగింది అన్నారు. శ్రీ దత్తాత్రేయ స్వామి దేవాలయం:- జహీరాబాద్ బస్ స్టేషన్ నుండి ప్రతీ పౌర్ణమి కి ముందు రోజు సాయంత్రం 16:00 గం.లకు ఈ నెల 27 .06.25 మంగళవారం న బయలుదేరి కర్ణాటక రాష్ట్రంలో గానుగాపూర్ లో గల శ్రీ దత్తాత్రేయ స్వామి దేవాలయం కు రాత్రి 20:00 గం.లకు చేరుకొని, అక్కడి నుండి దర్శనానంతరం ఉదయం 07:00 గం.లకు బయలుదేరి జహీరాబాద్ కి 11:00 గం.లకు చేరుకోనును అని తెలిపారు.భక్తుల సౌకర్యార్థం ఎక్స్ప్రెస్, డీలక్స్ బస్సులు అందుబాటులో గలవు.... ఎక్స్ ప్రెస్ బస్సులలో కనీసం 50 మంది మరియు డీలక్స్ బస్సులలో 40 మంది ప్రయాణికులు ఉంటే బస్సులు నేరుగా బుక్ చేసుకోవచ్చును అన్నారు.

### బొంబాయి సముద్రంలో మృతి చెందిన
# యువకునికి మాజీ ఎమ్మెల్యే ఆర్థికసాయం
## – మృతుడి కుటుంబానికి సానుభూతి తెలియజేసిన పద్మ దేవేందర్ రెడ్డి




**ప్రజా జ్యోతి రామాయంపేట జూన్ 14** రామాయంపేట పట్టణానికి చెందిన టంకరి రాము బొంబాయి పట్టణంలో అరేబియా సముద్రంలో తన అక్క ఇద్దరు కూతుర్లతో షికారుకి వెళ్లి సముద్రంలో అలలలో కొట్టుకుపోయిన టంకరి రాము నీళ్లలో మునిగి చనిపోయాడు ఒక్కసారిగా పెద్ద పెట్టున అలలు రావడంతో ముందుకు వెళ్లిన టంకరి రాము మరణించడంతో అతని మృతదేహాన్ని సొంత గ్రామమైన రామాయంపేట కు తరలించడంతో ఎస్సీ కాలనీలో ఉన్న అతని మృతదేహానికి మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించి అతని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమెమాట్లాడుతూ రాము మరణంతో అతని కుటుంబం ఇబ్బందులకు గురవుతున్న గాని అతని మరణం బాధాకరమని అన్నారు. తన వంతు ఆర్థిక సాయంగా 5000 రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్ పి ఎస్ ఎస్ చైర్మన్ భాజె చంద్రం మాజీ ఎంపీపీ బిక్షపతి మాజీ ఎంపిటిసి హైమత్ రామాయంపేట మండల యూత్ అధ్యక్షుడు ఉమామహేశ్వర్ సుభాష్ మాజీ సర్పంచ్ టౌన్ నాయకులు పోచమ్మల ఐలయ్య భూమ మల్లేశం చింతల రాములు అసుముద్దీన్ నాగార్జున కృష్ణ గౌడ్ రమేష్ తదితరులు పాల్గొన్నారు

# అంతక్రియల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి



**కొల్చారం (ప్రజాజ్యోతి) జూన్ 14:** మండల పరిధిలోని పోతం శెట్టి పల్లి గ్రామంలో బి ఆర్ ఎస్ నాయకులు ఏడుపాయల మాజీ డైరెక్టర్ నంగునూరి గౌరీశంకర్ తల్లి నంగునూరి బాలమణి మృతి చెందడంతో సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి కుటుంబాన్ని పరామర్శించి అంత్య క్రియలలో పాల్గొన్నారు. అలాగే మరో వ్యక్తి ఉదయం గుండెపోటు తో మరణించిన దాది వెంకట నారాయణ కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శించి ఇరువురి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అధైర్య పడొద్దని మనోధైర్యం కల్పించారు.ఆమె వెంట కొమ్ముల యాదగౌడ్ చిట్యాల యాదయ్య, కరంట్ రాజగౌడ్, ముత్యం గారి సంతోష్, యువత అధ్యక్షులు సంతోష్ రావు, సాయిని సిద్దిరాములు తదితరులు ఉన్నారు.

### రాష్ట్ర మంత్రి పదవి బాధ్యతలు
### తీసుకున్న గడ్డం వివేక్ వెంకటస్వామిని సన్మానించిన
# జాతీయ కార్యదర్శి పెద్ద లింగన్న గారి శంకర్



**రాయపోల్ జూన్ 14 ప్రజా జ్యోతి** తెలంగాణ రాష్ట్ర గనుల,ఉపాధి, కార్మిక శాఖ ,ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్ చార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకట స్వామిని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ ఘనంగా సన్మానించారు.శనివారం తన నియోజకవర్గం చెన్నూరు కు వెళ్ళుతున్న మంత్రి వివేక్ వెంకట స్వామి సిద్దిపేట రంగధాంపల్లి అమరుల స్థూపానికి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్ మంత్రి వివేక్ వెంకటస్వామిని శాలువతో సన్మానం చేసి శుభకాంక్షలు తెలిపారు. అసంఘటితరంగ కార్మికుల,దళితుల హక్కులు,చట్టాలు సంక్షేమ పథకాల అమలుకు కృషి చేయాలని శంకర్ కోరారు. గృహ కార్మికుల సంక్షేమానికి చట్టం చేయాలని కోరారు.

### తలంబ్రాలు రామకోటి
# కార్యాలయంలో తీసుకోగలరు
## – సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు

**గజ్వేల్ ప్రజాజ్యోతి జూన్ 14** భద్రాచల దేవస్థాన సీతారాముల కళ్యాన తలంబ్రాలు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పంపిణి జరుగుతుందన్నారు శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గోటితో వడ్లను ఒలిచి భద్రాచల సీతారాముల కల్యానానికి అందించి రామభక్తిని చాటుకున్నారని పాల్గొన్న ప్రతి ఒక్కరికి అందజేస్తున్నామన్నారు. తలంబ్రాలు అందని వారు ఎవరైనా ఉంటే గజ్వేల్ లోని రామకోటి కార్యాలయంలో తీసుకోవాలని కోరారు.



# మట్టి మనిషి మా నాన్న

**జగదేవపూర్, జూన్ 14(ప్రజాజ్యోతి)**

మూల చుక్క యాళ్లకు మేల్కొని
మోటా కొట్టిన మొదటి మట్టి మనిషి మా నాన్న
కొట్టంలో కాడెడ్లకు కుడిది పోసి



నాగేటి సాలల్ల నాగలి దున్ని
విత్తనం నాటిండు మా నాన్న
నెల తల్లికి పురుడు పోసి
పుట్లకొద్ది రాశుల పంటను
తీసుండు మా నాన్న
పొద్దుతో పోత్తు పెట్టుకుని
కారం మెతుకులతో కడుపు
నింపుకుండు మా నాన్న
ఎదురోచ్చిన కట్టం చేసి
ఎల్లాదిసిండు కష్టాలను మా నాన్న
కన్నపేగు కోసం తన కష్టాన్ని ధారపోసి
దుఃఖం తెలియకుంటా భుజన ఎత్తుకుండు మా నాన్న
భారాన్ని బాధ్యతగా మోసి
భవితకు మార్గ దర్శకుడు అయిండు మా నాన్న
కలలు కళ్లముందే చూసి
నెలతల్లి ఒడిలో కునుకు తీస్తుండు మా నాన్న
మట్టి మనిషిగా మీ యాదిలో మా తరతరాల వారసత్వం పదిలమే మా నాన్న

పరశురామ్, కవి, తిగుల్

### వెంకటనారాయణ మృతి బాధాకరం
# అంత్యక్రియలకు తనవంతు ఆర్థిక సహాయం
## – కాంగ్రెస్ నేత నాయిని వెంకట్ గౌడ్ (గజిని)



**కొల్చారం ( ప్రజాజ్యోతి) జూన్ 14 :** కొల్చారం మండలం పోతంశెట్టిపల్లి చౌరస్తా కి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన దాది వెంకటనారాయణ శనివారం ఉదయం మృతి చెందారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకుడు నాయిని వెంకట్ గౌడ్ (గజిని) అంత్యక్రియలకు మృతుని కుటుంబ సభ్యులకు తన వంతుగా 5 వేలు రూపాయలు, ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డమీది నర్సింలు, పుల్లబోయిన పోచయ్య, రాములు, స్వామి, శ్రీనివాస్, మరియు గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

## సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

- ఏమ్మార్వో ఆశాజ్యోతి
- రాయికోడ్ నూతన ఎమ్మార్వోకు సన్మానించిన శ్రీకాంత్



**రాయికోడ్ జూన్ 14 (ప్రజాజ్యోతి) :** మండల తహశీల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన ఆశాజ్యోతి ని జంబ్గి (కె) గ్రామ మాజీ సర్పంచ్ తిరుమల పార్వతి శ్రీకాంత్ శాలువతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ ఆశాజ్యోతి మాట్లాడుతూ, ప్రజల సమస్యలను సమగ్రంగా అర్థం చేసుకొని, వాటి పరిష్కారానికి న్యాయమైన నిర్ణయాలు తీసుకోవడమే నా ప్రథమ కర్తవ్యమని అన్నారు. వృద్ధులు, సామాన్యులు, బలహీన వర్గాలకు ప్రభుత్వ సేవలు సులభంగా అందుబాటులోకి తీసుకురావడానికి కృషి చేస్తానని చెప్పారు. ఈ సన్మాన కార్యక్రమంలో కార్చల్ గ్రామ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ యూవ నాయకుడు శివకుమార్,పట్లోళ్ల శేఖర్ పాల్గొని నూతన ఎమ్మార్వోకు శుభాకాంక్షలు తెలిపారు.

## కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా

- బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్ జూన్ 14 (ప్రజా జ్యోతి) :** నిజాంపేట్ కార్పొరేషన్ పరిధి 20వ డివిజన్ కాకతీయ నగర్ లో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా గండిమైసమ్మ - బాచుపల్లి ప్రధాన రహదారిలో డాక్టర్ రెడ్డీస్ వద్ద సిగ్నల్ ఏర్పాటుచేయాలని, అదే విధంగా కాలనీలో మౌలిక వసతుల కల్పనలో భాగంగా సీసీ రోడ్డు పనులు, పార్కులను అభివృద్ధి చేయాలని కోరారు. అనంత రం బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ. పెరుగుతున్న జనా భాకు అనుగుణంగా రోజు రోజుకు వెలుస్తున్న కొత్త కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు ప్రణాళికలు రూపొందించి ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పరుస్తున్నామని, రానున్న రోజుల్లో కాకతీయ నగర్ కాలనీలో అన్ని రకాల మౌలిక వసతులను కల్పిస్తా నని అన్నారు. ట్రాఫిక్ సీఐ ప్రశాంత్, మేనేజర్ పవన్, డీఈ వసంత, మేనేజర్ జై రాజ్, శానిటేషన్ ఇంచార్జ్ సుకృత రెడ్డి, విద్యుత్ ఏఈ శశిదర్, మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మాజీ కార్పొ రేటర్లు పైడి మాధవి, బాలాజీ నాయక్, పెద్దిరెడ్డి సుజాత, బొర్రా దేవి చందు ముదిరాజ్, మాజీ కో ఆప్షన్ సభ్యులు చంద్రగిరి జ్యోతి సతీష్, నాయకులు సాంబ శివ రెడ్డి, స్వామి, వైయస్, ప్రవీణ్, అనిల్, సతీష్ రెడ్డి, ప్రదీప్, బొబ్బ శ్రీనూ, బిక్షపతి, మేకల మధుసూ దన్, దుసకంటి వెంకటేష్, విద్య సాగర్, జలగం చంద్రయ్య, యువ నాయకులు ఆనంద్ రెడ్డి, కాకతీయ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు విజయ్, ఉపాధ్యక్షుకు రాజేంద్ర, ప్రధాన కార్యదర్శి వినోద్, కోశాధికారి దశరథ్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ సింధూర్‌లో భారత సైన్యం విజయానికి సూచికగా ఉచితంగా 10 వేల పండ్ల, మొక్కల పంపిణి

- పండ్లు మొక్కలను పంపిణీ చేసిన ముమ్మారెడ్డి ప్రేమ కుమార్



**కూకట్ పల్లి, జూన్ 14 (ప్రజాజ్యోతి) :** ఆపరేషన్ సిందూర్లో భారత సైన్యం విజయానికి సూచికగా మిత్రమండలి చారిటబుల్ ట్రస్ట్ పండ్ల మొక్కల పంపిణీ కార్యక్రమం అభినందనీయమని కూకట్ పల్లి జనసేన పార్టీ నాయకుడు ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ అన్నారు. శనివారం కెపిహెచ్బి కాలనీ 3వ ఫేస్ రమ్య గ్రౌండ్స్ లో వాసుదేవుడు ఆహ్వానం మేరకు కూకట్‌పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమకుమార్, జస్టిస్ భవానీ ప్రసాద్, మిరియాల రాఘవ రావు, వాకాడ తిరుమలరావు, బసవాల శ్రీనివాస్, అంధే శ్రీరామ్ మూర్తి, యర్రా ఆనందరావు, దాసరి రంగారావు, మోటెపల్లి భరత్, హెచ్న్ మూర్తి, వుచా రాంబాబు ముఖ్య అతిధులుగా హాజరై మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ ఉచితముగా 10 వేల పండ్ల మొక్కల పంపిణీ కార్యక్రమం, రక్తదాన కార్యక్రమాలు ఎంతో స్ఫూర్తినీ ఇచ్చే కార్యక్రమాలు అని, ఇంకా మరేన్నో సేవా కార్యక్రమాలు చెయ్యాలి అని వాసుదేవుడు (జి హెచ్ ఎల్) మిత్రమండలి చారిటబుల్ ట్రస్ట్" కు అభినందనలు, ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, వీరమహిళలు, మెగా అభిమానులు తధితరులు పాల్గొన్నారు.

## యువత రాజకీయాల్లోకి రావాలి.. ఎన్నికల్లో పోటి చేయాలి



**మొయినాబాద్, జూన్ 14( ప్రజాజ్యోతి) :** యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి రాజకీయాల్లోకి వచ్చి... వచ్చే ప్రతి ఎన్నికల్లో పోటి చేసి సమాజా అభివృద్ధికి పాటుపడాలని మొయినాబాద్ మండల బీజేవైఎం నాయకుడు విజయగౌడ్ పిలుపునిచ్చారు. శనివారం ఆయన మాట్లాడుతూ నేడు రాజకీయాలు భ్రష్టుపట్టాయని అభివృద్ధి పట్ల ఎవరూ కూడా ఆలోచన చేయడం లేదని ఆరోపించారు. మొత్తం కల్తీ రాజకీయాలు తయారయ్యాయని పుటకో పార్టీలు మారుతూ ప్రజల విశ్వాసాలను నిలబెట్టుకోవడం లేదని అన్నారు. అందుకే యువత రాజకీయాల్లోకి వచ్చి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు మున్సిపాల్ ఎన్నికల్లో పోటీ చేసి అభివృద్ధి కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని మంచి గుర్తింపు తెచ్చుకోవాలని సూచించారు. అలాగే బీజేపీ అభ్యర్థుల గెలుపుకోసం కూడా పనిచేయాలని చెప్పారు. దేశాభివృద్ధికి యువతే కీలకమన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని రాజకీయాల్లోకి రావాలని మరోసారి విజయ్ గౌడ్ పిలుపునిచ్చారు.

# బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధికి పెద్దపీట

- ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్
- బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో 4 వార్డులలో 6 కోట్ల 92 లక్షల నిధులతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్







**రాజేంద్రనగర్, జూన్ 14 (ప్రజాజ్యోతి) :** బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధికి పెద్దపీట వేశామని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 9 కోట్ల 93 లక్షల తో కార్పోరేషన్ పరిధిలోని 8,9,10,11 వార్డులలోని ఎన్నారై కాలనీ, సాయిబాబా నగర్ కాలనీ, వినాయక నగర్ కాలనీ, శివ పెస్ 2, మారుతి నగర్, కృష్ణ నగర్ కాలనీ, రాఘవేంద్ర కాలనీ, యాదాద్రి కాలనీ, భవాని కాలనీ లలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సిసి రోడ్లు పార్కు అభివృద్ధి, వివిధ అభివృద్ధి పనులకు శనివారం బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్రతో కలిసి శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళుతున్నాను అన్నారు మున్సిపాలిటీల అభివృద్ధికి పెద్దపీట వేయడం జరిగిందన్నారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని అన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన, అగ్రగామి నియోజక వర్గంగా తీర్చిదిద్దుతానని అన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ,సీసీ రోడ్ల నిర్మాణంతో పాటు మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తామని, సీసీ రోడ్లు అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కార్పొరేషన్ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ప్రజలకు ఎంత సేవ చేసిన తక్కువే అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో మరిన్ని నిధులు తీసుకువచ్చి ఇంక నియోజకవర్గంలో మిగిలి ఉన్న అభివృద్ధి పనులను అన్నింటిని అంచలంచలుగా పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ బుర్ర మహేందర్ గౌడ్, డిప్యూటీ మేయర్ రాజేందర్రెడ్డి, మాజీ కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కృష్ణారెడ్డి, సురేష్ గౌడ్, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, కాలనీ వాసులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు ద్వారానే కార్మికులకు మేలు



ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు

**రాజేంద్రనగర్, జూన్ 14 (ప్రజా జ్యోతి) :** భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు ద్వారానే కార్మికులకు మేలు జరుగుతుందని ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు అన్నారు.

**భవన నిర్మాణ కార్మిక సంఘం :** రంగారెడ్డి జిల్లా కార్యవర్గం కౌన్సిల్ సమావేశం శనివారం శంషాబాద్ లో బిటిసి రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యుడు ప్రభు అధ్యక్షతన జరిగినది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి పర్వతాలు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భావన నిర్మాణం కార్మికుల సంక్షేమ బోర్డును నిర్వీర్యం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం, కార్మిక శాఖ అధికారులు భవన నిర్మాణ కార్మికులను కార్మిక శాఖకు సంబంధం లేకుండా ఇన్సూరెస్ కంపెనీస్‌కు దరదాతం చేసుతున్నారు. ఇది కార్మికులకు తీరని అన్యాయం జరుగుతుందని అన్నారు. ఏఐటీయూసీ పోరాటాల వలన 6 లక్షల నుండి 8 లక్షలకు పెంచారు. ఇక ముందు కార్మిక శాఖకు సంబంధం లేకుండా చేసుతున్నారు. సాధించుకున్నా చట్టాన్ని పక్క దారి పట్టిస్తున్నారు. సంక్షేమ నిధులు కార్మికులకు కాకుండా ఇన్సూరెన్స్ కంపనిలకు కట్ట పెడుతునన్నారని అన్నారు. మరొక పెద్ద నష్టం భావన కార్మికుల ను యూనియన్లకు దూరం చేసుతున్నారు. భవిష్యత్‌లో కార్మికులు లేకుండా చేసే ప్రమాదం పొంచి ఉన్నదని అన్నారు.

భవన నిర్మాణం సంక్షేమ బోర్డును కాపాడు కొనేందుకు రంగారెడ్డి జిల్లా నుండి 17 జూన్ 2025 న హైదరాబాద్ కార్మిక శాఖ కార్యాలయములో జరుగు మహా ధర్నాలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో బిటిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరసింహారెడ్డి, కార్యదర్శి మల్లేష్, స్టేట్ కౌన్సిల్ సభ్యులు బాబురావు, నరాగిరి, ప్రభు, జిల్లా కార్యవర్గ సభ్యులు గోపాల్ రెడ్డి, మాధవ్, శ్రీను, నరేష్ నాయక్, కౌన్సిల్ కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బిహెచ్ఎల్ చౌరస్తా నుండి అమీన్ పూర్ బంధం కొమ్ము కనెక్టివిటీ రోడ్ పనులను వెంటనే ప్రారంభించాలని బీజేపీ నిరసన

- శంకుస్థాపన ఐతే చేశారు గానీ పనులు ఎక్కడ - పనులు ప్రారభించి పూర్తి చేసే వరకు ఈ పోరాటం ఆగదు కంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్



**శేరిలింగంపల్లి, జూన్ 14 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని చందానగర్ డివిజన్, శ్రీదేవి థియేటర్ నుండి అమీన్ పూర్, బంధంకొమ్ము వరకు కలిపే కనెక్టివిటీ రోడ్ పనులు త్వరగా పూర్తి చేయాలనీ బీజేపీ నాయకులు అన్నారు. రోడ్డు పనుల కోసం 2018 లో శంకుస్థాపన చేసి దాదాపు 7 సంవత్సరాలు కావొస్తున్న పనులు ప్రారంభించక పోవడం వల్ల ప్రజలు రోజు నరకయాతన చూస్తూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చుట్టుప్రక్కల కాలనీ వాసులు తెలియజేసిన నేపథ్యంలో రోడ్ పనులు తక్షణమే ప్రారంభించి వీలైనంత త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బుచ్చిరెడ్డి అధ్యక్షతన, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్ ఆధ్వర్యంలో కాలనీ వాసులు, బీజేపీ నాయకులతో కలిసి నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీదేవి థియేటర్ నుండి అమీన్ పూర్ వరకు రోడ్ 15/07/2018 లో 4 కోట్ల మంజూరు అయ్యి శంకుస్థాపన చేశారనీ గుర్తుచేస్తూ దాదాపు 7 సంవత్సరాలు కావొస్తున్న పనులు ప్రారంభించడం చేతగాని ఎమ్మెల్యే అని ఎద్దేవా చేశారు, గతంలో పంచాయతీ ఉన్న సమయంలోనే ముంబై - నాగపూర్ హైవే కొరకు 150 ఫీట్ రేడియల్ రోడ్ ప్రపోజల్ ఉన్న రహదారి అని, అసలు బిహెచ్ఎల్ నుండి వయా శ్రీదేవి థియేటర్, అమీన్ పూర్ బంధం కొమ్ము వరకు జీహెచ్ఎంసీ 45 కోట్లు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఇవికాక గత ప్రభుత్వంలో టి యూ ఎఫ్ డీసీ ద్వారా 17 కోట్లు, ఎస్ డీ ఎఫ్ ద్వారా 7 కోట్ల నిధులు, మంజూరు అవ్వగా పటాన్ చెరువు ఎమ్మెల్యే మాత్రం అమీన్ పూర్ మున్సిపాలిటీలో పనులు చేయించుకుంటున్నారన్నారనీ, కానీ మన దగ్గర 2 కిలోమీటర్ల రోడ్ పనులు మాత్రం ప్రారంభం కాలేదన్నారు. ప్రతి రోజూ కొన్ని వేల సంఖ్యలో వాహనాలు, చుట్టూ ప్రక్కల దాదాపు 100 కాలనీల ప్రజలు తిరిగే ప్రాంతం కావడం వల్ల ప్రజలు ప్రతి రోజూ నరకం చూస్తున్నారని, ఇది ప్రభుత్వాల చేతకాని తనమా, ప్రజలు అధికారం ఇచ్చిన ఎమ్మెల్యే చేతగాని తనమా లేకా అధికారుల నిర్లక్ష్యమా అని ప్రశ్నించారు, ఎమ్మెల్యే ఏమో అభివృద్ధి కోసం పార్టీలు మారతారని , అప్పటి నుండి ఇప్పటి దాకా అభివృద్ధి కోసం అన్ని పార్టీలు మారారు కానీ అభివృద్ధి పనులు మాత్రం ముందుకు వెళ్లడం లేదని ఆరోపించారు, తక్షణమే రోడ్ పనులు ప్రారంభించి త్వరలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని,లేని పక్షంలో రోడ్ పనులు ప్రారంభించే వరకు ప్రజల తరపున రాస్తారోకోలు ధర్నాలు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు, మన ఎంపీలు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, రఘునందన్ రావు గలతో మాట్లాడి వారితో కలసి పర్యటించి వీలైనంత త్వరగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు,ఈ కార్యక్రమంలో రవీందర్ రావు,రాఘవేందర్ రావు, నాగులు గౌడ్, కుర్మ శ్రీశైలం, వి.శ్రీనివాస్ రెడ్డి, జీ.రామ్ రెడ్డి, జీ.రాధాకృష్ణ యాదవ్,ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్, బి.మహేష్ యాదవ్,మాణిక్ రావు, ఆంజనేయులు,నరేందర్ రెడ్డి, మన్నే దత్తు, కృష్ణ కాంత్ నారాయణ రెడ్డి,డాక్టర్ వంశీ, సింధూ రెడ్డి, గుండె గణేష్ ముదిరాజ్, చారి, జితేందర్, రాజు శెట్టి, పద్మ, వినయ, స్రవంతి, వెంకటేష్, చంద్రసమౌళి, విద్యా నగర్, సురక్ష ఎన్ క్లేవ్ రాజేందర్ రెడ్డి నగర్, పద్మజ నగర్ కాలనీ, వేమన రెడ్డి కాలనీ వాసులు పాల్గొన్నారు.

## ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ రక్తదాతల దినోత్సవము

- తాడిపోయిన రామస్వామి



**శేరిలింగంపల్లి, జూన్ 14 (ప్రజాజ్యోతి) :** ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదర్శ నగర్ కమ్యూనిటీ హాలులో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ మాట్లాడుతూ...రక్తదానం ప్రాణదానంతో సమానం. రక్తం శరీరానికి ఇంధనం వంటిది అని అన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతి సంవత్సరం జూన్ 14వ తేదీన ప్రపంచ రక్తదాతల కార్యక్రమాన్ని ఒక నినాదంతో నిర్వహిస్తున్నారు. ఈ సంవత్సరం నినాదం రక్తదానం చేయండి ఆశను ఇవ్వండి కలసి మనం ప్రాణాలను కాపాడుకుందాం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం స్వచ్ఛంద రక్తదానం పట్ల ప్రజలలో ఉన్న అపోహలను తొలగించి, రక్తదానం చేసేందుకు వారిని చైతన్య పరచడంతో పాటు రక్తదాతలకు కృతజ్ఞతలు తెలియజేయడం అని అన్నారు. పౌష్టికాహార లోపం ఉన్నవారికి, వ్యాధి నిరోధక శక్తి మందగించిన వారికి, ప్రమాదాలలో గాయపడిన వారికి, అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరిన వారికి, యుద్ధ సమయంలో క్షతగాత్రులైన సైనికులకు, ప్రసవ సమయంలో గర్భిణులకు, తలసీమియా వ్యాధి గ్రస్తులకు రక్తం అవసరం పడుతుంది. రక్తం అవసరానికి తగినంత లభ్యత లేదు. సైన్స్ ఎంత అభివృద్ధి చెందినా రక్తం మానవ శరీరంలో మాత్రమే తయారవుతుంది. దేశవ్యాప్తంగా 4 కోట్ల యూనిట్ల రక్తం అవసరం అవుతుండగా 40 లక్షల యూనిట్లు మాత్రమే దొరుకుతుంది అని అన్నారు. దేశ జనాభాలో 50 శాతం మంది రక్తదానానికి అరులే. కాని ప్రతి 1000 మందిలో కేవలం నలుగురు మాత్రమే రక్తదానానికి ముందుకు వస్తున్నారు. సంపూర్ణ ఆరోగ్యవంతులైన స్త్రీ, పురుషులు 18 సంవత్సరముల నుండి 60 సంవత్సరముల వరకు రక్తదానం చేయవచ్చు. పురుషులైతే ఒక సంవత్సరములో మూడు నుండి నాలుగు మార్లు రక్తదానం చేయవచ్చు. స్త్రీలు రెండు పర్యాయములు ఇవ్వవచ్చు. రక్తదానం చేయడం వలన ఒకరి ప్రాణాన్ని కాపాడామనే ఆత్మ సంతృప్తి మనకు కలుగుతుంది. రక్తదానం అధిక బరువు తగ్గడంలో సహాయ పడుతుంది. రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. గుండె జబ్బులు, క్యాన్సర్ ల వంటి రోగాల బారిన పడకుండా కాపాడటంతో పాటు మానసిక ఆరోగ్యానికి మేలు చేస్తుంది. రక్తదానం వలన యిటువంటి అనేక ఆరోగ్య ప్రయోజనాలు చేకూరతాయి. కావున అరులైన ప్రతి ఒక్కరూ రక్తదానం చేసేందుకు ముందుకు రావాలి అని కోరారు. కార్ల్ ల్యాండ్ స్టీనర్ 1868 జూలై 14న ఆస్ట్రేలియాలో జన్మించాడు. ఆయన జీవశాస్త్రవేత్త,వైద్యుడు. ఆయన మానవరక్తంలో గ్రూపులను కనుగొన్నాడు. దానికి గాను ఆయనకు 1930లో శరీరధర్మశాస్త్రానికి సంబంధించి ఉనోబెల్ బహుమతి లభించింది. ఆయన పోలియో వైరస్ ను కూడా కనిపెట్టాడు. ఆయన చేసిన సేవలకు గాను ఆయన జన్మదినమైన జూన్ 14ను ఆయన గౌరవార్థం ప్రపంచ రక్తదాతల దినోత్సవంగా జరుపుకుంటున్నాము అని అన్నారు. ఈ సందర్భంగా కర్మయోగులైన 20 మంది రక్తదాతలకు (పదిసార్లు పైబడి రక్తదానం చేసినవారు) ఆత్మీయ సత్కారము (శాలువా మరియు బహుమతి) చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు జనార్ధన్, అమ్మయ్య చౌదరి, పాలం శ్రీను, జి.వి. రావు, ప్రేమ్ సింగ్, బసవరాజు, కుర్రా మహేష్, బి.సుధాకర్, బోయిన మహేష్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్,రామారావు, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.


## ఓబిసిల పుస్తకావిష్కరణ కార్యక్రమంలో ఈటల రాజేందర్ మహేష్ కుమార్ గౌడ్



**శేరిలింగంపల్లి, జూన్ 14 (ప్రజాజ్యోతి):** బీసీల పోరుబాట పుస్తక రచయిత పి నరహరి పృథ్వీరాజ్ సింగ్ పుస్తక ఆవిష్కరణ సభలో పాల్గొన్న ఈటెల రాజేందర్ మహేష్ కుమార్ గౌడ్ తో పాటు తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ బృందం నాంపల్లి నందమూరి తారక రామారావు ఆడిటోరియం తెలుగు విశ్వవిద్యాలయంలో బీసీల పోరుబాట పుస్తక ఆవిష్కరణ జరిగింది. ఐ.ఏ.ఎస్ అధికారి పరికిపండ్ల నరహరి పృథ్వీరాజ్ బీసీల పోరుబాట.... పుస్తకాన్ని రచించడం జరిగింది. పుస్తక ఆవిష్కరణ తెలుగు విశ్వవిద్యాలయంలో జరిగిన ఈ సమావేశానికి అన్ని పార్టీల ముఖ్యంగా బీసీ సామాజిక వర్గాల నాయకులు ఆహ్వానం మేరకు పాల్గొనడం జరిగింది. బిజెపి నుండి ఎంపీ ఈటెల రాజేందర్ ల కాంగ్రెస్ నుండి పీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్ టిఆర్ఎస్ నుండి డాక్టర్ శ్రవణ్ కుమార్ తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ పెద్దలు ఐఏఎస్ అధికారులు లాయర్లు అభిమానులు బీసీ నాయకులు అందరు పాల్గొని పుస్తకావిష్కరణ చేయడం జరిగింది. మొదటగా స్వాగత ఉపన్యాసంలో బీసీ ప్రముఖులు కృష్ణమూర్తి స్వాగతం పలుకుతూ బీసీలకు రాజ్యాధికారమే ముఖ్యమని ఐకమత్యంగా 2029 లో జరిగే ఎన్నికల్లో బీసీ ముఖ్యమంత్రి కావటానికి అందరు ఏకం కావాలని అదే ఉద్దేశంతో నరహరి బీసీల పోరుబాట పుస్తకం రచించడం జరిగింది అందుకుగాను అధికారం సాధిద్దామని పోరుబాట లో అందరూ ఏకమై పోరాడుదామని పిలుపునిచ్చారు. పుస్తక రచయిత ఐఏఎస్ సీనియర్ అధికారి నరహరి బీసీలుఏమి సాధిస్తారని తథనంతరం నరహరి ఐఏఎస్ మాట్లాడుతూ... బీసీ నాయకులు కార్యకర్తలు తప్పక ఈ పుస్తకం చదివి చదివించాలని బీసీల రాజకీయ సాంఘిక సామాజిక ఆర్థిక రాజకీయ న్యాయం కోసం పోరాటమే ముఖ్యమని బీసీల అందరికీ పిలుపునిచ్చారు ఐఏఎస్ అధికారి చిరంజీవి సుదీర్ఘంగా ప్రసంగించి బీసీలు తమ హక్కుల కోసం పోరాటం చేయాలని కోరారు. ఆ తర్వాత ఉద్యమ నాయకులు పూర్ణచంద్రరావు ప్రసంగించిన తర్వాత నరహరి రాసిన బీసీల పోరుబాట పుస్తక ఆవిష్కరణ జరిగింది. ఈ సమావేశంలో డాక్టర్ శ్రవణ్ మహేష్ కుమార్ గౌడ్ ఈటెల రాజేందర్ ప్రసంగించడం జరిగింది. ఈ సమావేశంలో యూనివర్సిటీ ప్రొఫెసర్లు మేధావులు అడ్వకేట్ రాజకీయ నాయకులైన ఈటెల్ రాజేందర్ శ్రవణ్ కుమార్ ప్రముఖ నాయకుడు పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పృథ్వీరాజ్ ముఖ్య నాయకులు మహేందర్ యాదవ్ తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్య వేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ వనపర్తి జిల్లా గొర్రెల మేకల సహకార సంఘం అధ్యక్షులు మధు యాదవ్ మురళీధర్ దేశ్ పాండే, యాదవ్ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు లక్ష్మీ యాదవ్,బెంగళూరు బీసీ నాయకులు లక్ష్మణ్ యాదవ్, బేరి చంద్రశేఖర్ యాదవ్, అనే కమంది పెద్దలు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఫతేనగర్ డివిజన్‌లో మౌలిక సదుపాయాలు కల్పనకు కృషి

కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్



**బాలానగర్, జూన్ 14 (ప్రజాజ్యోతి) :** ఫతేనగర్ డివిజన్ పరిధిలో గల శాస్త్రి నగర్ లో మౌలిక సదుపాయాలు కల్పనకు కృషి చేస్తానని కార్పొరేటర్ మండల సతీష్ గౌడ్ అన్నారు. డివిజన్ పరిధిలోని శాస్త్రి నగర్‌లో స్థానికులతో కలిసి కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ సమస్యలపై పర్యటించారు. పర్యటనలో భాగంగా కమ్యూనిటీ హాల్ ప్రహరీ గోడ కూలింది అని, కొన్ని చోట్ల చిన్న చిన్న డ్రైనేజ్ పైపులు లీక్ అవుతున్నాయని స్థానిక నాయకులు కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ త్వరలో అధికారులతో కలిసి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో కుతాడి రాములు, శివ శంకర్ గౌడ్, బద్రి శంకర్, ప్రవీణ్, ఎర్ర నర్సయ్య, విశ్వనాథ్ పాల్గొనారు.

# అడ్లూరిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన కొమ్మి రెడ్డి

మెట్ పల్లి ప్రతినిధి, జూన్ 14, ప్రజా జ్యోతి :

జగిత్యాల జిల్లా ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు నూతన



మంత్రివర్గంలో తెలంగాణ ప్రభుత్వంచోటు కల్పించిన శుభ సందర్భాన్ని పురస్కరించుకొని కోరుట్ల నియోజకవర్గ పరిధిలో గల కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొమి రెడ్డి లింగారెడ్డి ఆధ్వర్యంలో ధర్మపురి పట్టణంలో ఎస్సీ,ఎస్టీ మైనారిటీ ట్రాంజెం డర్ ట్రైబల్ మైనారిటీ వెల్ఫేర్ సీనియర్ సిటిజన్స్ శాఖమంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు కలిసి పూలమాలలు వేసి శాలువాలతో సత్కరించి మిఠా యిల పంపిణీ కార్యక్రమం చేపట్టి శుభాకాంక్షలు తెలియ జేసినారు, ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు బండ లింగాపూర్ మాజీ ఉపసర్పంచ్ గంగోని బాలయ్య, మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ నేత నాగరాజు,సోమిడి శివ వెంకట్రావు పేట మున్నూరు కాపు సంఘ ప్రతినిధి వేషాల శేఖర్ రెడ్డి , బండలింగాపూర్ సింగిల్ విండో సొసైటీ డైరెక్టర్ నోముల కృష్ణమూర్తి,రిషిత ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ కుడి కారపు ఈశ్వర్ రెడ్డి.యుసుఫ్ నగర్ కాంగ్రెస్ నేత పులి భాస్కర్ రెడ్డి, కాంగ్రెస్ పట్టణ యువ నాయకుడు వెంకి, సుమారు వందమంది కి పైగా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల టౌన్,జూన్ 14, (ప్రజాజ్యోతి)
జగిత్యాల జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా






బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్ 2025 పోటీలను ప్రారంభించిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కరుణాకర్ క్లబ్ సెక్రటరీ రాంగోపాల్ రెడ్డి, అధ్యక్షులు డా.రామకృష్ణ,కార్యదర్శి రామ్మోహన్ రావు,జాయింట్ సెక్రటరీ రమణ,కేడీసీసీ జిల్లా మెంబర్ రామచందర్ రావు,నాయకులు ముస్కు నారాయణ రెడ్డి, కుసరి అనిల్,తోట మల్లికార్జున్,కూతురు రాజేష్,కూతురు శేఖర్,దుమాల రాజ్ కుమార్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# నీట్ -2025 ఫలితాలలో నవ్య బాలికల జూనియర్ కళాశాల జగిత్యాల విద్యార్థినుల ప్రభంజనం



జగిత్యాల్ టౌన్, జూన్ 14,(ప్రజాజ్యోతి)

శనివారం రోజున ప్రకటించిన ఫలితాలలో నవ్య బాలికల జూనియర్ కళాశాల సరిగల్ల శ్రియ 398 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయి లో ర్యాంకు సాధించింది. ఈ సందర్భంగా కళాశాల కరెస్పాండెంట్ శ్రీపాద నరేష్, ప్రిన్సిపల్ గాలిపెల్లి ఈశ్వర్ కుమార్,అధ్యాపకులు సరిగల్ల శ్రియ ను అభినందించారు.

# ముదిరాజ్ సంఘం నాయకులు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ను కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది

జగిత్యాల టౌన్ జూన్ 14 ప్రజా జ్యోతి
జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ని కలిసిన జగిత్యాల ముదిరాజ్ యువజన సంఘం సభ్యులు. ముదిరాజ్ కుల బాంధవుల ఇంటి దైవం శ్రీ పెద్దమ్మ తల్లి బోనాల జాతర పండుగ సందర్భంగా జగిత్యాల మున్సిపల్ ఆధ్వర్యంలో లైటింగ్ చలువ పందిళ్లు మొరం వీధి దీపాలు ఏర్పాటు చేయాలని కోరుతూ ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ గారికి వినతిపత్రాన్ని అందజేశారు.స్పందించిన ఎమ్మెల్యే మున్సిపల్ ద్వారా పెద్దమ్మ తల్లి బోనాల జాతర ఏర్పాట్లను నిబంధనలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కు సూచించారు.
ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ పంబాల రాము,అధ్యక్షులు నీలం పెద్దలు ఉపాధ్యక్షులు రాజేష్ ప్రధాన కార్యదర్శి కట్ట గంగాధర్ సహాయ కార్యదర్శి కట్టరాజ్యం కోశాధికారి జగదీష్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.



# ఫార్ములా - ఈ అక్రమ కేసులో కేటీఆర్ కి మరోసారి నోటీసులు ఇవ్వడం రాజకీయ కక్ష సాధింపే

## బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కి సీబిఐ నోటీసులు జారీ చేయడని తీవ్రంగా ఖండించిన జిల్లా మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్.

జగిత్యాల,జూన్ 14, (ప్రజాజ్యోతి)
జగిత్యాల రూరల్ మండలం గుల్లపేట గ్రామంలో మీడియా సమావేశం లో దావ వసంత మాట్లాడుతూ.ఫార్ములా-ఈ రేస్ లో అవినీతి జరిగిందని కేటీఆర్ పై కేసులు పెట్టి కేటీఆర్ ని ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారు.ప్రపంచ దేశాల్లో ఉన్న ఫార్ముల - ఈ రేస్ ను తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ కు తీసుకవచ్చి బ్రాండ్ ఇమేజ్ పెంచారు.ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ఈ స్కామ్, ఆ స్కామ్ లు అని చెప్పుకుంటూ తెలంగాణ ప్రజలను నమ్మిస్తున్నావ్.కానీ ప్రజలు అన్ని గమనిస్తున్నారు.ఫార్ములా-ఈ రేస్ విషయంలో కేటీఆర్ అసెంబ్లీ లో చర్చ పెట్టమంటే ఎందుకు పెట్ట లేదు అని అన్నారు.ఓటుకు నోటు విషయంలో జైలుకు వెళ్లిన రేవంత్ రెడ్డి అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులు పెట్టిన, ఎన్ని కేసులు పెట్టిన ఎదురుకుంటాం.200 కోట్ల పైన పెట్టి అందాల పోటీలు నిర్వహించావు అవి ఎవరికి అక్కరకి వచ్చాయి.అందాల పోటీలు నిర్వహించి తెలంగాణ ప్రతిష్టను ప్రపంచం ముందు దిగాదార్చిన ఘనత మీది తెలంగాణ ఖ్యాతిని ప్రపంచానికి తెలియజేసిన రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డ రేవంత్‌రెడ్డి కేసు



నాయకుడు కేటీఆర్.ఆరు గ్యారెంటీలు సంవత్సరమైనా అమలు చేయకుండా, ప్రజల గొంతై ప్రశ్నిస్తున్న కేటీఆర్ పై అక్రమంగా కేసు పెట్టారని అన్నారు.చట్టాలను గౌరవించే కుటుంబం కేసీఆర్ కుటుంబం అని అన్నారు.పదేండ్ల కింద నోటుకు ఓటు కుంభకోణంలో నోట్లకట్టలున్న నల్లబ్యాగుతో కూడా ఏసీబీ పరిధిలో పెండింగ్‌లో ఉన్నది.ఏసీబీ కేసులున్న నేపథ్యంలో దోషులెవరో, నిర్దోషులెవరో తేల్చేందుకు జడ్జి సమక్షంలో లై డిటెక్టర్ టెస్టును కేటీఆర్ విసిరిన సవాలు దమ్మూ, ధైర్యం ఈ ముఖ్యమంత్రికి ఉన్నదా? అని ప్రశ్నించారు.ఫార్ములా-ఈ రేస్ కోసం గత బీఆర్ఎస్ ప్రభుత్వం హెచ్ఎండీఏ అధికారిక బ్యాంకు ఖాతా నుంచి పారదర్శకంగా, సాధికారికంగా పంపిన 44 కోట్ల రూపాయలు ఇప్పటికీ ఫార్ములా-ఈ సంస్థ అకౌంట్ లోనే ఉన్నాయి. వాటిని వెనకి రప్పించడం చేతకాని ముఖ్యమంత్రి మరోసారి ఏసీబీ ద్వారా కేటీఆర్ కి నోటీసులు జారీ చేశారు.మొన్న విదేశీ పర్యటనలో కూడా అధికారం లేకపోయినా తెలంగాణలో పెట్టుబడి పెట్టాలని అక్కడి పారిశ్రామికవేత్తలను కోరిన కేటీఆర్,అధికారం ఉన్న లేకపోయినా తెలంగాణ క్షేమం కోరి నాయకులు కేటీఆర్.అక్రమ కేసులు పెట్టి రాక్షస ఆనందం పొందుతున్నారని డైవర్షన్ పాలిటిక్స్ చేస్తూ ప్రజలను మభ్యపెడుతున్నారని.కెసిఆర్ పాలనలో తెలంగాణ ఖ్యాతిని పెంచిన కేటీఆర్ పై అక్రమ కేసులు పెట్టడన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం.
ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఆనంద్ రావు కల్లెడ ప్యాక్స్ చైర్మన్ సందీప్ రావు గుల్లపేట మాజీ సర్పంచు జక్కుల తిరుపతి యూత్ నాయకులు హరీష్ మహేష్ బాలే చందు
నాయకులు తదితరులు ఉన్నారు.

# ప్రమాదంలో మృతి చెందిన యువకుని కుటుంబానికి ఆర్థిక భరోసా

## స్టార్ హెల్త్ సీనియర్ ఏరియా మేనేజర్ కుమార్ గోపు ఆధ్వర్యంలో రూ.10 లక్షల బీమా చెక్కు పంపిణీ

కరీంనగర్ బ్యూరో, జూన్ 14, (ప్రజాజ్యోతి)
ప్రమాదవశాత్తు మృతి చెందిన పాలసీదారుడి కుటుంబానికి స్టార్ హెల్త్ అండ్ అల్లైడ్ ఇన్సూరెన్స్ కంపెనీ ఆర్థిక భరోసా




కల్పిస్తూ తన సామాజిక బాధ్యతను నిర్వర్తించింది. పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం పూసాల గ్రామానికి చెందిన గొల్లపల్లి రాంప్రసాద్ (24) ఇటీవల జరిగిన ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడంతో, ఆయనకు ఉన్న బీమా పాలసీ మేరకు కుటుంబానికి రూ. 10 లక్షల చెక్కును సంస్థ చిత్తశుద్ధితో విడుదల చేసింది.
ఈ బీమా క్లెయిమ్ చెక్కును రాంప్రసాద్ తల్లి గొల్లపల్లి దేవేంద్రకు శుక్రవారం కరీంనగర్‌లో జరిగిన కార్యక్రమంలో ఘనంగా అందజేశారు. కార్యక్రమం స్టార్ హెల్త్ సీనియర్ ఏరియా మేనేజర్ కుమార్ గోపు ఆధ్వర్యంలో నిర్వహించారు.
ఈ సందర్భంగా సంస్థ ఏజెన్సీ మేనేజర్ మదసు సాగర్, ఏజెంట్ జి. అనిల్ కుమార్ మాట్లాడుతూ అవసర సమయంలో బీమా ఒక జీవిత రక్షణగా నిలుస్తుంది. విధి వశంగా ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబానికి మనమిచ్చే ఆర్థిక అండ ఎంతో అవసరం అన్నారు. క్లెయిమ్ ప్రక్రియను వేగంగా పూర్తి చేసి కుటుంబానికి సహాయంగా నిలవడం మా బాధ్యతగా భావిస్తున్నామని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో కరీంనగర్ బ్రాంచ్ సిబ్బంది, గ్రామస్థులు, బాధిత కుటుంబ బంధువులు పాల్గొన్నారు.

# రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామికి ఘన స్వాగతం పలికిన పార్టీ శ్రేణులు అభిమానులు.

## అంబేద్కర్ కాక వెంకటస్వామి విగ్రహాలకు పూలమాలలు వేసిన మంత్రి వివేక్ వెంకటస్వామి.

సుల్తానాబాద్, జూన్ 13(ప్రజా జ్యోతి):
నూతనంగా రాష్ట్ర కార్మిక ఉపాధి పరిశ్రమలు గనుల శాఖ మంత్రిగా పదవి బాధ్యతలు స్వీకరించి మొట్టమొదటిసారిగా తన నియోజకవర్గానికి వెళ్తున్న మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామికి సుల్తానాబాద్ లో ఘన స్వాగతం లభించింది. భారీ బాణాసాంచ పేల్చి ఘనంగా గజమాల శాలువా బోకియాలతో శుభాకాంక్షలు తెలిపిన అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన తర్వాత కాక వెంకట స్వామి విగ్రహం వద్ద విగ్రహానికి భారీ గజమాల వేసి నివాళులు అర్పించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత గాజుల రాజమల్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు కల్వల శ్రీనివాస్, కోడం అజయ్, కొమురయ్య,ఎలిగేడు మండలానికి చెందిన శ్రీనివాస్, తో పాటు పల్లె రామ్ రాజ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఉ నుకొండ శ్రీధర్. సజ్జద్, ఐ ఎన్ టి యూసి జిల్లా ఉపాధ్యక్షులు నీరటి శంకర్, కల్లేపల్లి శంకర్, సంకనపల్లి లక్ష్మయ్య, మామిడిపల్లి బాపయ్య, కోటగిరి



పాపయ్య, బొంకూరి కైలాసం, గాజుల అరుణ్, రఫిక్, పహీం, సాతూరి రవీందర్,తోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

సుల్తానాబాద్ జూన్ 13 (ప్రజా జ్యోతి)
సుల్తానాబాద్ లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షులుగా లయన్ డాక్టర్ జూపల్లి తిరుమల్ రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. లయన్స్ క్లబ్ 24వ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమం శుక్రవారం సాయంత్రం మండల




కేంద్రంలోని స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇన్స్టాలేషన్ ఆఫీసర్ గా పూర్వ జిల్లా గవర్నర్ లయన్ రేకులపల్లి విజయ అధ్యక్షులుగా డాక్టర్ జూపల్లి తిరుమలరావు, ప్రధాన కార్యదర్శిగా ఎరబెల్లి సుధీర్ రావు, కోశాధికారిగా తమ్మనవేని సతీష్, ఉపాధ్యక్షులుగా పూసాల సాంబమూర్తి ఇతర కార్యవర్గ సభ్యులచేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన 320%+% జిల్లా గవర్నర్ నడిపెల్లి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ... సుల్తానాబాద్ లయన్స్ క్లబ్ ద్వారా ప్రజలకు అనేక సేవా కార్యక్రమాలు చేశారని, ఎంతోమంది పేద విద్యార్థుల చదువుకు ఆర్థిక సహాయం, చూపు లేని వారికోసం ఉచిత కంటి చికిత్స శిబిరాలు ఏర్పాటు చేసి ఎంతోమంది అందులకు ఉచితంగా ఆపరేషన్ చేయించారని కొనియాడారు. అలాగే నూతనంగా ఎన్నికైన కార్యవర్గం మరిన్ని ఉత్తమ సేవా కార్యక్రమాలు చేసి క్లబ్బును ఉన్నతంగా నిలపాలని కోరారు. అనంతరం నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు జూపల్లి తిరుమలరావు మాట్లాడుతూ.. నాపై నమ్మకంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు క్లబ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతూ, నాకు అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తూ, సభ్యులందరి సమన్వయంతో రానున్న కాలంలో సుల్తానాబాద్ క్లబ్బును జిల్లాలో ఉత్తమ క్లబ్బుగా తీర్చిదిద్దుతానని తెలిపారు.
ఈ కార్యక్రమంలో జిల్లా 320 జి జిల్లా గవర్నర్ లయన్ నడిపెల్లి వెంకటేశ్వరరావు, పూర్వ జిల్లా గవర్నర్ రేకులపల్లి విజయ, జి.ఎం.టి(డీ) బంక రామస్వామి, జి.ఈ.టి (డి) మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, రీజియన్ చైర్మన్(డి) రేకులపల్లి శశాంక, జోన్ చైర్మన్(డి) మాటేటి సంజీవ్ కుమార్, జిల్లా కో-ఆర్డినేటర్లు వలస నీలయ్య, మాటేటి శ్రీనివాస్, జూలూరి అశోక్, పూర్వ అధ్యక్షులు గజబీంకర్ జగన్, ధీకొండ భూమేష్, గుడిమల్ల కనకయ్య, సభ్యులు పిట్టల వెంకటేశం, రాయల్ల నవీన్, కట్ల సంపత్, ఆడెపు పాండు, పూసాల రామకృష్ణ, కోదూరి వెంకటేశం, పల్ల అనిల్ కుమార్, నాగమల్ల ప్రశాంత్, పల్ల శరత్, చకిలం వెంకటేశ్వర్లు, ఏనుగు నరేందర్ రెడ్డి, ఆడెపు సదానందం, దావల్ల నరేందర్, తాటిపల్లి రాజు, దాసరి ప్రసాద్, నోముల వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు

# రక్తదాతలకు సన్మానం

మెట్ పల్లి ప్రతినిధి,జూన్ 14,ప్రజా జ్యోతి:

ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా అమ్మా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉత్తమ రక్తదాతల అనుసంధాన కర్తలను ఘనంగా సన్మానించారు. ప్రపంచ వ్యాప్తంగా ప్రతిరోజు 38000 మందికి రక్తం అవసరం అవుతుంది. ఆ రక్తాన్ని



ఎటువంటి కృతిమ పరికరాలతో తయారు చేసేది కాదు, ఒక మనిషి నుండి మరొకరికి స్వయంగా రక్తాన్ని తీసి పేషెంట్ కు ఎక్కించడం జరుగుతుంది. అలాంటి రక్తాన్ని అవసరం అయినప్పుడు రక్తదాతలను పంపించే రక్తదాతల అనుసంధాన కర్తలను అమ్మా చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు పుల్ల శ్రీనివాస్, ఐ.ఎం.ఏ మెట్పల్లి పట్టణ అధ్యక్షులు డా|| గంగా సాగర్ , ఐ.ఎం.ఏ ప్రధాన కార్యదర్శి డా|| రవి సన్మానించడం జరిగింది. ఐ.ఎం.ఏ అధ్యక్షులు డా|| గంగా సాగర్ మాట్లాడుతూ 18 సంవత్సరల వయస్సు నిండిన యువతి, యువకులు ఎలాంటి అనుమానాలు, అపోహలు లేకుండా రక్తదానం చెయ్యవచ్చు అని, ప్రజలలో రక్తదానం పట్ల అవగాహన కల్పించడం కోసం ఐ.ఎం.ఏ తరుపున పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.
కార్యక్రమంలో వివిధ స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులను అభినందించి సన్మానించడం జరిగింది.

# ట్రోఫీ లు గెలుచుకున్న సైనిక్ పాఠశాల విద్యార్థులు

చొప ్పద ండి, జూన్ 14 (ప్రజా జ్యోతి):



చొప ్పద ండి మండలం రుక్మాపూర్ సైనిక్ పాఠశాల విద్యార్థులు ఇటీవల జరిగిన పలు టోర్నమెంట్లలో ట్రోఫీలు గెలుచుకున్నట్లు ప్రిన్సిపాల్ జి. కాళహస్తి తెలిపారు. అజయ్(9వతరగతి) అనే విద్యార్థి హైదరాబాద్, ఘట్కేసర్ ఫైన్ ఆర్ట్స్ పాఠశాలలో జరిగిన పోటీల్లో వేదిక్ మాథ్స్, కార్టూన్ మేకింగ్ లో బెస్ట్ పెర్ఫార్మర్ ట్రోఫీ గెలుచుకున్నాడు.నరేష్(12 వ తరగతి) నిజామాబాదులో జరిగిన జూనియర్స్ స్టేట్ లెవెల్ బాక్సింగ్ టోర్నమెంట్లో బెస్ట్ అప్కమింగ్ బాక్సర్ ట్రోఫీ అందుకున్నాడు. కాగా దుర్గరాజ్ (9వ తరగతి)అనే విద్యార్థి ఆదిలాబాద్ లో జరిగిన రాష్ట్ర జూనియర్ హాకీ టోర్నమెంట్లో ప్రత్యేక బహుమతి సాధించాడు. ట్రోఫీలు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపల్ కాళహస్తి అభినందించారు.

# రాజీ మార్గమే రాజ మార్గం. లోక్ అదాలత్ లతో సమ న్యాయం

సుల్తానాబాద్ జూన్ 13 (ప్రజా జ్యోతి)
రాజీ మార్గమే రాజ మార్గం అని, లోక్ అదాలత్ లతో ఇరువర్గాలకు సమ న్యాయం అందుతుందని సుల్తానాబాద్ జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేష్ అన్నారు. శనివారం జాతీయ లోక్ అదాలత్ ను పురస్కరించుకుని మండల న్యాయసేవాదికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక మున్సిఫ్ కోర్టు అవరణలో లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి గణేష్ మాట్లాడుతూ లోక్ అదాలత్ లో కక్షిదారులకు సత్వర న్యాయం జరుగుతుందని, రాజీ మార్గంతో కేసులు పరిష్కరించుకోవచ్చునీ, తద్వారా ఇరువర్గాలకు సమ న్యాయం అందుతుందని అన్నారు. క్షణికావేశంలో చేసిన నేరాల వల్ల భవిష్యత్తు కోల్పోతారని, వ్యయ్య ప్రయాసలకు గురికాకుండా ఉండేందుకు లోక్ అదాలత్ లలో కేసులను పరిష్కరించుకోవాలని సూచించారు. లోక్ అదాలత్ లో పలు క్రిమినల్, చెక్ బౌన్స్, కుటుంబ తగాదాలు, సివిల్ కేసులకు సంబంధించిన 467 కేసులు పరిష్కరించినట్లు కోర్టు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మేకల తిరుపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శి భోయిని భూమయ్య, ఏజీపి దూడం ఆంజనేయులు, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ నేరెళ్ల శంకరయ్య, లోక్ అదాలత్ సభ్యులు మాదూరి ఆంజనేయులు, చీకటి సంతోష్ కుమార్, న్యాయవాదులు పబ్బతి లక్ష్మీకాంత రెడ్డి, ఆవుల లక్ష్మి రాజం, వొడ్నాల రవీందర్, ఆవునూరి సత్యనారాయణ, జోగుల రమేష్ లతో పాటు పలువురు న్యాయవాదులు, పోలీస్ సిబ్బంది, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.



## మిస్ట్ కళాశాల నుంచి 35 మందికి ఉద్యోగాలు.

సత్తుపల్లి జూన్14(ప్రజా జ్యోతి).

మండల పరిధిలోని కొత్తూరు గ్రామంలో గల మదర్ తెరిసా ఇంజనీరింగ్ అటానమస్ కళాశాలలో శనివారం క్యాంపస్ ప్లేస్మెంట్ డ్రైవ్ కార్యక్రమాన్ని అపోలో ఫార్మసీ ఆధ్వర్యంలో




ఏర్పాటు చేశారు. ఈ స్పెషల్ డ్రైవ్ కు కళాశాల ఫార్మాసి విద్యార్థులు 35 మంది ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చల్లా శ్రీనివాసరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విధంగా ఉద్యోగాలు సంపాదించడం పట్ల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ చలసాని సాంబశివరావు మాట్లాడుతూ ఉపాధి అవకాశాలు మా కళాశాలలో మెండుగా ఉన్నాయని, విద్యార్థులకు ఉన్నత విద్యతోపాటు ఉపాధి మెరుగ్గా ఉండేవిధంగా నైపుణ్యాలను పెంచి భవిష్యత్తులో స్థిరపడే అందుకు విద్యను అందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జయవరపు కుమార్ రాజా, ఐక్యుఎసి కోఆర్డినేటర్ డాక్టర్ దాసరి ప్రవీణ్ కుమార్, కళాశాల చైర్మన్ కంచర్ల సత్యనా రాయణ లు వారిని అభినందించారు.

## ప్రియదర్శిని అధ్యాపకుడు యం.వి.ఆర్ కి డాక్టరేట్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక రైతు కుటుంబం నుండి వచ్చిన చదువే లక్ష్యంగా తాత స్ఫూర్తితో రెండు దశాబ్దాలకు పైబడి అధ్యాపకునిగా ప్రియదర్శిని కళాశాలలో పనిచేస్తూ మద్దినేని వెంకటేశ్వరరావు నిరంతర తపనతో,పట్టుదలతో డాక్టరేట్ సాధించటం కళాశాలకు,స్వగ్రామానికి గర్వకారణమని ప్రియదర్శిని మహిళా ఇంజనీరింగ్ కళాశాల ఛైర్మన్ డాక్టర్ కాటేపల్లి.నవీన్ బాబు,అన్నారు. అన్నామలై విశ్వవిద్యాలయం కంప్యూటర్ సైన్స్ విభాగానికి చెందిన ఆచార్య యన్.సుబ్రహ్మణ్యం పర్యవేక్షణలో "డైనమిక్ రిసోర్స్ అలకేషన్ అండ్ లోడ్ బాలెన్సింగ్ ఇన్ క్లౌడ్



ఎన్విరాన్ మెంట్ " అనే అంశంపై చేసిన పరిశోధనకు గాను అన్నామలై విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రదానం చేసింది. కళాశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో ఛైర్మన్ డాక్టర్ కాటేపల్లి నవీన్ బాబు మాట్లాడుతూ మద్దినేని వెంకటేశ్వరరావు సాధారణ గ్రామ స్థాయి నుండి అంచెలంచెలుగా ఎదిగి డాక్టరేట్ సాధించటం అధ్యాపక వర్గానికి స్ఫూర్తి అన్నారు.అనంతరం మద్దినేనిని సన్మానించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.గోపాల్,అకడమిక్ డైరక్టర్ అట్లూరి.వెంకటరమణ, సిఎస్సి విభాగాధిపతి ఇంజం నరసింహారావు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ వి రామారావు, యం.శివకుమార్ వివిధ శాఖాధిపతులు,అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

## మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

కొత్తగూడెం కలెక్టరేట్, జూన్ 14, ప్రజా జ్యోతి

ఈ నెల 16 న సోమవారం జరుగు రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి రైతులతో ముఖాముఖి మాట్లాడుతారని, ఈ కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశించారు. సోమవారం నిర్వహించే రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా సాయంత్రం నాలుగు గంటలకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రైతులతో ముఖాముఖి మాట్లాడునున్న నేపథ్యంలో కార్యక్రమ ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో శనివారం కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఉన్న 58 రైతువేదికలలో రైతు నేస్తం కార్యక్రమం నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. సోమవారం అన్ని రైతు వేదికలను పండుగ వాతావరణం లో మామిడి తోరణాలు, రంగవల్లులతో అలంకరించాలని అధికారులను ఆదేశించారు. అదే రోజు మధ్యాహ్నం రెండున్నర గంటలకే రైతు వేదిక వద్దకు రైతులు చేరుకునేలా చర్యలు చేపట్టాలన్నారు ,ఆడియో , వీడియోలో ఎలాంటి సాంకేతిక లోపాలు తలెత్తకుండా సరిచూసుకోవాలని, ఏవైనా సమస్యలు ఉంటే రేపటిలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. రైతు వేదికలకు విచ్చేసే రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. మహిళా రైతులు కూడా పెద్ద ఎత్తున హాజరు అయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులకు ఆహ్వానాలను పలకాలని అధికారులకు సూచించారు. ప్రతి రైతు వేదికలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిలో ఎంత మంది రైతులకు ఎంత మొత్తంలో రైతు భరోసా జమ అవుతున్నదో వివరాలను అందుబాటులో ఉంచాలన్నారు. రైతు వేదికలకు పెద్ద ఎత్తున రైతులు హాజరవుతారు కాబట్టి, రైతు వేదికల వెలుపల ఏబిసిడి డ్రైవ్ పై అవగాహన కల్పించే విధంగా స్టాల్స్ ను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. రైతు నేస్తం కార్యక్రమానికి రైతు వేదిక పరిధిలో మునగ సాగు చేపట్టి లబ్ధి చేకూరిన రైతులను ఆహ్వానించి వారి ద్వారా ఇతర రైతులకు మునగ సాగు ద్వారా వచ్చే లాభాలపై అవగాహన కల్పించాలన్నారు. రైతు నేస్తం కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా ఉన్న ఏపీఎంలు కూడా హాజరు కావాలని, దాని ద్వారా వారు మహిళా సమైక్య సభ్యులకు అజోల్ల పెంపకం, బయోచార్ తయారీ, చేపల పెంపకం తదితర వాటిపై సభ్యులకు అవగాహన కల్పించడం ద్వారా వారు ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చు అని కలెక్టర్ సూచించారు. ఇంకుడు గుంతల నిర్మాణంలో దేశం మొత్తం జిల్లా వైపు చూస్తుందని దీనికి సహకరించిన ప్రతి అధికారి, ఉద్యోగస్తులను కలెక్టర్ అభినందించారు. రానున్న వర్షాకాలంలో ఎక్కడైతే వర్షం నీరు నిలుస్తుందో అక్కడ వెంటనే ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలని ఆదేశించారు.

# లోక్ అదాలత్ ద్వారా రాజీ చేసుకున్న కేసులకు శాశ్వత పరిష్కారం

### జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జి. రాజగోపాల్

### లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక లోక్ అదాలత్ లో కేసును ఇరుపక్షాలు రాజీ చేసుకుంటే శాశ్వత పరిష్కారం లభిస్తుందని, అంతిమ తీర్పుపై ఎటువంటి అప్పీల్ కు అవకాశం వుండదని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జి. రాజగోపాల్ తెలిపారు.శనివారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయ ఆవరణలో న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.వి. చంద్రశేఖర్ రావు అధ్యక్షతన నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో అదనపు జిల్లా సెషన్స్ జడ్జ్ కె. ఉమా దేవి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు టి. వెంకటేశ్వర్ రావు లతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయ మూర్తి జి. రాజగోపాల్ మాట్లాడుతూ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకొని సివిల్, రాజీపడదగ్గ క్రిమినల్ కేసులు రాజీ చేసుకోవాలని, ఎటువంటి రుసుము, సమయం వెచ్చించాల్సిన అవసరం లేదని తెలిపారు.లోక్ అదాలత్ ద్వారా పెండింగ్ కేసులు సత్వర పరిష్కారమే కాకుండా ప్రీ లిటిగేషన్ (భార్య భర్తల కేసులు, డబ్బు సంబంధించిన కేసులు, సివిల్ తగాదాలు) కూడా పరిష్కారం అవుతాయని అన్నారు. చెక్ బౌన్స్ కేసులు చర్చల ద్వారా లోక్ అదాలత్ లో పరిష్కారం చేసుకోవచ్చని అన్నారు.మోటార్ వాహన ప్రమాద కేసులు, అక్క చెల్లెల్లు, అన్నదమ్ముల కేసులు, భార్య భర్తల మధ్య వివాద కేసులను లోక్ అదాలత్ ద్వారా సెటిల్మెంట్ చేసుకోవాలని అన్నారు. న్యాయ సేవా సంస్థ కోర్టు దగ్గర రెగ్యులర్ గా అందుబాటులో ఉంటుందని, మన దగ్గర స్పెషల్ మీడియేషన్ సెంటర్, శిక్షణ పొందిన మీడియేటర్స్ కూడా ఉన్నారని, వారి సహకారంతో కేసులు పరిష్కరించుకోవచ్చని అన్నారు.లోక్ అదాలత్ ద్వారా ఖమ్మం జిల్లాలో ఇప్పటి వరకు 3 వేల 500 సివిల్, క్రిమినల్ కేసులను రాజీ చేసామని తెలిపారు. 62 మోటార్ వెహికల్ ప్రమాద కేసులలో రాజీ ద్వారా 2 కోట్ల 80 లక్షల పరిహారం ఇప్పించడం జరిగిందని అన్నారు. లోక్ అదాలత్ లో కక్షిదారులు, భీమా కంపెనీలు కూర్చొని మాట్లాడుకుంటే సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు.న్యాయవాదులు వ్యవస్థలో ఒక భాగమని, వారి సహకారంతో కక్షిదారులకు



మంచి తీర్పు వచ్చే అవకాశం ఉంటుందని అన్నారు. లోక్ అదాలత్ ను కక్షిదారులు పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని సూచించారు.బార్ అసోసియేషన్ అధ్యక్షులు టి. వెంకటేశ్వర్ రావు మాట్లాడుతూ ప్రజల హక్కులను కాపాడే పవిత్ర బాధ్యత న్యాయవాదులకు ఉంటుందని అన్నారు. న్యాయవాద సేవలను ప్రతి ఒక్కరు గుర్తించాలని అన్నారు. లోక్ ఆదాలత్ ద్వారా ప్రజల సమస్యలకు పరిష్కారం లభిస్తుందని, అనవసరంగా ప్రైవేట్ సెటిల్మెంట్స్ చేసుకోవాల్సిన అవసరం లేదని అన్నారు.రోడ్డు ప్రమాదంలో కుమారుడిని కోల్పోయిన వృద్ధ మహిళ గొడ్ల రత్తమ్మ తరపున న్యాయవాది ఇమ్మడి లక్ష్మీనారాయణ కేసు దాఖలు చేయగా సత్వర పరిష్కారం చేసి హెచ్.డి.ఎఫ్.సి. బ్యాంకు ద్వారా 11 లక్షల 50 వేల రూపాయలకు అవార్డ్ అందజేశారు. భవాని, వీరభద్రం భార్య భర్తల వివాదానికి సంబంధించిన కేసు రాజీ ద్వారా పరిష్కరించడం జరిగింది.అనంతరం పాత్రికేయులతో జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.రాజగోపాల్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లా కోర్టు పరిధి లోనే కాకుండా సత్తుపల్లి, మధిర కోర్టులలో కూడా జాతీయ న్యాయ సేవాధికారి సంస్థ సూచనలు, సలహా మేరకు జాతీయ లోక్ అదాలత్ జరుపుకుంటున్నామని అన్నారు. సివిల్ కేసుల పరిష్కారానికి వీటిని వినియోగించుకోవచ్చని అన్నారు. మనకు సమయం ఆదా అవుతుందని అన్నారు. రాజీ చేసుకోవాల్సిన క్రిమినల్ కేసులు, చెక్కు బౌన్స్ కేసులకు కూడా సెటిల్ చేయడం జరుగుతుందని అన్నారు.లోక్ అదాలత్ వల్ల ప్రజలలో మంచి వాతావరణం ఏర్పడుతుందని, వివాదాలు తగ్గిపోతాయని అన్నారు. ప్రశాంత వాతావరణం ఉంటే అభివృద్ధి వేగవంతం అవుతుందని, రాజీ మార్గమే రాజ మార్గమని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు కర్రి ఉమాదేవి, దేవినేని రామప్రసాదరావు, వి. శీనయ్య, యం.అర్చన కుమారి, యం. కల్పన, టి.మురళి మోహన్, కే.వి. చంద్ర శేఖర్ రావు, కాసరగడ్డ దీప, బెక్కమ్ రజని, ఏపూరి బిందు ప్రియ, వి.మాధవి, బి. నాగ లక్ష్మి, బార్ అసోసియేషన్ గద్దల దిలిప్ కుమార్, కార్యవర్గ సభ్యులు, న్యాయవాదులు, ఇన్సూరెన్స్ కంపెని న్యాయవాదులు బండారుపల్లి గంగాధర్, పి. సంధ్య రాణి, కొత్తపల్లి రామారావు, స్వర్ణ రాంబాబు, మందడపు శీనివాసరావు, న్యాయ శాఖ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## రాజీ మార్గమే రాజీ మార్గం

ఇల్లందు, జూన్ 14, ప్రజాజ్యోతి:

లోక్ అదాలతో రాజీ పడితే ఇరు వర్గాలు గెలిచినట్లే ఇల్లందు ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి అన్నారు. శనివారం ఇల్లందు జడ్జి కోర్టు ఆవరణంలో జాతీయ లోక్ అదాలత్ ను ఇల్లందు మండల న్యాయ సేవ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ కక్షిదారులు క్షణికావేశంలో పెట్టుకున్న పోలీస్ కేసులు రాజీ పడదగిన, మనోవర్తి, గృహింస, చెక్ బౌన్స్, ప్రామిసరీ నోటు కేసులు పరిష్కరించుకోవచ్చని పేర్కొన్నారు. ఒకసారి లోక్ అదాలత్ లో రాజీ పడినట్లయితే పైకోర్టుకు వెళ్లి అప్పిల్ అవకాశం ఉండదని, కక్షిదారులు గ్రామస్థాయిలో పెద్దమనుషుల సమక్షంలో రాజీ చేసుకున్న కేసులలో వారు చేసే అగ్రిమెంట్లకు చట్టబద్ధత ఉండవన్నారు. కోర్టు కు వచ్చి లోక్ అదాలత్ ద్వారా రాజీ పడినట్లయితే చట్టబద్ధత ఉంటుందని, కక్షిదారులు పంతాలకు పోకుండా లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.




అనంతరం ఇల్లందు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జడ్జి కక్షిదారులకు మొక్కలను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కె. ఉమామహేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కీర్తి కార్తిక్, సీనియర్ న్యాయవాదులు పెద్దూరి వెంకట నరసయ్య, పప్పుల గోపీనాథ్, దంతాల ఆనంద్, ఎస్. వెంకటేశ్వర్లు, జూనియర్ న్యాయవాదులు, పోలీస్, కోర్టు, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

# సమావేశంలో మాట్లాడుతున్న పోలిశెట్టి వెంకటేశ్వర్లు

### ప్రధాని మోడీ పాలన లోనే దేశం సుభిక్షం

పొనిశెట్టి వెంకటేశ్వర్లు

భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాలన లోనే దేశం సుభిక్షంగా ఉందని బిజెపి పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు, దేశ ప్రధాని నరేంద్ర మోడీ 11 సంవత్సరాల పాలనపై శనివారం పాల్వంచలో ఏర్పాటుచేసిన కార్యకర్తల సమావేశంలో దక్కుతుందన్నారు ,1.6 కోట్ల యువతకు యుగ నైపుణ్యాలు అందించారని, దేశం అంతట 1.6 లక్షల స్టార్టప్ లు పెట్టారని, 74 ఉండే విమానాశ్రయాలు 160 కి పెంచడం జరిగిందన్నారు, ప్రపంచం లోనే 4 వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ను తీర్చిదిద్దారన్నారు, ప్రపంచం లోనే ఎత్తైన రైలు వంతెన చీనాబ్ వంతెన రహదారులు 9100 నుండి 1,46 లక్షల కిలోమీటర్లకు నిర్మించారని, రోడ్డు రవాణా కు జాతీయ రహదారు లకు బడ్జెట్ లో 570 శాతం పెంపుదల చేయడం, హిందువుల 500 ల సంవత్సరాల కళ అయోధ్య రామమందిరం ను నిర్మించడం, దేశం నుండి తరలించ బడ్డ 642 కళ ఖండాలను తిరిగి మన దేశానికి తిరిగి



పోలిశెట్టి మాట్లాడుతూ ప్రధాని మోడీ అన్ని రకాల ప్రజలను దృష్టిలో పెట్టుకొని అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వాటిని అమలు చేస్తుండడంతో దేశం శరవేగంగా అభివృద్ధి చెందుతుంది అని అన్నారు ,మోడీ పాలన లో దేశం లోని 4 కోట్ల పేద కుటుంబాలకు ఇళ్ల నిర్మాణం చేపట్టారని, 81 కోట్ల కుటుంబాలకు రేషన్ బియ్యం అందించడం, 55 కోట్ల ప్రజలకు ఆయుష్మాన్ భారత్ పథకం క్రింద వైద్య సేవలు, పి ఎం కిసాన్ పథకం క్రింద రైతులకు 3.7 లక్షల కోట్లు లబ్ధి చేకూర్చాలని , ప్రధాన మంత్రి ఫసల్ బీమాయోజన పథకం క్రింద 1.75 లక్ష కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు, అదేవిధంగా రైతులకు (మద్దతు ధర ఎం ఎస్ పి 150శాతం పెంచారని, 490 కొత్త యూనివర్సిటీలు,8100 కొత్త కాలేజిలు మంజూరు చేసిన ఘనత ప్రధాని మోడీకే నిర్మాణం,130 ప్రపంచ స్థాయి వందే భారత్ రైళ్లు అదేవిధంగా అమృత్ భారత్ రైల్వే పథకం క్రింద 1300 రేల్వే స్టేషన్ల పునరాభివృద్ధి చేశారన్నారు, అదేవిధంగా 7 కొత్త ఐ ఐ టి లు, 8 కొత్త ఐ ఐ ఎం లు, 16 కొత్త ఎయిమ్స్ లు నిర్మించారని, 12 లక్షల వరకు ఆదాయపు పన్ను మినహాయింపు కల్పించడం, 5 నుండి 23 నగరాల కు మెట్రో రైళ్ల విస్తిరణ (248 కిలోమీటర్ల నుండి -1000 కిలోమీటర్లు చేశారన్నారు, మహిళ సాధికారతకు 52.5 కోట్ల ముద్ర రుణాలు,90 లక్షల పైన స్వయం సహాయక సంఘాల ద్వారా రుణాలు,10 కోట్ల గ్రామీణ మహిళలు స్వయం సంవృద్ధిగా ఎదగటానికి తోడ్పాటు అందించడం జరిగిందన్నారు, 12 కోట్ల కుటుంబాలకు టాయిలెట్స్ ,10 కోట్ల కు పైగా ఉజ్వల పథకం క్రింద గ్యాస్ కనెక్షన్లు,15.6 కోట్ల కుటుంబాలకు మంచి నీటి పంపు కనెక్షన్లు కల్పించారని, జాతీయ తీసుకురావడం, 740 కి పైగా నేరుగా కేంద్ర రంగ పథకాలు , 65 కి పైగా కేంద్ర ప్రయోజన పథకాలు మోడీ నాయకత్వం లో అమలు అవుతున్నాయి అని అన్నారు ,కేంద్ర పథకాలకు ఈ రాష్ట్ర ప్రభుత్వం వారి బొమ్మలు వేసుకొని ప్రచారం చేసుకుంటుందన్నారు, ఇవన్నీ ప్రజలు గమనిస్తున్నారని, తెలంగాణ రాష్ట్ర%శీ% లో కూడ డబుల్ ఇంజెన్ సర్కార్ రావాలని ప్రజలు కోరుకుంటున్నారని ఈ సందర్భంగా పోలిశెట్టి అన్నారు ,ఈ కార్యక్రమం బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ దున్నపోతుల రాజు,దాసరి రమేష్,సర్దార్ సురేష్ ,బత్తుల వెంకటేశ్వర్లు,భట్టు నరేష్,గుండు రాజు,మాదారపు లక్ష్మణ్,మాలోత్ ప్రశాంత్,కేసరి గిరి గౌడ్, ఎస్.కె ,నాగూర్ మీరా,మోహన్ రావు, కిట్టు,విజయ్,రాంబాబు,శేఖర్,రమేష్,రుద్ర,కిరణ్,సత్యం లు పాల్గొన్నారు

## ఎలవర్తి కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి తుమ్మల.

సత్తుపల్లి జూన్14(ప్రజా జ్యోతి).

ప్రముఖ విద్యాసంస్థల అధినేత చలసాని సాంబశివరావు వారి వదిన ఎలవర్తి విజయలక్ష్మి గత కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో మృతి



చెందినారు. శనివారం ఆమె దిశదిన కర్మ కావడంతో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వారి స్వగృహానికి వెళ్లి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి,ఘన నివాళి అర్పించారు. మృతికి గల కారణాలు తెలుసుకొని కుటుంబ సభ్యులకు సంతాపం,సానుభూతి వ్యక్తం చేశారు. సంతాపం వ్యక్తం చేసిన వారిలో కాంగ్రెస్ సీనియర్ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్, చల్లగుండ్ల నరసింహారావు, గొర్లమారి రామ్మోహన్ రెడ్డి, కొప్పుల నరేందర్ రెడ్డి,దొడ్డ శ్రీనివాసరావు,ఇమ్మినేని ప్రసాద్,వెల్ది జగన్మోహన్రావు, నున్న రత్నాకర్,పైడి వెంకటేశ్వరరావు,గాదె చెన్నారావు,టోపీ శ్రీను, వినుకొండ కృష్ణ తదితరులు ఉన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల ఇన్సూరెన్స్ ప్రైవేట్ పరం చేయవద్దు.. ఏ.ఐ.టి.యూ.సి

సత్తుపల్లి జూన్14(ప్రజా జ్యోతి).

.సత్తుపల్లి పట్టణంలోని భవననిర్మాణ కార్మికుల అడ్డాల వద్ద శనివారం సమావేశాలు నిర్వహించినారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ నాయకులు మాట్లాడుతూ, భారతదేశవ్యాప్తంగా 1996 కార్మిక చట్టం ప్రకారం దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో భవన నిర్మాణ కార్మికులకు




సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసింది సంక్షేమ బోర్డు వల్ల భవన నిర్మాణం కార్మికులు అనేక సంక్షేమ ఫలాలు అందుకుంటు న్నారని వీటిని భావననిర్మాణ కార్మికులకు దూరం చేసే ప్రక్రియలో భాగంగా ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు కట్టబెట్టడం కోసం కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం పూనుకుంటుందని రామకృష్ణ అన్నారు. తక్షణమే కేంద్రంలోని మోడీ ప్రభుత్వం సంక్షేమ బోర్డును ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇచ్చే ప్రతిపాదనను తక్షణమే విరమించుకోవాలి, ప్రభుత్వాన్ని ఏఐటియుసి డిమాండ్ చేసింది. సంక్షేమ బోర్డుని కాపాడుకునే దానికోసం ఈనెల 17న హైదరాబాదులోని సంక్షేమ భవనం ముట్టడించినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల పార్టీ కార్యదర్శి తడక మల్ల యోబు,హౌస్ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ నియోజకవర్గ అధ్యక్షులు షేక్ సత్తార్, నందిపాటి శీను, వెంకన్న, కోటేశ్వరావు,శివ. వెంకటేశ్వరరావు, కళ్యాణ్. సుబ్బారావు,తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన మంత్రి తుమ్మల.

సత్తుపల్లి జూన్14(ప్రజా జ్యోతి).

పట్టణానికి చెందిన వడ్లమూడి కాశిబాబు, వసుంధరల మనవరాళ్ల నూతన వస్త్రాలంకరణ శనివారం పట్టణంలో ఏర్పాటు చేశారు. ఈ



కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్రం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన చిన్నారులకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఆశీర్వదించిన వారిలో చల్లగుండ్ల నరసింహారావు, కూసంపూడి నరసింహారావు, వెల్ది జగన్మోహన్రావు, నున్నా రత్నాకర్ రావు,ఇమ్మినేని ప్రసాద్, గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి,వినుకొండ కృష్ణ, కిట్టు తదితరులు ఉన్నారు.

## అభివృద్ధి కార్యక్రమాలకు డిగ్రీ కాలేజీని పరిశీలించిన డాక్టర్ మట్టా.

సత్తుపల్లి జూన్14(ప్రజా జ్యోతి).

పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలను రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ కాలేజీ ఆవరణాన్ని శనివారం పరిశీలించారు. విద్యా సంవత్సరం మొదలవడంతో విద్యార్థులకు నూతన షెడ్లు ఏర్పాటు చేయుటకు పరిశీలించారు. డిగ్రీ కళాశాల భవన అభివృద్ధి కి కార్యక్రమాలు నిర్వహించడానికి, కళాశాల ప్రిన్సిపాల్ తో కలిసి క్రీడా ప్రాంగణం, క్రికెట్ ఆడే ఆటగాళ్ల నుంచి పలు సూచనలు తీసుకున్నారు. కళాశాలలోని ఇండోర్ గేమ్స్, అవుట్ డోర్ గేమ్స్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఉదయం,సాయంత్రం ఎంతమంది వాకింగ్ చేస్తున్నారు వాళ్ళకి ఏమేమి సౌకర్యం ఏర్పాటు చేయాలని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిగ్రీ కళాశాల లో ఎంతో మంది విద్యార్థులు చదువుకొని ఉన్నత స్థితిలో ఉన్నారని, దాని అభివృద్ధికి వెనకాడేది లేదని, అభివృద్ధి చేయటం వలన విద్యార్థులకు ఎంతగానో ఉపయోగప డుతుందని అన్నారు. ఆయన వెంట ఇమ్మినేని ప్రసాద్ ,దొడ్డ శ్రీనివాసరావు, గొర్లమారి రామ్మోహన్ రెడ్డి తదితరులు ఉన్నారు.



## ప్రతి ఇంట్లో పండగ వాతావరణం

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ (ప్రజాజ్యోతి ), 14 జూన్ :
మూడు నెలల బియ్యం ఒకేసారి పంపిణీతో ప్రతి ఇంట్లో పండుగ వాతావరణం. నెలకొంటుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. మెదక్ మున్సిపాలిటీలోని ఒకటో వార్డ్ ఔరంగాబాద్ లోని రేషన్ షాపును జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ మూడు నెలల సన్న బియ్యం జూన్ నెలలోనే సరఫరా చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నందున అధికారులు సన్న బియ్యం పంపిణీలో జాప్యం చేయరాదని



వేగవంతం చేయాలన్నారు.సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం గతంలో ఎన్నడు లేని విధంగా దేశంలో ఎక్కడ పంపిణీ చేయని సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్రంలోని నిరుపేదలకు ఈ సంవత్సరం ఉగాది పర్వదినం నుండి ప్రారంభం కావడంతో జిల్లాలో సన్న బియ్యం తీసుకుంటున్న ప్రతి నిరుపేద కుటుంబాలలో సంబరాలు నెలకొన్నాయని చెప్పారు. జిల్లాలో మొత్తం 2,16,716 రేషన్ కార్డులు ఉన్నాయని. వీటి ద్వారా నెలకు 520 ఎఫ్ పీ షాపుల ద్వారా సుమారు 4,522 మెట్రిక్ టన్నుల బియ్యం పంపిణీ చేయబడుతుందని తెలిపారు. మూడు నెలల కోటా కలిపి మొత్తం 13,922 మెట్రిక్ టన్నులు అవసరం. ఇందులో 8,800 మెట్రిక్ టన్నులు (సుమారు 65%) ఇప్పటికే జిల్లాలోని 7 ఎంఎ ల్ ఎస్ పి స్టోరేజ్ పాయింట్ నుంచి 520 ఏఫ్ పి షాపులకు తరలించబ డిందన్నారు.మూడు నెలలకు సరిపడా బియ్యం ఈనెల 1వ తేదీ నుండి ప్రారంభించిన ఈ కార్యక్రమాన్ని ఈ నెల 30వ తేదీ వరకు కొనసాగించ నున్నారు. మూడు నెలల బియ్యాన్ని తీసుకున్న ప్రతి నిరుపేద కుటుంబం ఇంట్లో పండుగ వాతావరణం నెలకొందని వివరించా రు.పేదల ఇబ్బందులను గుర్తించిన ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేయడం ఎంతో గొప్ప విషయమని నిరుపేద కుటుంబాల లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు నేస్తం కార్యక్రమానికి పగడ్బందీగా ఏర్పాట్లు

### పండుగ వాతావరణంలో కార్యక్రమ నిర్వహణ

### పరిశీలించిన జిల్లా కలెక్టర్

మెదక్ (ప్రజాజ్యోతి) 14 జూన్ :
హవేలీ ఘన్పూర్ మండలం రైతు వేదికలో 16 న జరిగే రైతు నేస్తం కార్యక్రమ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు. ఈ సందర్భంగా మైక్ ఏర్పాట్లు, వీడియో కాన్ఫరెన్స్ సిస్టం రైతులకు సీటింగ్ కెపాసిటీ. సంబంధిత వివరాలను





వ్యవసాయ శాఖ అధికారి వినయ్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి రైతులతో ముఖాముఖి మాట్లాడతారని, ఆ ప్రసారాన్ని అన్ని రైతునేస్తం కేంద్రాల్లో ప్రత్యక్ష ప్రసారం చేస్తారని తెలిపారు. ప్రజా ప్రతినిధులను ఆహ్వానించి, అధిక సంఖ్యలో రైతులు హాజరయ్యేలా చూసి, కార్యక్రమాన్ని సముచితంగా నిర్వహించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వినయ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నూనె శ్రీధర్ కేసులో కూపీ లాగుతున్న ఎసిబి

హైదరాబాద్,జూన్14(ప్రజాజ్యోతి): అక్రమాస్తుల కేసులో అరెస్ట్ అయిన కాళేశ్వరం ఎస్ఈసీ నూనె శ్రీధర్ వ్యవహారంలో సంచలన అంశాలు వెలుగులోకి వస్తున్నాయి. నూనె శ్రీధర్ వ్యవహారంలో మరి కొంతమంది ఇరిగేషన్ అధికారుల పాత్ర ఉన్నట్టుగా ఏసీబీ దర్యాప్తులో బయటపడింది. 2024 జూన్ 27న నూనె శ్రీధర్‌ను ఇరిగేషన్ చీఫ్ ఆఫీస్‌లో రిపోర్ట్ చేయాలని ఇరిగేషన్ ప్రిన్సిపాల్ సెక్రటరీ రాహుల్ బొజ్జా ఆదేశించారు. అయితే ఇరిగేషన్ ప్రిన్సిపాల్ సెక్రటరీ ఆదేశాలను కూడా నూనె శ్రీధర్ పక్కకు పెట్టినట్లు తెలుస్తోంది. ట్రాన్స్‌ఫర్ అయినప్పటికీ కూడా ఏడాది పాటు చొప్పదండిలోనే ఈఈగా శ్రీధర్ పని చేస్తున్నట్లు ఏసీబీ గుర్తించింది. ఈఎన్‌సీ అనిల్ ఆదేశాల మేరకే శ్రీధర్ అక్కడే పని చేసినట్టు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నూనె శ్రీధర్‌కు ఈఎన్‌సీ అనిల్‌కు ఉన్న సంబంధాలపై ఏసీబీ ఆరా తీస్తోంది. ఇరిగేషన్ చీఫ్‌గా ఉండి ప్రిన్సిపాల్ సెక్రటరీ చేసిన ట్రాన్స్‌ఫర్‌ను కూడా ఆపినట్టు- అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ క్రమంలో నూనె శ్రీధర్‌ను కస్టడీకి తీసుకుని విచారించాలని ఏసీబీ నిర్ణయించింది. అలాగే ఈఎన్‌సీ అనిల్ పాత్రపైనా ఏసీబీ విచారణ జరిపే అవకాశం ఉంది. అక్రమాస్తుల కేసులో నూనె శ్రీధర్‌ను ఏసీబీ అరెస్ట్ చేయగా.. ఆయన చంచల్ గూడ జైలులో ఉన్నారు. శ్రీధర్‌కు సంబంధించిన అంశాలపై ఏసీబీ అధికారులు చాలా లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. ఎవరెవరితో సత్సంబంధాలు ఉన్నాయి, ఇరిగేషన్ శాఖ అధికారులతో నూనె శ్రీధర్‌కు ఉన్న సంబంధాలు ఏంటి.. ఇతనికి ఎవరైనా సహకారం అందించారా అనే కోణంలో దర్యాప్తు చేపట్టారు. ఈ సమయంలో పలు కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఇటీవల శ్రీధర్‌కు సంబంధించి సుమారు 20 ప్రాంతాల్లో ఏసీబీ అధికారులు ఏకకాలంలో సోదాలు నిర్వహించారు. ఈ సమయంలో కీలకమైన పత్రాలు, ఆస్తుల చిట్టాను స్వాధీనం చేసుకున్నారు. కొన్ని రోజుల క్రితం ఎంతో గ్రాండ్‌గా శ్రీధర్ తన కుమారుడి వివాహం జరిపించారు. హైదరాబాద్‌లో హల్దీ, సంగీత్ ఫంక్షన్లు నిర్వహించగా.. థాయిలాండ్‌లో వివాహం జరిపించారు.

# నీట్ 2025 ఫలితాలలో అల్ఫోర్స్ అఖండ విజయం

### తక్కువ మంది విద్యార్థులతో ఎక్కువ సీట్లు సాధించడం విజయాలకు నిదర్శనం

### ప్రకటించబడిన అన్ని ఫలితాలలో అల్ఫోర్స్ ముందంజలో ఉండడం గమనార్హం

### డా వి నరేందర్ రెడ్డి చైర్మన్ అల్ఫోర్స్ విద్యాసంస్థలు

కరీంనగర్ బ్యూరో, జూన్ 14, (ప్రజాజ్యోతి):
నివారం ప్రకటించన నీట్-2025



ఫలితాలలో మా అల్ఫోర్స్ విద్యార్థులు అత్యద్భుత మార్కులు సాధించారని అల్ఫోర్స్ విద్య సంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి అన్నారు. వావిలాపల్లి క్యాంపస్ లో ఏర్పాటు చేసిన సమావేశం లో మాట్లాడుతూ, మా విద్యార్థులు వి.శశాంక్ రెడ్డి 599 మార్కులు సాధించారు. బి. వర్షిత్ 556 మార్కులు, అదిబాపిర్దోజ్ 553 మార్కులు, జె. మైథిలి 535 మార్కులు, యమ్.డి. అఫ్నాన్ 513 మార్కులు, బి.భువనకృతి 508 మార్కులు, ఏ. సాత్విక 507 మార్కులు. జె. అనూష 500

మార్కులు సాధించారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు. నీట్ కోచింగ్లో డాక్టర్స్ 30





ప్రత్యేక ప్రోగ్రామ్ ద్వారా కోచింగ్ ను అందించిన మూడవ సంవత్సరములో అల్ఫోర్స్ విజయపరంపర కొనసాగుతుంది. 8 మంది విద్యార్థులు 500 అపై మార్కులు సాధించడము విశేషం. సుమారుగా 100 నుంది విద్యార్థులు వివిధ ప్రతిష్టాత్మక మెడికల్

కళాశాలలలో పీట్లు సాధిస్తారని చెప్పారు.పటిష్ట ప్రణాళికతో

నడిపిస్తున్న సంస్థ అల్ఫోర్స్. ఇంతవరకు ప్రకటించబడిన అన్ని

అత్యధిక మంది విద్యార్థులను మెడికల్, ఐఐటి ఎన్.ఐ.టిలలో పీట్లు



విద్యాబోధన, నిరంతర పర్యవేక్షణ, విద్యార్థుల అకుంటిత దీక్ష, పట్టుదల కృషి వల్ల ఇంతటి ఘన విజయం సాధించడం జరిగింది. తక్కువ మంది విద్యార్థులతో అధికముగా సీట్లు సాధించడం అల్ఫోర్స్ విజయాలకు నిదర్శనం. నీట్ అయిన, ఐఐటి అయిన విద్యార్థులను విజయమార్గంలో

ఫలితాలలో అల్ఫోర్స్ ముందంజలో ఉండడం గమనార్హం. తెలంగాణ రాష్ట్రములో విద్యాభివృద్ధికై కృషి చేస్తున్న ఆల్ఫోర్స్ తల్లితండ్రులు ప్రోత్సహిస్తూ తమ పిల్లలను అల్ఫోర్స్లో చేర్పిస్తున్నందుకు వారికి మన స్ఫూర్తిగా కృత్ఞతాభినందనలు తెలిపారు.రాబోయే కాలములో

సాధించే విధముగా తీర్చిదిద్దుతామి న్నారు . ర్యాంకులు సాధించిన మా అల్ఫోర్స్ అణిముత్యాలను అభినందిస్తూన్నాను. ఇంతటి విజయానికి తోడ్పడిన అధ్యాపక, అధ్యాపకేతర బృందానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## జనంసాక్షి ఎడిటర్ పై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలి: నల్లబ్యాడ్జీలతో జర్నలిస్టుల నిరసన

నాగర్ కర్నూల్, జూన్ 14 ప్రజా జ్యోతి:
జనంసాక్షి ఎడిటర్ రెహమాన్ పై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద శనివారం జర్నలిస్టులు నల్లబ్యాడ్జీలను దరించి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా జనంసాక్షి నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో సందు యాదగిరి మాట్లాడుతూ పెద్దధన్వాడ ప్రాంతంలో ఏర్పాటు చేస్తున్న ఇథనాల్ ఫ్యాక్టరీ దుష్ప్రభావాలపై వరస కథనాలను ప్రచురించిన జనంసాక్షి పత్రిక ఎడిటర్ ఎం.ఎం.రహమాన్ పై రాజోలీ పోలీసులు నమోదు చేసిన కేసును వెంటనే ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేశారు.ఎడిటర్ రహమాన్



గద్వాల జిల్లాకు చెందడంతో ఆ ప్రాంతంతో ఆయనకు అనుబంధం ఉందని,ఈ నేపథ్యంలోనే ఇథనాల్ ఫ్యాక్టరీ ఏర్పాటును వ్యతిరేకిస్తూ గత ఎనిమిది నెలలుగా ఆ ప్రాంత రైతులు చేస్తున్న పోరాటాల్ని జనంసాక్షి పత్రిక వరుస కథనాలు రాసిందని ఆయన తెలిపారు.పెద్ద ధన్వాడలో రైతులు ఆందోళన చేసిన రోజు అనగా జూన్ 4వ,తేదిన రహమాన్ హైదరాబాద్‌లోనే ఉన్నాడని,ఆ రోజు ఉస్మానియా యూనివర్సిటీకి చెందిన ఓ పరీక్షా కేంద్రంలో హిస్టరీ సబ్జెక్టు పరీక్ష కూడా రాశారని పేర్కొన్నారు.గతంలో పెద్దధన్వాడలో జరిగిన ప్రత్యక్ష ఆందోళనలలో ఏనాడూ రహమాన్ పాల్గొనలేదని కేవలం అక్కడి రైతులు చేసిన ఆందోళనలకు సంబంధించి జనంసాక్షి పత్రిక నిత్యం కథనాలను ప్రచురించిందని,దీనిపై అక్కసు పెంచుకున్న ఫ్యాక్టరీ యాజమాన్యం ఎడిటర్ రహమాన్‌ను ప్రధాన నిందితుల జాబితాలో చేర్చడం భావ ప్రకటన,పత్రికా స్వేచ్ఛకు గొడ్డలిపెట్టుగా భావిస్తున్నామన్నారు. ఉద్దేశపూర్వకంగా ఫ్యాక్టరీ యాజమాన్యం ఏ2 నిందితుడిగా ఎడిటర్ రహమాన్‌ను చేర్చడం విచారకరమని,రహమాన్ పై నమోదైన 30 సెక్షన్లను వెంటనే ఉపసంహరించుకోవాలని ఆయన కోరారు. 9ఫ్యాక్టరీ యాజమాన్యం ఇచ్చిన ఫిర్యాదుపై ఎలాంటి విచారణ జరపకుండా జనంసాక్షి ఎడిటర్‌పై అక్రమంగా కేసులు నమోదు చేసిన రాజోలి ఎస్సై జగదీశ్ పై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు కొండకింది మాధవరెడ్డి, ప్రజాజ్యోతి ఆర్సీ ఇంచార్జ్ అబ్దుల్ హమీద్ ఖాన్, జనంసాక్షి నాగర్ కర్నూల్ ఆర్సీ ఇంచార్జి బైరెడ్డి వెంకట్ రెడ్డి,కల్వకుర్తి ఆర్సీ ఇంచార్జి ముత్యాల నరేష్,అచ్చంపేట ఆర్సీ ఇంచార్జి పందిరి శ్రీధర్, తిమ్మాజిపేట మండల రిపోర్టర్ అల్లంపల్లి రమేష్ బాబు,బిజినపల్లి మండల రిపోర్టర్ కరిగల్ల సుదర్శన్,ఉప్పునుంతల మండల రిపోర్టర్ కొమ్ము విజయ్ కుమార్ లు పాల్గొన్నారు.

## క్రీడలతోనే ఉజ్వల భవిష్యత్

రాయపర్తి,14,ప్రజా జ్యోతి:
యువత చదువుతోపాటు క్రీడలలో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని వెంకటేశ్వర పల్లి,సన్నూరు,పెరికేడు,విద్యానగర్ తండా గ్రామాలలోని యువతకు క్రికెట్ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల వల్ల చాలా ఉపయోగాలు



ఉన్నాయన్నారు. క్రీడలతో శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత ఉంటుందని అన్నారు.క్రీడలలో రాణిస్తే స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగ అవకాశాలు పొందవచ్చని అన్నారు.ప్రతి ఒక్కరు చదువు తో పాటు క్రీడలలో రాణిస్తే బంగారు భవిష్యత్తు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునావత్ నర్సింహ నాయక్, మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి,మాజి జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగారెడ్డి,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్,ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, బద్దం వేణుగోపాల్ రెడ్డి, కర్ర రవీందర్ రెడ్డి, పరుపాటి రవీందర్ రెడ్డి, గారె నర్సయ్య, ఐత రాంచందర్, గజావెల్లి ప్రసాద్, చందు రాము,సంకినేని ఎల్లస్వామి, చందు సతీష్, చిలువేరు సాయి గౌడ్, గూబ అశోక్, ఉబ్బని సింహాద్రి, పెద్దగోని జీవన్, చందు లక్ష్మను, జాటోత్ అనిల్, ప్రవీన్,మాజీ సర్పంచ్ నలమాష సారయ్య, గూబ ఎల్లయ్య, చిన్నాల రాజబాబు,గ్రామ పార్టీ అధ్యక్షులు పోతుల కొమురుమళ్ళ తదితరులు పాల్గొన్నారు.

## రక్తదాన ప్రోత్సాహంలో విశేష సేవలు

పెద్దపల్లి,జూన్14(ప్రజాజ్యోతి):
ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ యాదవ్ తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా బెస్ట్ మోటివేటర్ అవార్డు అందుకున్నారు. పెద్దపల్లి ఏసీపీగా గజ్జి కృష్ణ యాదవ్ పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు- చేయడంతో పాటు- రక్తదాతలను ప్రోత్సహించడం, ఆయన గతంలో చేసిన సామాజిక సేవా కార్యక్రమాలకు గుర్తింపుగా, జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ- సిఫారసు మేరకు రాజ్ భవన్ వర్గాలు ఏసీపీ గజ్జి కృష్ణ యాదవ్ సేవలను గుర్తించి, బెస్ట్ మోటివేటర్ అవార్డుకు ఎంపిక చేయడంతో ప్రజలకు విశేష సేవలు అందించిన పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ యాదవ్ శనివారం రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ యాదవ్ కు పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రజలు అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## 42శాతం బీసీ రిజర్వేషన్లతోనే స్థానిక ఎన్నికలు

మొదటిపేజీ తరువాయి..

తెలంగాణ జాగృతి స్టూడెంట్ ఫెడరేషన్‌లో పెద్ద సంఖ్యలో చేరారు. వారికి కండువా కప్పి తెలంగాణ జాగృతిలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సామాజిక తెలంగాణ సాధనకు విద్యార్థి లోకం కదిలిరావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ఉద్యమంలో విద్యార్థులు ముందు వరుసలో ఉండి కొట్లాడారని.. తెలంగాణ ఉద్యమంలో విద్యార్థులు కీలక పాత్ర పోషించారన్నారు. అదే స్ఫూర్తితో సామాజిక తెలంగాణ సాధన ఉద్యమంలో విద్యార్థులు ముందు వరుసలో ఉండాలని.. సామాజిక తెలంగాణను సాధించడానికి విద్యార్థులు నడుం బిగించాలన్నారు. బీసీ బిల్లులు కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉండగానే.. స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలన్న ఆలోచన సరికాదన్నారు. బీసీలకు 42 రిజర్వేషన్లకు ఇవ్వకుండా ఎన్నికలు నిర్వహిస్తే చూస్తూ ఊరుకోబోమన్నారు. 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. కర్నాటకలో కులగణన ఎలా చేయాలో అక్కడి సీఎం సిద్దరామయ్యకు నేర్పించానని సీఎం రేవంత్ రెడ్డి చెప్పుకుంటున్నారని.. సీఎం ఈ ప్రకటన చేసిన గంట సేపటికే కాంగ్రెస్ అధికారికంగా ఒక ఫొటో విడుదల చేసిందని.. ఆ ఫొటోలో రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, సిద్దరామయ్య, డీకే శివకుమార్ ఉన్నారని.. రేవంత్ రెడ్డి మాత్రం లేరన్నారు. దీన్ని బట్టే రేవంత్ రెడ్డి ఎన్ని అబద్దాలు ఆడుతున్నారో అర్థమవుతుందన్నారు. రాహుల్ గాంధీ దర్శనం లేక సీఎం రేవంత్ రెడ్డి విలవిలలాడుతున్నారని.. దర్శనాల సంగతి పక్కనబెట్టి ప్రజా సమస్యలపై సీఎం దృష్టిపెట్టాలని సూచించారు. ఆర్ఎస్ఎస్ స్కూల్, టీడీపీ కాలేజీలో చదువుకున్నానని.. జాబ్ కాంగ్రెస్ లో చేస్తున్నానని సీఎం అన్నారని.. చేస్తున్న జాబ్‌లో కూడా రేవంత్ రెడ్డికి పాస్ మార్కులు రావడం లేదని ఎద్దేవా చేశారు. ఢిల్లీకి వెళ్లడంలో రేవంత్ రెడ్డి హాఫ్ సెంచరీ చేశారని.. కనీసం మంత్రివర్గాన్ని కూర్పు చేసుకోలేని సీఎం రేవంత్ రెడ్డి అని.. ఇంత అసమర్థ, బలహీన ముఖ్యమంత్రిని గతంలో ఎప్పుడూ చూడలేదని విమర్శించారు. ఉమ్మడి రాష్ట్రంలో చివరి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి కూడా ఇంత బలహీనంగా లేకుండేనని.. తెలంగాణ ఆత్మగౌరవాన్ని రేవంత్ రెడ్డి ఢిల్లీలో తాకట్టు పెడుతున్నారని ఆరోపించారు.

## కాళేశ్వరం ఓ పనికిరాని ప్రాజెక్ట్

మొదటిపేజీ తరువాయి..

ఈ మేరకు కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై కూనంనేని సాంబశివరావు కీలక వ్యాఖ్యలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు పనికిరాదని, దాన్ని పూర్తిగా రద్దు చేయాలని అన్నారు. కూనంనేని మీడియాతో మాట్లాడుతూ.. కాళేశ్వరానికి అన్నీ తానే అన్న మాజీ సిఎం కెసిఆర్ ఇప్పుడు సంబంధం లేదంటున్నారని మండిపడ్డారు. కాళేశ్వరం నిర్మించాక ఒక్క ఎకరాకు

డిమాండ్ చేశామని గుర్తుచేశారు. కాళేశ్వరం నిర్మించాక ఒక చుక్కనీరు అదనంగా ఎందుకు ఇవ్వలేదని నిలదీశారు. పంటలకు వచ్చేవి ఎల్లంపల్లి నీళ్లేనని స్పష్టం చేశారు కూనంనేని సాంబశివరావు. కేంద్రప్రభుత్వం మానవ హక్కులను ఉల్లంఘిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. మావోయిస్టుల మృతదేహాలను చూసి కూడా కేంద్రం భయపడుతోందని, మృతదేహాన్ని అప్పగించకపోవడం దారుణమని కూనంనేని సాంబశివరావు పేర్కొన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితఎపిసోడ్ ఇప్పుడు



అదనంగా నీళ్లు ఇవ్వలేదని, ఎల్లంపల్లి ద్వారానే పంటలకు నీళ్లు అందుతున్నాయని తెలియజేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ పనికిరాదని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌ని రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రజల సొమ్మును ఇకపై కాళేశ్వరం కోసం ఖర్చు చేయొద్దని సూచించారు. కేసీఆర్ అంటే కాళేశ్వరం.. కాళేశ్వరం అంటే కేసీఆర్ అన్నోళ్లు ఇప్పుడు నోరు మూసుకున్నారని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ విషయంలో అన్నీ తానే అన్న కేసీఆర్ ఇప్పుడు తనకు సంబంధం లేదని ఎందుకు అంటున్నారని ప్రశ్నల వర్షం కురిపించారు. మహారాష్ట్ర పర్మిషన్ ఇవ్వలేదని మాజీ మంత్రి హరీష్‌రావు అంటున్నారని చెప్పారు. గతంలో 140మీటర్ల ఎత్తులో తుమ్మిడిహెట్టి దగ్గర ప్రాజెక్ట్ కట్టాలని తాము

రాజకీయాల్లో ఒక కొత్త చర్చకు దారితీసింది. తాజాగాకూనంనేని సాంబశివరావు షాకింగ్ కామెంట్స్ చేశారు. కవిత ప్రకటనతో బీఆర్ఎస్, బీజేపీ పార్టీల మధ్య ఉన్న రహస్య ఒప్పందం బయటపడిందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో వైఎస్ షర్మిల స్థితిగతులు ఎలా ఉన్నాయో.. తెలంగాణలో కవిత పరిస్థితి కూడా అలాగే ఉందని ఆయన విమర్శించారు. పేదలు లేని దేశంగా ఇండియాని చూపాలని మోదీ ప్రభుత్వం కుట్ర చేస్తోందని ఆరోపించారు. నెలకు రూ.8 వేల ఆదాయం ఉంటే ధనికులు ఎలా అవుతారని ప్రశ్నించారు. పేదలను మోదీ ప్రభుత్వం దగా చేస్తోందని ఫైర్ అయ్యారు. నెలకు రూ. 20వేల ఆదాయం ఉన్నా కూడా పేదవారిగానే పరిగణించాలని కూనంనేని సాంబశివరావు కోరారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967